VISALAANDHRA Phone 6376, మానేజర్ల ఫోన్ 6039 ఉదయం ** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 185] విజయవాడ 28—9—1966 బుధవారం [6 పేజీలు 10పై.

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, సెప్టెంబరు 27

పాంబన్‌కు తూర్పుగా 1200 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం ఏర్పడింది. ఇది పశ్చిమంగాను, పశ్చిమోత్తరంగాను పయనించవచ్చు. మైసూరు తీరంలోకూడ అరేబియా సముద్రంలో వాయుపీడన ఏర్పడింది. వీటి ఫలితంగా వర్షం గాని, ఉరుములతోకూడిన జల్లులుగాని ఆంధ్రదేశమంతటా పడవచ్చు.

కాంగ్రెసు గుత్తాధికారాన్ని బద్దలుకొట్టడమే ప్రతిపక్షాల తక్షణ లక్ష్యం

హైద్రాబాద్‌లో శ్రీ మధులిమాయె ఉద్ఘాటన

చిత్తూరు జిల్లాలో కరువు పనులు

జిల్లా పరిషత్ అభ్యర్థన

తిరుపతి, సెప్టెంబరు 27

చిత్తూరుజిల్లాలో చేపట్టిన కరువు పనులను ఆపకుండా కొనసాగించ వలసిందిగా జిల్లా పరిషత్ నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నిన్న మధ్యాహ్నం జరిగిన పరిషత్ అత్యవసర సమావేశానికి శ్రీటి. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లాలోని అనేక తాలూకాల్లో ఇంకా సరిఐన వర్షాలు పడనందున కరువు పనుల్ని నిలిపివేయ వలదని పరిషత్ తీర్మానంలో కోరింది.

ఉథాంట్‌కు నెహ్రూ స్మారక బహుమతి

1965 సంవత్సరానికి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27

అంతర్జాతీయ సామరస్యానికిగాను భారత మాజీప్రధాని కీ॥ శే॥ పండిత జవహర్‌లాల్ నెహ్రూ 1965 సం॥పు బహుమతిని ఐరాస ప్రధాని కార్యదర్శి ఉథాంట్‌కు యిస్తారు.

ఈ బహుమతి క్రింద, లక్షరూపాయలు బహుమతి యిస్తారు.

పండిత జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి ఉత్సవం సందర్భంగా: నవంబర్ 14 న యేర్పాటుచేసే ప్రత్యేక ఉత్సవంలో, యీ బహుమతిని ఉథాంట్‌కు అందచేస్తారు.

సాధ్యమైతే యీ ఉత్సవాన్ని న్యూఢిల్లీలో యేర్పాటు చేస్తారు. బహుమతిని అందజేయ డానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. బహుమతి అందుకోవడానికి ఉథాంట్‌ను యిక్కడకు ఆహ్వానిస్తారు.

శ్రీ రాజశేఖర్‌తో మధులిమాయె సంభాషణలు

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 27

ప్రతిపక్షాల మధ్య ఎన్నికల సర్దుబాట్ల గురించి యస్. యస్. పి. పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయె ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, మరికొందరు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులతో చర్చలు జరిపారు.

శ్రీ మధులిమాయె ఈ విషయాన్ని పత్రికలవారికి చెప్పారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులతోకూడా తాను చర్చలు జరుపుతానని ఆయన అన్నారు.

రాష్ట్రంలో మూడురోజులపాటు పర్యటించడానికి శ్రీ మధులిమాయె ఈరోజు ఇక్కడికి వచ్చారు.

సిద్ధాంత విభేదాలతో నిమిత్తంలేకుండా ప్రతిపక్షాలన్నీ కలిసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలనేదే యస్. యస్. పి. ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్యసాధనకు జరుగుతున్న ప్రయత్నాలు చాలవరకు జయప్రదం అవుతున్నవని అన్నారు.

కృష్ణమీనన్‌కు సూచన

పి. టి. ఐ. విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు.

"ప్రతిపక్ష అభ్యర్థిగా ఉత్తర బొంబాయి నియోజక వర్గం నుంచి, రానున్న ఎన్నికల్లో పోటీ చేయ వలసిందిగా తాను మాజీ రక్షణ మంత్రి కృష్ణమీనన్‌ను కోరానని మధులిమాయె ఈరోజు ఇక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో కలిసినప్పుడు మీనన్‌కు ఈ తీర్మానాన్ని తాను అందచేశానని ఆయన అన్నారు.

అశోక్ మెహతా చేసిన పనే నన్ను చేయమని మీ అభిప్రాయం ఉన్నట్టుందా అని మీనన్ అన్నారని మధులిమాయె తెలిపారు. అందుకు తాను జవాబిస్తూ "సోషలిస్టుపార్టీని అశోక్ మెహతా వీడిపోవటం వేరు, కాగా, మీరు (మీనన్) కాంగ్రెసును వదిలిపెట్టడం దేశానికి మేలని చెప్పానని" ఆయన అన్నారు.

సంపూర్ణ [illegible] కొత్వత కమిషన్‌లో పాక్ ప్రముఖ [illegible] 28 న [illegible]

కాంగ్రెస్ చేబట్టిన బ్యాంకుల జాతీయకరణ నినాదం ప్రజల్ని మోసగించలేదని స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, సెప్టెంబరు 26

ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి కాంగ్రెస్ గుత్తాధికారాన్ని బద్దలుచేయడంవల్ల భవిష్యత్తులో జాతీయస్వభావంకలిగిన, విస్తృత ప్రజా పునాది కల్గిన సోషలిస్టుపార్టీ దేశంలో ఆవిర్భవించు తుందని ప్రతిపక్ష పార్టీలు పరస్పరం చేతులు కలిపి కాంగ్రెస్‌ను ఓడించాలన్న నినాదం వెనుకగల దీర్ఘకాలిక ఆశయం యిదేనని యస్. యస్. పి పార్లమెంటు సభ్యులు శ్రీ మధులిమాయె నేడిక్కడ పత్రికా గోష్ఠిలోచెప్పారు.

19 సంవత్సరాలుగా సాగుతున్నకాంగ్రెసు గుత్తపెత్తనాన్ని అంత మొందించటం ప్రతిపక్ష పార్టీల కలయిక యొక్క తక్షణలక్ష్యం కాగా, విస్తృత ప్రజాపునాది కల్గిన జాతీయ సోషలిస్టుపార్టీ ఆవిర్భావం దీర్ఘకాలిక లక్ష్యమని ఆయన అన్నారు.

దేశ రాజకీయ రంగంలో రెండు ధోరణులు కన్పిస్తున్నవన్నారు. ఒకే సిద్ధాంత అవగాహన కలిగిన ప్రతిపక్షానికి చెందిన కొన్ని పార్టీలు చీలిపోతున్నాయి. అవి సందర్భంలో బంద్ ఉద్యమాలవంటి ప్రజాపోరాటాల విషయంలోఏకీభవిస్తున్నాయనిచెప్పారు. కొన్ని శక్తులు చిన్నాభిన్నం అయిపోయి నూతన శక్తులు ఆవిర్భవించుతున్న పరిణామ క్రమంలో భాగమే ఇదంతా నని చెప్పారు.

విస్తృత ప్రజా పునాది కల్గిన జాతీయ సోషలిస్టుపార్టీ రూపొంది, సుస్థిరం కావడానికి 10 సంవత్సరాలు లేక 20 సంవత్సరాలు పట్టినా పట్టవచ్చునని ఆయన అన్నారు. ఇప్పుడున్న అనేక ప్రతిపక్ష పార్టీలు ఆ పార్టీలో విలీనం కావచ్చుననిఅన్నారు.

దేశంలోవున్న వామపక్ష పార్టీలకు వేర్వేరు రాష్ట్రాలలో కొన్ని, కొన్ని ప్రాంతాలలో బలం వున్నదని కాని, ఏ పార్టీ కూడా నిజానికి జాతీయ పార్టీగా లేవని శ్రీ లిమాయే అన్నారు.

ఇందువల్ల సిద్ధాంత ప్రాతిపదికపై ఐక్య సంఘటన ఏర్పాటును యస్. యస్. పి. వ్యతిరేకమని అన్నారు. సిద్ధాంత ప్రాతిపదికపై ఐక్య సంఘటన ఏర్పాటుకు పూనుకుంటే ప్రతిపక్షాల మధ్య చీలికలు వచ్చి, కాంగ్రెస్‌కే మేలు జరుగుతుందని వివరించారు.

కాంగ్రెసును ఓడించటానికి వీలైనన్ని చోట్ల ముఖాముఖి పోటీ జరిగేటట్లు చూడాలని అన్నారు.

కాంగ్రెస్‌రోజురోజుకి బలహీనపడుతున్న ఉత్తరప్రదేశ్‌లో జనసంఘ్‌తోసహా అన్ని ప్రతిపక్షపార్టీలుఐక్యంగాపోటీచేయటం సాధ్యమయ్యేటట్లు కనుపిస్తున్నదని శ్రీ మధులిమాయె తెలిపారు.

ఉత్తరప్రదేశ్ బంద్ సందర్భంలో మాదిరిగానే, ఎన్నికల్లోకూడా కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, యస్. యస్. పి. లు కలిసి పనిచేస్తున్నాయని, జనసంఘ్ కూడా కలిసివస్తే అక్కడ కాంగ్రెసును పీటీచేయటం సుసాధ్యమని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు ఓడిపోవటం అంటే అది చారిత్రక ఘటన కాగలదని, ఆ రాష్ట్రంలో 80 పార్లమెంటుసీట్లు వున్నాయని అన్నారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఓడించితే దేశంలో కాంగ్రెస్ ఓటమి ప్రారంభ మయినట్లేనని చెప్పారు.

కాంగ్రెసు గుత్త పెత్తనపు దార్ఢ్యకు, అభివృద్ధి నిరోధకులకు ఆలవాలంగా వున్నందున, కాంగ్రెస్‌ను ఓడించటం, కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటు అనేవి తక్షణ లక్ష్యంగా వుండాలని తాను భావిస్తున్నానని చెప్పారు.

సీట్ల సర్దుబాటు విషయంలో ఇటీవల దీనిన ప్రతిపక్ష పార్టీల మధ్య అంగీకారం కుదరటం కష్టమేనని అయినా కుదుర్చుకోక తప్పదని అన్నారు. పరస్పర చర్చలద్వారా అభిప్రాయ భేదాలు పరిష్కరించుకోవాలి అంగీకారం కుదరకపోతే ఉభయపక్షాలకు సమ్మతమయిన మధ్యవర్తి నిర్ణయంద్వారా తమ మధ్య పోటీలేకుండా చేయకోవాలని అన్నారు.

ఆంధ్రలో మరొక 25 సీట్ల విషయంగా ప్రతిపక్ష పార్టీల మధ్య ఎన్నికల సర్దుబాటు కుదరటం కష్టం గావచ్చునని అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ ప్రతిపాదన అంటూ కాంగ్రెస్ చేస్తున్నప్రచారం ప్రజల్ని గందరగోళ పరచడానికేనని ఆయన స్పష్టం చేశారు.

కృష్ణమీనన్, మాళవీయాల వంటివారిద్వారా ఎన్నికల ప్రణాళిక గురించి ఉపన్యాసాలు చేయించి ప్రజల్నిమభ్యపెట్టటానికి కాంగ్రెస్ యత్నిస్తున్నదని అదే సందర్భంలో మొరార్జీ దేశాయి, యస్. కె. పాటిల్ లాంటివారికి పార్టీ నిధులు వసూలుపని అప్పగించిందని తెలిపారు.

కృష్ణమీనన్, మాలవీయాలు బ్యాంకుల జాతీయకరణ కావాలనిచెప్పేవాళ్ళు. దేశాయి, పాటిల్ వ్యతిరేకించేవారనీ అందరికీ తెలిసిన సంగతే.

ఇటీవల కేంద్ర రైల్వేమంత్రి పాటిల్, వాణిజ్య మంత్రి మనూభాయిషాలు ప్రధాన పారిశ్రామికాధి పతుల్ని సమావేశ పర్చి కాంగ్రెస్‌కు 5 కోట్ల ఎన్నికల నిధిని పోగుచేసే విషయం గురించి మంతనాలు జరిపారన్నారు.

1962 లో సహకార వ్యవసాయం అని కాంగ్రెస్ నినాదం యిచ్చింది. కాని జరిగింది పూజ్యం. ఈసారి బ్యాంకుల జాతీయ కరణ నినాదం యిచ్చినా, ప్రజలు మోసపోరాదని ఆయన అన్నారు.

ఐదువందల సమ్మె విచ్ఛిన్నకుల సమీకరణ

కలకత్తా రేవు కార్మికసమ్మె నూతన పరిణామం

కలకత్తా, సెప్టెంబర్ 27

తమ యూనియన్ గుర్తింపు యితర కోర్కెలకోసం ఆందోళన చేస్తున్న కలకత్తా ఓడరేవు కార్మికుల సమ్మెను భగ్నపరిచేటందుకు ప్రభుత్వం యీ రోజు జాతీయ వాలంటీర్ల పేరిట 500 మంది సమ్మె విచ్ఛిన్నకులను రంగంలోకి తెచ్చింది.

వీరి సహాయంతో అధికారులు యీరోజు రేవులో కొద్దిగా నవుకల్ని ఎత్తే, దించే కార్యక్రమం సాగించారు. 16 వేల మంది కార్మికులు 4 రోజులుగా యీ సమ్మెలో పాల్గొంటున్నారు.

సానుభూతి సమ్మెకు కేంద్ర సమాఖ్య సంసిద్ధత

బొంబాయి సెప్టెంబరు 27

కలకత్తా సమ్మెపట్ల సంఘీభావ సూచికంగా దేశమంతటా వున్న తమ 2 లక్షల మంది సభ్యులు, సానుభూతిసమ్మెకు సిద్ధంగా వుండవలసిందని అఖిల భారత పోర్టు అండ్ డాక్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. కులకర్ణి నేడిక్కడ హెచ్చరిక చేశారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే కలకత్తా సమ్మెను పరిష్కరించేటందుకు జోక్యం కల్పించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బంద్ ఉద్యమాలపై నందా కస్సుబుస్సు

ఆందోళనకారుల్ని ప్రజలే ఎదుర్కోవాలట!

హైద్రాబాద్, సెప్టెంబరు 27

'తమ నిత్య కార్యకలాపాలకు అడ్డుతగిలే, ప్రజల, ప్రభుత్వ ఆస్తులను నష్టపరిచేందుకు సమకట్టే 'బంద్' వుద్యమ కారుల్ని ప్రజలే ఎదుర్కోవాలి, అలాంటి అల్లరిమూకలను నిరుత్సాహ పరచాలి అంటూ కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నేడిక్కడ జరిపిన ఒక పత్రికా గోష్ఠిలో తన అనుచరుల్ని ప్రతిపక్షాలపై వుసికొల్పుతూ ప్రసంగించారు.

ఎర్నాకుళంనుండి ఢిల్లీకి తిరిగి వెళ్తూ బేగంపేట విమానాశ్రయంలో ఆయన యీ పత్రికాగోష్ఠి జరిపారు.

కొన్నిచోట్ల ప్రజలు యిదే చేస్తున్నారు.

(మిగతా 5 వ పేజీలో)

కృష్ణాజిల్లా అవనిగడ్డలో జరిగిన అధికధరల వ్యతిరేకప్రదర్శన

అధికధరలకు వ్యతిరేకంగా 1000 మంది ప్రదర్శన

శక్తివంతమైన ప్రజావుద్యమాలను నిర్మించాలనికమ్యూనిస్టునాయకులపిలుపు

విశాలాంధ్ర విలేకరి

అవనిగడ్డ, సెప్టెంబరు 25

కృష్ణాజిల్లా, దివితాలూకా అవనిగడ్డ తహసీలు ఆఫీసు తాలూకాలోని వివిధ గ్రామాలనుండి 1000 మంది 'అధికధరలు అరికట్టాలి' 'కిలో బియ్యం 67 పైసలకే అమ్మాలి' గ్రామగ్రామాన సహకార షాపులు పెట్టాలి", "ఎరువులు కంట్రోలు రేట్లకు అమ్మించాలి" అని వ్రాయబడిన బేనర్లు చేతబట్టుకొని పక్క 50 గ్రామాలలో 15 వేల మంది సంతకాలుచేసిన అధికధరల నిరోధక పత్రాన్ని ఆనాసీలుదారుకు అందచేశారు.

ప్రదర్శనకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పంచల రామలింగయ్య, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు, బోనేపూడి సత్త, హనుమానుల వెంకటేశ్వరరావు, కంఠంనేని అచ్యుతరామయ్య, ఘంటసాల ప్రతాప్, శెట్టిదస్తగిని నాగయ్య, నిడుమోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు శ్రీకాటమూరి దేవసుందరం, తాలూకా యువజన నాయకుడు శ్రీ పర్చూరి వెన్నకేశవరావు మనపూరి బాలకృష్ణ, ఇంకా తదితర రైతు, వ్యవసాయ కార్మిక కార్యకర్తలు నాయకత్వం వహించారు

ప్రదర్శనకు జయప్రదం చేయాలనే ఆకాంక్షతో అవనిగడ్డకు 25 మైళ్ళ దూరాన

(మిగతా 3 వ పేజీ)

డా. బి. ఆర్. శాస్త్రి సంస్కృత కృతికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ బహుమతి

హైద్రాబాద్, సెప్టెంబర్ 27

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన సంస్కృతం రీడర్ డాక్టర్ బి. ఆర్. శాస్త్రి గారికి ఆయన రచించిన సంస్కృత నాటకం 'విజయ భారతం'అనే నాటకానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం750రూపాయలబహుమతిచ్చింది.

భారతదేశంనుండి గ్రీకుల ఆధికారానికి స్వస్తి చెప్పిన మౌర్య సామ్రాజ్యస్థాపన ఈ నాటకంలో యితివృత్తం.

శ్రీ శాస్త్రిగారు సంస్కృతంలో యింకా పలురచనలు చేశారు. వారి గ్రంథాలు మన దేశంలోను, విదేశాలలోను కూడా ఎక్కువ ప్రచారం పొందినవి.

ఉక్కు—ఫ్యాక్టరీకై ఆంధ్ర ప్రజల ఐక్యాందోళన

ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెంబరు 27

గతంలోని హామీలకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడివుంటుందని ఆశిస్తున్న ఆంధ్ర ప్రజానీకానికి, విశాఖవద్ద 5 వ ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని చతుర్థ ప్రణాళికలో చేర్చడం లేదని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్నచేసిన ప్రకటన ఆశనిపాతం వంటిదని ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు నేడొక ప్రకటనలో తెలిపారు.

ఆయనతనప్రకటనలో ఇంకాఇలాతెలిపారు: "ఈ విషయం ఇప్పుడు ప్రజల చేతుల్లో వున్నది విశాఖ వద్ద 5 వ కర్మాగారాన్ని నిర్మించాలని, దానిని 4 వ ప్రణాళికలో చేర్చాలని, మనం ఐక్యంగా నిశ్చితమైన పోరాటాన్ని సాగించాలి. ప్రధాని ప్రకటనను సవాలుగా తీసుకొని బ్రహ్మాండమైన పోరాటాన్ని సాగించవలసిందిగా అన్ని రాజకీయపార్టీలకు, ప్రజా సంఘాలకు, అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను"

వరంగల్ సభలో శ్రీ తెన్నేటి ఉద్ఘాటన

వరంగల్, సెప్టెంబరు 27

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకోసం రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో డిమాండ్ చేయాలి అని శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న రాత్రి యిక్కడ జరిగిన ఒక సభలో ఉద్ఘాటించారు. సాంకేతికంగాచూసినా, న్యాయతహా చూసినా కూడా ఆంధ్ర ప్రజల యీ కోర్కె చాలా సహేతుకం అని ఆయన అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీని ముక్కలుచేసి, చిన్న ఫ్యాక్టరీలు నిర్మించడం వాంఛనీయం కాదు అని ఆయన స్పష్టం చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై వివిధ జిల్లాల్లో అఖిలపక్ష కమిటీలను యేర్పాటుచేసేటందుకు శ్రీ తెన్నేటి ప్రస్తుతం వివిధజిల్లా కేంద్రాల్లో పర్యటిస్తున్నారు.

యువజన విద్యార్థి నాయకుల డిమాండ్

హైద్రాబాద్, సెప్టెంబరు 27

నాలుగో ప్రణాళికలో విశాఖ ఉక్కు కర్మాగారానికి స్వస్తి జరిగినట్లేననే విధంగా నిన్న ప్రధాని చేసిన ప్రకటన, యావత్తు రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన ఆగ్రహం కల్గించింది అని ఆంధ్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సుధాకర్‌రెడ్డి నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ప్రాంతీయ అసమానతలు, నిరుద్యోగ బాధలు నివారణకు యెంతో కొంత దోహదం చేయగలదనుకున్న యీ పథకానికి స్వస్తి జరగడం, ఆంధ్ర ప్రజలకు ఆశనిపాతంలా వచ్చింది. ఈ పరిణామం తీవ్రతను గమనించి, రాష్ట్రంలోని రాజకీయపార్టీలు, ప్రజా సంస్థలు ఐక్య ఆందోళనకు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

విద్యుచ్ఛక్తి బోర్డుకు రు. 2½ కోట్ల రుణం

కొత్తగూడెం, రామగుండం విద్యుత్ పథకాల నిమిత్తం

హైద్రాబాద్, సెప్టెంబర్ 27

రామగుండం, కొత్తగూడెం విద్యుత్‌పథకాలకోసం, జీవితభీమా కార్పొరేషన్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు 2½ కోట్ల రూపాయల ఋణంమంజూరు చేసింది.

ఈ మొత్తాన్ని ఒక చెక్కురూపేణా స్థానిక జీవితభీమాశాఖ అధికారులు విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షునికి నేడు అందజేశారు.

వరంగల్‌లో చుక్కలంటే ధరలు

వరంగల్, సెప్టెంబరు 23

నూనె, మిరపకాయలతోసహా, అత్యవసర వస్తువుల ధరలు. వరంగల్‌లో రోజురోజుకు చుక్కలంటుతున్నాయి. బియ్యం, జొన్నలు, గోధుమలు అసలు దొరకటంలేదు. సన్నాలు క్వింటాల్ 100 రూపాయలు, ముతక బియ్యం క్వింటాల్ 85 రూపాయలు అమ్ముతున్నారు.

ప్రసూతి సెలవు రద్దు

కేరళ ప్రభుత్వ ఉత్తర్వు

తిరువనంతపురం, సెప్టెంబర్ 27

మూడు, అంతకంటే ఎక్కువమంది బిడ్డలున్న మహిళా ఉద్యోగులకు యికపై ప్రసూతి సెలవు లివ్వటం జరగదని కేరళ ప్రభుత్వం ప్రకటించింది. యిందుకు వీలుగా ఉద్యోగ నిబంధనలను సవరించింది.

కుటుంబనియంత్రణ కార్యక్రమం అములులో భాగంగా ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

భారత ఎర్త్‌మూవర్స్ కంపెనీ ప్రారంభం

కోలార్, సెప్టెంబరు 27

కోలార్‌లోని ప్రభుత్వ రంగంలో నిర్మిస్తున్న భారత్ ఎర్త్ మూవర్స్ కంపెనీ నవంబరు నాటికి వుత్పత్తి ప్రారంభిస్తుంది.

ఐ.యన్.టి.యు.సి. సమావేశం నిలుపుదల

సివిల్ కోర్టు యింజంక్షన్ ఉత్తరువు

హైద్రాబాద్, సెప్టెంబరు 28

ఆంధ్రప్రదేశ్ ఐ. యన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డిని ఆయన క్రింద పనిచేస్తున్న కార్యవర్గాన్ని తీసివేసి కొత్తవారిని ఎన్నుకొనేందుకు శ్రీవి.వి.సుబ్బారావు యేర్పాటు చేసిన రాష్ట్ర ఐ. యన్. టి. యు. సి. సమావేశాన్ని నిలుపుచేస్తూ, నగర సివిల్‌కోర్టు నేడు యింజంక్షను వుత్తర్వు జారీ చేసింది.

శ్రీ సుబ్బారావుకు యీ సమావేశాన్ని యేర్పాటు చేసే అధికారం లేదని, శ్రీ సంజీవరెడ్డి వర్గీయులు యిద్దరు కోర్టులో దావా తెచ్చారు.

ఈ కేసు విచారణను కోర్టు అక్టోబరు మూడో తేదీకి వాయిదా వేసింది.

ప్రదేశ్‌కాంగ్రెస్‌లో యేర్పడిన ప్రత్యర్థి వర్గాల ననుసరించే రాష్ట్ర ఐ.యన్.టి.యు.సి లో గూడా రెండువర్గాలుయేర్పడి అధికారం కోసం కీచులాడు కుంటున్న విషయంపాఠకులెరిగినదే.

ఐయన్‌టియుసి అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం ఆమోదం

నూతన అధ్యక్షుడుగా శ్రీ సుబ్బారావు ఎన్నిక

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాదు, సెప్టెంబరు 27

ప్రస్తుతం రాష్ట్ర ఐ.యన్.టి.యు.సి అధ్యక్షుడుగా వున్న శ్రీ సంజీవరెడ్డిపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ 94 యూనియన్‌లకు చెందిన 3 వందల మంది ప్రతినిధులు హాజరయిన సమావేశం నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

జి. సంజీవరెడ్డితోపాటు మిగతా ఆఫీసు బేరర్ల పట్లకూడా ఈ సమావేశం అవిశ్వాసాన్ని ప్రకటించింది.

శ్రీ వి. వి. సుబ్బారావు అధ్యక్షుడుగా, శాసనసభ్యులు శ్రీ టి. అంజయ్య ప్రధాన కార్యదర్శిగా కొత్త ఆఫీసు బేరర్లను సమావేశం ఎన్నుకున్నది.

లక్షమందికి పైగా ప్రాతినిధ్యం వహించే కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని ఈసభ నిర్వాహకులు ప్రకటించుకున్నారు

మూడు రోజుల్లోగా యూనియన్ రాష్ట్ర కార్యాలయాన్ని నూతన ఆఫీసుబేరర్లకు స్వాధీనం చేయవలసిందిగా జి. సంజీవరెడ్డికి నోటీసు యిస్తున్నానని, నూతన కార్యవర్గం తరఫున శ్రీ వేదుల జగన్నాథరావు ప్రకటించారు.

ఐ. యన్. టి. యు సి ఆఫీసు మాది, నాయకులమని తమంతటతామే చెప్పుకుంటున్నవారికి అందులో స్థానంలేదని ఆయన అన్నారు.

సమావేశం జరగరాదని కోర్టు నోటీసు యిచ్చినట్లు పత్రికలలో చూశానని అయితే తమ కటువంటి నోటీస్ ఏదీ అందలేదని జగన్నాథరావు చెప్పారు.

కోర్టుకు వెళ్ళడాన్నిబట్టి శ్రీ సంజీవరెడ్డి బలహీనత బయట పడుతున్నది కార్మికులు ఆయన వెనుక లేరని తేలుతున్నది. నాయకునికి గుర్తింపు కావలసింది కార్మికుల నుండిగాని కోర్టులనుండి కాదు" అన్నారు.

కార్మికుల పురోగమనాన్ని నిరోధించే నాయకత్వం పీడ విరగడా చేసుకోవటానికి ఈ సదస్సు జరిగిందని ఆయన అన్నారు.

జి. సంజీవరెడ్డిపై అనేక ఆరోపణలతో సదస్సు తీర్మానం చేసింది.

ఐ.యన్.టి యు.సి. లోనే తన ప్రత్యర్థులనుకున్న వారిపైకూడా దౌర్జన్యాలు జరిపించడానికి పాల్పడ్డారని, యూనియన్ అధ్యక్షుడుగా ఒక దఫా తెలంగాణా ప్రాంతీయుడు, మరో దఫా ఆంధ్ర ప్రాంతీయుడు వుండాలన్న ఒప్పందాన్ని ఉల్లంఘించాడని సంజీవరెడ్డిపై సదస్సు ఆరోపణచేసింది

ట్రేడ్‌యూనియన్ నాయకుడుగా వుంటూ సంజీవరెడ్డి సంపాదించిన ఆస్తి ఎక్కడిదని శ్రీ వెంకటస్వామి ప్రశ్నించారు. పెట్టుబడిదార్లతో చేతులు కలిపి, సిర్పూర్, ఆల్విన్ కార్మికుల ప్రయోజనాలకు సంజీవరెడ్డి ద్రోహం చేశారని అన్నారు. ఎన్నికల ద్వారాకాక గుండావర్గాల ద్వారా ఆయన అనేక యూనియన్‌లకు అధ్యక్షుడుగా చెలామణి వుతున్నాని ఆరోపించారు.

ఐ. యన్. టి. యు. సి. వార్షిక మహాసభకోసం సేకరించిన వేలాది రూపాయల మొత్తానికి సంజీవరెడ్డి రసీదులు యివ్వలేదని శ్రీ హనుమంతప్ప (ఆదోని) ఆరోపించారు.

కార్మికుల ప్రయోజనాలకంటె సంజీవరెడ్డికి స్వార్థమే ముఖ్యమని శ్రీ టి. అంజయ్య అన్నారు.

అయూబ్‌ఖాన్‌తో ఫిర్యూబిన్ చర్చలు

ఐ. రా. స. ఎజెండాపై

కరాచీ, సెప్టెంబరు 27

సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి నికోలాయ్ ఫిర్యూబిన్ నేడు పాకిస్తాన్ అధ్యక్షులు శ్రీ అయూబ్‌ఖాన్‌తో రెండుసార్లు సమావేశమయి, ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశ ఎజెండా అంశాలపై, ఉభయులకు ప్రయోజనకరమైన అంశాలపై చర్చించారని అధికారవర్గాలు తెలిపాయి.



నేడే చూడండి!

ఏ.వి.ఎమ్ ప్రొడక్షన్సు

లేత మనసులు

AVM ప్రొడక్షన్సు

డైరెక్షన్ కృష్ణన్ పంజు

విశాలాంధ్ర

వియత్నాంలో శాంతికి విఘాతకు లెవరు?

వియత్నాంలో శాంతికి విఘాతకు లెవరని ప్రశ్నించితే ప్రపంచం నలుమూలల నుండి ఒకే ఒక జవాబు వస్తుంది, అది- అమెరికాలని. నేడు వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదులు సాగించుతున్న పైశాచిక హింసాకాండను మానవత సభ్యత స్వాతంత్ర్యాభిమానం కల ప్రతి వ్యక్తీ ఖండించుతూనే ఉన్నారు. యునెస్కో, భారత ప్రభుత్వాల అధ్వర్యాన ఢిల్లీలో జరిగే జవహర్లాల్ నెహ్రూపై అంతర్జాతీయ గోష్ఠిలో ప్రసంగించుతూ రాష్ట్రపతి రాధాకృష్ణ చేసిన హెచ్చరిక వియత్నాం పరిస్థితి తీవ్రతను తెలియచేస్తుంది. ప్రపంచ అణ్యుద్ధ ప్రమాదాన్ని ముంగిటవరకూ తెచ్చిన కొరియా, క్యూబా పరిస్థితులతో నేటి వియత్నామును పోల్చవచ్చునని రాష్ట్రపతి హెచ్చరించారు. వియత్నామ్ సమస్యా పరిష్కారానికి ప్రపంచంలోని శాంతి కాముక దేశాలన్నీ ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.

ఐతే ఇలాంటి ఉపదేశాలు యుద్ధోన్మత్తులైన అమెరికాపాలక వర్గం తలకెక్కుతాయా? ఇదివరలో ఎందరెందరో ప్రముఖ రాజకీయ వేత్తలు, శాంతి కాముకులు చేసిన విజ్ఞప్తులు చెవిటివాని ముందు శంఖం ఊదినట్లయింది.

కొంతకాలం క్రితం ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డీగోల్ కాంబోడియా రాజధానీ నగరంలో మాటాడుతూ "ఆసియా ప్రజలు పసిఫిక్ సముద్ర ప్రాంతాలనుండి వచ్చిన విదేశీయుల పాలనకు తలయొగ్గరని...ఫ్రాన్స్ భావించుతుంది" అని అన్నారు. "సముచితమైన నిర్ణీతమైన కాలంలో తన సైన్యాలను ఉపసంహరించుకోవాలని" కూడా అమెరికాను డీగోల్ కోరారు. రాజకీయ ఒడంబడిక ఒక్కటే వియత్నామ్‌లో శాంతిని నెలకొల్ప గలదని డీగోల్ ఉద్ఘాటించారు.

వియత్నామ్ ఘటనలకు ఐరాస కార్యదర్శి ఆందోళన చెందారు. ఆయన అమెరికాను పేరు పెట్టి నిందించక పోయినా, పరోక్షంగా అమెరికాను ఖండించారు. "బల ప్రయోగంమీద, సైనిక సంపత్తుపైన ఆధారపడి శాంతిని సాధించాలనుకోడం భ్రమ" అనీ, అది విషాదకరమైన తప్పిదమనీ హెచ్చరించారు.

పశ్చిమజర్మనీ అధినేత డాక్టరు ఆడినోవర్ లాంటి పచ్చి అభివృద్ధి నిరోధకుడు సైతం ఆలస్యం గాకముందే వియత్నామును అమెరికా వదలి పెట్టి పోవాలని హితవు చెప్పాడు

కాని ఈ హితబోధలేవీ అమెరికాకు చెవికెక్కినట్లులేదు

మారణాయుధాలలో నేమి, సాధన సంపత్తిలోగాని అమెరికాకు వియత్నామ్‌కు ఎక్కడా పోలిక లేదు అమెరికా వనరులలో వందో వంతుకూడా వియత్నాముకు లేదు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం వియత్నామ్ ప్రజలు ప్రదర్శించిన అపూర్వ ధైర్య సాహసాలూ, ఆత్మబలిదానమూ, చరిత్రలో సువర్ణ ఘట్టాలుగా ప్రసిద్ధి చెందుతున్నాయి.

దురాక్రమణ నెదిరించుటూ గత పాతికేండ్లుగా ఎవరితో ఒకరితో వియత్నామ్ ప్రజలు పోరాడుతూనే ఉన్నారు. వారు కార్చిన కన్నీరుకు, ఓడ్చిన రక్తానికి ప్రతిఫలం వియత్నామ్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణేగాను. ఆగ్నేయాసియాలో డాలర్ కబంధ రక్కసులు విస్తరణను నిరోధించడానికిగూడా వారి త్యాగం ఫలించింది.

పశుబలంతో వియత్‌నామ్ ప్రజలను లొంగదీయలేని అమెరికా సామ్రాజ్యవాదులు హానోయ్, హైఫాంగ్‌లపై విమానదాడులు సాగించడమేగాక పంటల్ని నాశనం చేస్తున్నారు సేద్యపు వనరులను ధ్వంసం చేస్తున్నారు. మంట బాంబులు, విష వాయువులు ఉపయోగించుతూ పైశాచిక కృత్యాలకు వెనుదీయడంలేదు 1965 ఫిబ్రవరినాటికి అమెరికా విమానాలు 30 వేలసార్లు బాంబుదాడులు జరిపాయని పశ్చిమ జర్మనీ పత్రిక ఒకటి అంగీకరించింది. రెండవ ప్రపంచ యుద్ధంలో యూరప్‌లో ఉపయోగించిన మొత్తం బాంబులలో మూడవవంతు బాంబులను వియత్నామ్‌పై అమెరికా ఉపయోగించింది. ఏమైనా వియత్నామ్ ప్రతిఘటనాశక్తి సమసిపోలేదు. ఎప్పటికప్పుడు వియత్నామ్ యుద్ధంలో విజయం సాధించుతామని పలికే ప్రగల్భాలు వట్టి ఉత్తర కుమార ప్రతిజ్ఞలుగా తయారయ్యాయి.

వియత్నాంలో అమెరికా సైనిక అపజయాలనేకాదు. రాజకీయ పరాజయాలు కూడ నిత్యమూ ప్రత్యక్షమవుతున్నాయి. కీలుబొమ్మ 'కీ' ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాట్లు సంభవించాయి 'కీ' ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలనీ, అమెరికా తన సైన్యాలు ఉపసంహరించుకోవాలనీ సైగాన్‌లో ప్రదర్శనలు జరిగాయి అమెరికా ఎన్ని పన్నాగాలు కొనసాగించినా, బౌద్ధ నాయకులు తమ పోరాటం మానలేదు. పౌర పాలన ఏర్పడే వరకు తమ ఆందోళన మానబోమని వారు చెప్పారు.

వియత్‌నామ్‌కు సోవియట్, తదితర సోషలిస్టు దేశాల సహాయం రాను రాను అధికమౌతోంది. ప్రపంచ ప్రజాభిప్రాయంకూడా వియత్నామ్ వీరుల పట్లనే ఉంది. అమెరికా ప్రజలు సైతం వియత్నామ్ యుద్ధాన్ని ఖండించుతున్నారు.

"లాస్ ఏంజెల్స్ టైమ్సు" పత్రికకు చెందిన రాబర్ట్ డోనోవాన్ ఇటీవల వ్రాసిన ఒక వ్యాసంలో "వ్యక్తిగత సౌకర్యాలూ, నోట్ల కాగితాలూ పుష్కలంగా ఉన్నా ఈ వేసవిలో అమెరికాలో నాకు నవ్వే ముఖం ఎక్కడా కనపడలేదు" అని వ్రాశారు. వియత్‌నామ్ యుద్ధ ప్రభావమే ఇది. నిరాశా నిస్పృహ వాతావరణం అమెరికా సామాన్య ప్రజల్లో వ్యాపించి ఉందని ఈయన అన్నాడు.

ఐతే ఈ యుద్ధాన్ని కోరుకొనేవారు లేకపోలేదు వారు ఆయుధోత్పత్తిని చేసేవారూ, గుత్త వ్యాపారాలూ పారిశ్రామిక వేత్తలూ. ఒక్క ఆరునెల్లలో 80 కోట్ల డాలర్లు ఆయుధోత్పత్తివల్ల వారు సంపాదించారని ఒక అంచనా

సర్వత్రా అమెరికా దురాక్రమణను ఖండించుతున్న దృష్ట్యా అమెరికా పాలకవర్గాలు కుహనా శాంతి ప్రతిపాదనలు చేస్తున్నారు ఇప్పటికైనా, చావు దప్పి కన్నులొట్టపోయిన తర్వాతనైనా, శాంతిని వాంఛించే పక్షంలో అమెరికా ఆచరణలో దానిని రుజువుచేయాలి, యుద్ధ విస్తరణ విధానాన్ని విడనాడాలి. ఉత్తర వియత్నామ్‌పై బాంబుల దాడులను ఆపివేయాలి. జెనీవా ఒడంబడికను పాటించాలి, తమ సైన్యాలను, విదేశ సైన్యాలను వియత్నామ్ నుండి ఉపసంహరించాలి. అంతవరకూ వియత్నామ్‌లో శాంతి నెలకొనడం అసాధ్యం. ఈ విషయాన్నే ఐరాసలో గ్రోమికో ప్రసంగం, ఉత్తర వియత్నామ్ ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ ప్రకటనా స్పష్టం చేస్తున్నాయి.

ఈ సందర్భంలో భారత ప్రభుత్వ కర్తవ్యం కూడా గురుతరమైనదే. ఋణదాతలైన అమెరికా పాలకులముందు కొప్పుపల్లబడి వియత్నామ్‌పై అమెరికా జరిపే దౌష్ట్యాన్ని నసగినసగి మాటలతో నిరసించడం చాలదు ముక్తకంఠంతో ఖండించాలి. అప్పుడే రాష్ట్రపతి ఉపదేశాలకు విలువ నిచ్చినట్టౌతుంది ప్రభుత్వం.

ప్రతిపక్షాలపై ప్రధాని ఇందిరా గాంధీ నిందారోపణలు

పార్లమెంటు వర్షాకాలం సమావేశం తర్వాత ప్రధాని ఇందిరాగాంధీకి మానసిక విశ్రాంతి తీసుకోవటం ఎంతో అవసరమైన తమపరి చర్యగా ఉండేది. కాగా ఆవిడ ఆ పని చేయలేదు. పైగా ప్రతిపక్షాలే దేశ అనర్థాలన్నిటికీ మూలమని ఆవిడ తన అద్భుత ప్రతిభద్వారా కనుక్కున్నట్లుగా ప్రసంగాలు చేస్తున్నారు.

కాన్పూర్, లక్నో, అలహాబాద్ నగరాలలో ఆమె చేసిన ప్రసంగాలు విన్నవారంతా బహుశా ఒకే ప్రశ్న వేసుకుంటారు. ఈ ప్రసంగాలన్నీ ఈమె పార్లమెంటులో ఎందుకు చెయ్యలేదా అని.

పార్లమెంటులో అట్టి ప్రసంగాలు చేస్తేవెంటనే ప్రతిపక్షాలు అందుకు సమాధానమిస్తాయి. బహిరంగ సభలలో ఐతే అడిగే దెవరనే ధీమాతో ఆమె మాట్లాడినట్లుంది.

బందులు, నిరాహారదీక్షలు నిర్వహిస్తున్నందుకుగాను ప్రతిపక్షాలను ఆమె కాన్పూరు ఉపన్యాసంలో నిందించారు. ఇవి జాతీయ వ్యతిరేక, ప్రజావ్యతిరేక చర్యలంటూ ఆమె నిందించింది.

దేశప్రయోజనాలను అమెరికాకు అమ్మివేసి అమెరికా ఆదేశాలమేరకు రూపాయివిలువను తగ్గించి, ప్రజలసమస్యలను ఏ ఒక్కదానిని పరిష్కరించలేక, దాదాపు ప్రతిరోజూ, తుపాకులకు ప్రజలను బలిచేస్తున్న ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా ఉన్న శ్రీమతి ఇందిరాగాంధి నోటి నుండి, దేశభక్తిని గురించిన ఈ సరికొత్త నిర్వచనం వినటం ఆశ్చర్యకరం.

రాయబరేలీతో తన ప్రసంగంలో ఇందిరాగాంధీ రూక విలువ తగ్గింపు విషయం ప్రస్తావించింది 'నా ఇష్టానికి వ్యతిరేకంగా నాచేత ఒకపని చేయించగల వ్యక్తి ఇంతవరకు పుట్టలేదు" అని గొప్పగా చెప్పుకున్నారు.

వాగాడంబరం

ఆ మాటలలోని డంబాచారం అలా వదలివేద్దాము. తన ఇష్టానికి వ్యతిరేకంగా ఆమె రూక విలువ తగ్గింపుకు అంగీకరించినట్లు ఎవరూ అనటంలేదు. కాగా ఆమె చుట్టూ చేరిన రాజకీయ పండితులు ఆమె మనోభిప్రాయాలను అతి తేలికగా వారి ఇష్టం వచ్చినట్లు మార్చగలుగుతున్నారనేదే ఆరోపణ. కనుక ఆమె, ఆమె ప్రభుత్వ బాధ్యులు మార్చి ఏప్రిల్ నెలల్లో రూక విలువ తగ్గింపు వ్యతిరేకత వ్యక్తం చేశారు. జూన్‌లో మొత్తం తల్లక్రిందులుగా పల్టీకొట్టి ఆవశ్యకతను అంగీకరించారు.

అలహాబాద్‌లో ఇందిరా గాంధి మాట్లాడుతూ, దేశంలోనూ విదేశాలలోనూ, మన దేశాన్ని గురించి తప్పుడు చిత్రీకరణ జరిగే విధంగా ప్రతిపక్షాలు ప్రచారంచేస్తున్నాయని మంత్రులపైనా, ప్రభుత్వ బాధ్యులపైనా చేసే అవినీతి ఆరోపణల లక్ష్యమిదేనని అన్నారు. భారత దేశాన్ని సరిగ్గా చిత్రీకరించటం అంటే ఏమిటో ఇపుడు ఇందిరాగాంధి నుండి మనం తెలుసుకోవలసి ఉంటుంది. భూతలింగం, హెచ్. యం. పటేల్, కేంద్ర కాంగ్రెసు మంత్రులు, భారత ప్రధాని, వీరల చిత్రీకరణ మొత్తం భారతదేశాన్ని గురించిన చిత్రీకరణ అని ప్రధాని భావిస్తున్నారన్నమాట.

పంజాబ్ మాజీ ప్రధాని కైరాన్‌పై దాస్ కమిషన్ నివేదిక, బిజూపట్నాయక్, బిరేన్ మిత్రాలపై కేంద్ర నేర పరిశోధకశాఖవారి నివేదిక, సుబ్రహ్మణ్యం, అతని అనుయాయులపైనా, పబ్లిక్ అకౌంటెంట్సు కమిటీ విమర్శలు మొదలైనవన్ని ప్రధాని మరచినట్లుంది.

మంత్రులు అవినీతికి పాల్పడితే, ప్రతిపక్షాలు దానిని కప్పిపుచ్చాలని ఆమె ఉద్దేశించవచ్చు! కాంగ్రెసు నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం ఆ పని చేస్తూనే ఉంది. ప్రతిపక్షాల బాధ్యత అవినీతిని బహిర్గతం చేసి, నేరస్థులను బోనులో నిలవబెట్టటం.

ప్రధాన మంత్రికి ఒక విషయం స్పష్టంగా చెప్పవలసి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రబలిన అవినీతి, లంచగొండితనం మొదలయినవే దేశ ప్రతిష్ఠను మలినపరుస్తున్న ఉదాంతాలు.

సి. బి. గుప్త జన్మదినం పేరుతో 65 లక్షలు వసూలు చేయటం ఏమి తెలియజేస్తుంది? వసూలుచేసిన పద్ధతి ఏమిటి? ఎవరివద్దనుంచి వసూలుచేశారు? మంత్రులు కొద్దికాలంలో లక్షాధికారులుగా మారిపోతుంటే ఏమనుకోవాలి?

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మిల్లు యజమాని రాంరతన్‌గుప్త ఇన్సూరెన్సు కంపెనీకి చెల్లించవలసిన 20 లక్షల ఋణాన్ని చెల్లించక చెక్కులు మాత్రం ఇచ్చాడు. ఆ చెక్కులు చెల్లనివని బ్యాంకి వారు తిరుగగొట్టారు ఇది ఏమి తెలియజేస్తున్నది? రాంరతన్‌గుప్త, సి. బి. గుప్త వంటి కాంగ్రెసు నాయకులకు మిత్రుడైనందుననే గదా! ఈ పనులన్నీ చేయగలుగుతున్నారు. టర్నర్ మారిసన్ కంపెనీ యజమానికి లాభంచేకూర్చవలసిందిగా అతుల్యఘోష్‌కు పాటిల్ లేఖ వ్రాయటం, సదాచారాన్ని పెంపుచేసేందుకా? ఇలాంటి ఉదంతాలు ఎన్నైనా పేర్కొనవచ్చు.

శ్రీ భూపేష్ గుప్త

మలినమౌతున్న భారత్ ప్రతిబింబం

అవును, భారత్ దేశ ప్రతిబింబం చాలా మలినమౌతున్నది. రోజు రోజుకూ ఇంకా మలినమౌతున్నది. అందుకు కారణం అసమర్థతకు, చేతకానితనానికి పేరుమోసిన నేటి ప్రభుత్వం, ఈ ప్రభుత్వం. లజ్జాభిమానాలు లేకుండా అమెరికాకు తల ఒగ్గుతున్నది. జాతి ఆత్మగౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నది. ప్రజలు తిండి లేక అల్లాడుతుంటే, ధనికవర్గాలు మరింత ధనికులు కావటానికి తోడ్పడుతున్నది. తిండి కావాలని కోరే ప్రజలపై తుపాకి గుండ్లు కురిపిస్తున్నది. ఈ చర్యలవల్లనే దేశ ప్రతిష్ఠ మంటగలుస్తున్నది, భారతదేశాన్ని గురించి చిత్రీకరణ మలినమౌతున్నది.

అంతేకాదు. సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించవలసిందిపోయి, ప్రభుత్వం నీరు నములుతున్నది. జాతీయ విముక్తి పోరాటాల పట్ల సంఘీభావాన్ని ప్రదర్శించడానికి బదులు, ఆ సమైక్యతాభావాన్ని ప్రభుత్వం పూర్తిగా నీరసపరుస్తున్నది. ఒక్కొక్కసారి పూర్తిగా ధ్వంసం చేస్తున్నది. ఈ అవమానకర విధానాలవల్లనే దేశ ప్రతిష్ఠ మంటగలుస్తున్నది.

ఇట్టి అవినీతికర విధానాలను ప్రతిఘటించడంద్వారా వామపక్ష ఐక్యసంఘటన దేశ ప్రతిష్ఠను నిలబెడుతున్నది. ప్రజల హక్కుల కొరకు పోరాడుతున్నది. మానవత్వంలేని, కుళ్ళిపోయిన ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తున్నది. సమరశీలమైన ఈ భారత చిత్రీకరణ అమెరికనులకు, మరికొందరు సామ్రాజ్యవాదులకు ఆందోళన కలిగించవచ్చు. కాని ప్రపంచ వ్యాపితంగా అభ్యుదయ శక్తులందరికీ ఇది ఆశాజ్యోతి. భారత మహాప్రజల గౌరవాన్ని ఇది ఇనుమడింపచేస్తుంది.

బందులు, హర్తాళ్లు, తదితర ప్రజా కార్యాచరణలద్వారా భారతప్రజలు, జాతి గౌరవప్రతిష్ఠలకు పునర్జీవం పోస్తున్నారు. కాంగ్రెసుపాలకులు కళంకితం చేసిన భారత దేశప్రతిష్ఠను పునరుద్ధరిస్తున్నారు. ప్రజలకు కొద్దిపాటి సౌకర్యాలు కలిగించాలన్న ఈనాడు ఇట్టి ప్రజా కార్యాచరణలు ఎంతో అవసరం.

కాన్పూర్‌లోనూ, ఇతరచోట్ల మరికొన్ని సందర్భాల్లో శ్రీమతి ఇందిరా గాంధీ తమ ప్రసంగాల్లో ప్రతిపక్షాలు పార్లమెంటులో 'అల్లర్లు' చేస్తున్నవని ఆరోపించారు. పార్లమెంటులో ఒక గంట వృథా అయితే, 18 వేల రూపాయల నష్టం అని ఆమె శెలవిచ్చారు. అలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా బుద్ధిమంతుల్లా మెలిగే వారినే పార్లమెంటుకు ఎన్నుకోమని గూడా ఆమె ప్రజలకు సలహా యిచ్చారు.

ఇది ప్రతిపక్షాల మీద అభాండాలు వేయడం మాత్రమే కాదు, మన పార్లమెంటరీ వ్యవస్థపట్ల పాలక వర్గానికి ఎలాంటి చిన్నచూపు వుందోకూడా యిది వ్యక్తం చేస్తుంది. ప్రధాని ఆషామాషీగా యిలాంటి ప్రసంగాలు కట్టిపెట్టి ప్రజల విజ్ఞతను సవాల్ చేసే ధోరణి మానుకోవాలి.

అసలీ 'అల్లర్లు' అనేవి జరగడం, పార్లమెంటులోనూ, శాసనసభల్లోనూ, ప్రతిపక్షాలు మంత్రుల అవినీతి చర్యలనూ, ప్రజలపై పోలీసు అత్యాచారాలను బహిర్గతం చేయకుండా పాలకవర్గం అడ్డుపడిన సందర్భాల్లోనే సంభవిస్తున్నవి. శాసనసభ్యులనూ, పార్లమెంటులోనూ పదే పదే [illegible] బహిష్కరణలకు, క్రమశిక్షణా చర్యలకు గురైనది ప్రతిపక్షమే. కాగా, పాలకపార్టీపైన యీగవాలలేదు.

ప్రతిపక్షాల ఆందోళన ఫలితాన్ని ప్రధాని కొంత పరిమితిలోనైనా గుర్తింపక తప్పదు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కైరాన్ వ్యవహారాలపై ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. ప్రతిపక్షాల ఆందోళనఫలితంగానే, ఒరిస్సాకు చెందిన బిజూ పట్నాయక్ బిరేన్‌మిత్రా మొదలైనవారు తమ కుటుంబ సభ్యులను ఆస్తిపెట్టుకొని, కళింగా యిండస్ట్రీస్, కళింగా ట్యూబ్స్‌లాంటి పరిశ్రమల పేరిటచేసిన తతంగాలు బహిర్గతం కావడం గూడా ప్రతిపక్షాల కృషి ఫలితమే. (సశేషం)

వ్యాఖ్యలు-విమర్శలు

కేరళ ఎన్నికల పద్మవ్యూహంలో ఎత్తుపై ఎత్తులు

కేరళ కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. యం. జార్జి ప్రధాని ఇందిరా గాంధీని ఎర్నాకుళంలో కలుసుకొని రాజకీయ సంప్రతింపులు జరిపినట్లు వార్తలవల్ల ద్యోతకమవుతోంది. కొచ్చిన్ నౌకానిర్మాణ కేంద్రం సంస్థాపన విషయమై మెమొరాండం ఇచ్చేందుకే ప్రధానితో ఇంటర్వ్యూను తీసుకునాటు కాంగ్రెసు నాయకుడు కోరినమాట నిజమేననుకొండి, ఐతే ఆ సందర్భంలోనే వామపక్షీయులూ రాబోవు ఎన్నికలలో తమ పార్టీల మధ్య సమాధానం వున్న అవకాశాలను గురించికూడ సంప్రతింపులు జరిపినట్లు బోధపడుతోంది.

వామపక్ష ఐక్యసంఘటన ఏర్పడి కాంగ్రెసుపార్టీని ఒంటరిగా జేసే అవకాశం కన్పించుచున్నందున, ఓటమినుంచి తప్పించుకోవానికి జాతీయ కాంగ్రెసు కేరళ కాంగ్రెసు, ముస్లింలీగ్‌ల ఐక్య అంగీకారం ఆవశ్యకతను గురించి జార్జి, ప్రధాని ఇందిరకు నచ్చచెప్పారని తెలుస్తోంది. అనంత లాభం కాదని ప్రధాన మంత్రి సందేహం వెల్లడించారని ఎక్స్‌ప్రెస్ పత్రిక కథనం.

తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు మిస్టర్ జార్జి 25 తేదీ సాయంత్రం సిండికేట్ సూత్రధారుల్లో ఒకడైన బిజూపట్నాయక్‌ను కలిసి కొన్నారు. కేరళ సమస్యను అర్థంచేసుకొనటానికి ఎంతో ఉత్సుకతను పట్నాయక్ కనబరిచారట. ఏ సమస్యకైనా పరిష్కారం కూడా ఒకటి వుండి తీరుతుందని అంగీకరించారట.

గుత్తవ్యాపారి తాతా అతిథి గృహంలో రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌నుకూడా ఒక రాత్రివేళ శ్రీ కె. ఎం. జార్జి కలుసుకొని సంప్రతింపులు జరిపారని తెలుస్తోంది. కేరళ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఇ. జాన్ జాకబ్ కూడా సంప్రతింపుల్లో పాల్గొన్నాడట. కేరళ కాంగ్రెసువారు అందరినీ జాతీయ కాంగ్రెసు పార్టీలో చేరవలసిందిగా పాటిల్ ఆహ్వానించారట. అదంత తేలికైన పనికాదని జార్జి సమాధాన మిచ్చాడట.

అందుచేత సిండికేట్ సభ్యులతో సంప్రదించిన తర్వాతనే జార్జి, ప్రధానితో కలిసికొని తన ప్రతిపాదన చేసినట్లు స్పష్టమవుతుంది. ఎన్నికలలో కేరళ కాంగ్రెసు - జాతీయ కాంగ్రెసు సర్దుబాట్లు చేసుకొని, ముస్లింలీగ్‌తో ఒప్పందం కుదుర్చుకుంటేనే వామపక్ష సంఘటనతో పోటీలో గెలిచే అవకాశం వుంటుందని జార్జి వాదించాడు. కాగా, ఆ ప్రతిపాదనను అమలు జరిపేందుకు చాలా చిక్కులున్నాయని ప్రధాని చెప్పినట్లుగా తెలుస్తోంది.

అంటే కాంగ్రెసుపార్టీలో కీలకపాత్రధారులైన సిండికేట్ సభ్యుల ఆమోదం వుంటేగాక, ప్రధానికూడా పూర్తిగా నిరాకరించలేరు. కాగా, తెరవెనుక ఈ విషయమై మంతనాలు కొనసాగుతాయేమోనని భావించవచ్చు.

అంతేగాక వామపక్ష ఐక్య సంఘటన కార్యక్రమంపై ముస్లింలీగు నాయకత్వం సంతకం చేసినప్పటికీ తదనంతరం సీట్ల పంపకంవిషయంలో లీగ్‌నాయకులు ఎక్కువస్థానాలు కోరారనీ, ముఖ్యమంత్రి పదవి తమకివ్వాలని వాదించారని తెలుస్తోంది. హిందూ, మద్రాసు మెయిల్ పత్రికల ప్రత్యేక విలేకరుల ఉత్తరాలు కథనంలోకూడ ఆ విషయం ద్యోతకమవుతోంది.

"ఏ మాత్రమైనా నిప్పు లేకుండా పొగరాదన్న" చందంగా పైవార్తలను నిరాధారమైనవని త్రోసిపేయడానికి వీల్లేదు. కాంగ్రెస్ సిండికేట్ సభ్యుడైన యస్. కె. పాటిల్ గతంలో కేరళ ముస్లింలీగ్ నాయకత్వాన్ని బుట్టలో వేసికొని, మధ్యంతర ఎన్నికలలో ఒప్పందం గుదుర్చుకొని, ఏరుదాటాక తెప్పను వదలివేసిన చందంగా వ్యవహరించాడు పాత అనుభవాలనుండి గుణపాఠం నేర్చుకుంటారో ముస్లింలీగ్ నాయకులు మరల ఆ వన్నెగాలంలో పడతారో చూడవలసి వుంది.

అఖిలపక్ష బహిరంగసభ

(1 వ పేజీ తరువాయి)

చారిత్రాత్మకమైన, ప్రత్యేక ప్రాధాన్యత వున్నరోజు అని ఉద్ఘాటించారు.

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"20 సంవత్సరాల కాంగ్రెసుపాలన ప్రజలకు దారిద్ర్యాన్ని, చీకటిమయ జీవితాన్ని చేకూర్చినప్పటికీ ప్రతిపక్షాలమధ్య అనైక్యతవల్ల కాంగ్రెసు ప్రభుత్వం నల్లెరుపై బండిలాగా పరిపాలన సాగిస్తున్నది. కాంగ్రెసు విధానాలవలన రైతులు, కార్మికులు వ్యవసాయ కార్మికులు, చిన్నవ్యాపారస్తులు వాస్తవం చెప్పాలంటే అన్నివర్గాల ప్రజలు బాధపడుతున్నారు. గతంలో కార్మికులు మధ్యతరగతి ఉద్యోగస్తులు, తమ నిర్దిష్టమైన కోర్కెల కొరకు పోరాటాలు నడిపారు. అయితే వాటిలో బలహీనమైన విషయం ఒంటరిగా ఆ పోరాటాలను సాగించడం. కార్మికవర్గం ఆ గుణపాఠాన్ని నేర్చుకొన్నది. ప్రస్తుతం రాజకీయ పార్టీలు ఆ విషయాన్ని గ్రహిస్తున్నాయి. ఈ వాస్తవాన్ని గ్రహించిన ఫలితంగానే గత రెండుసంవత్సరాల కాలంలో బంద్ ఉద్యమాలు నడిచాయి.

"బంద్ అనేది ప్రజా కార్యాచరణల విస్తృతరూపంగా తయారయింది, వ్యాపారం, ప్రభుత్వ కార్యకలాపాలు, ఇతర కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోవటమే బంద్ అర్థం" అని అన్నారు.

పెరుగుతున్న ప్రజాకార్యాచరణను నిర్బంధ విధానాన్ని ప్రయోగించి ప్రభుత్వం అణచలేదని శ్రీ రాజశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలపై పెత్తనాన్ని చెలాయించడానికి గాక ప్రజల అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వం యిప్పటికైనా గ్రహించాలని, ఈ విషయంలో ప్రభుత్వం విఫలమయితే ప్రజలు ప్రభుత్వాన్ని తప్పక త్రోసివేస్తారని అన్నారు.

ప్రజా ఉద్యమాలను అణచడానికి, బంద్‌లకు ముందుగా నాయకులను అరెస్టుచేయడం లాంటి నూతన విధానాలను ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని చెప్పారు, ఉధృతమైన ప్రజా ఉద్యమాలు పోరాటాన్ని ముందుకు తీసుకపోవడానికి స్వయం నాయకత్వాన్ని సృష్టిస్తాయని అన్నారు.

ఆంధ్రబంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ, రైతులు, కార్మికులు, ఇతరవర్గాల ప్రజలలోను తన కున్న బలాన్ని, పలుకుబడి నంతటిని వినియోగిస్తుందని ఆయన హామీ యిచ్చారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఉద్దరాజు రామం ప్రసంగిస్తూ అనేక సమస్యలపై అభిప్రాయభేదా లున్నప్పటికీ వివిధ ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెసు దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఐక్యపోరాటానికై ఒకచోట చేరడంవలన నేటి సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నదని అన్నారు. ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు పార్టీ సోషలిజం తెస్తానని, దేశాన్ని సౌభాగ్యవంతం జేస్తానని చేసిన అనేక వాగ్దానాలన్నీ మోసాలని, దోపిడీవర్గ ప్రయోజనాలను కాపాడే విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని, కాంగ్రెసు దుష్పరిపాలనకు అన్ని వర్గాలప్రజలు గురయ్యారని, ఈ ప్రభుత్వ విధానాల వలన విదేశీ, స్వదేశీ గుత్తపెట్టుబడిదారులుమాత్రమే లాభపడ్డారని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

ఈ ప్రభుత్వ దుష్పరిపాలన దేశాన్ని చివరికి ప్లేట్లు, బిస్కట్లు కొరకు విదేశాలపై ఆధారపడే స్థితికి తెచ్చిందని అన్నాడు.

అభివృద్ధి నిరోధక, దివాళాకోరు విధానాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై నిర్బంధ విధానాలను ప్రయోగిస్తున్నదని చెప్పారు.

ప్రభుత్వం తన చట్టాలవలన యెంతమంది దొంగ వ్యాపారస్తులను అరెస్టు చేసిందో చెప్పవలసిందిగా సవాలుచేస్తూ, జాతీయ ఉద్యమ సంప్రదాయాలను, గౌరవాన్ని కాపాడటానికి ప్రజలు సిద్ధం కావాలని, దానిని నెరవేర్చడానికి ఈ బంద్ ఒక ఆయుధమని ఆయన పేర్కొన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ తుమ్మలచౌదరి ప్రసంగిస్తూ, కాంగ్రెసు ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి అంతా లంచగొండితనం, అవినీతి, బంధు ప్రీతి మాత్రమేనని, అలాంటి అప్రతిష్ఠపాలైన ప్రభుత్వాన్ని తప్పక దించివేయాలని అన్నారు. తమ మధ్య అనేక అభిప్రాయభేదాలున్నప్పటికీ కాంగ్రెసుకు వ్యతిరేకంగా [illegible] చీలిపోకుండా ప్రతిపక్షపార్టీలు ఒక అవగాహనకు రావాలని ఆయన చెప్పారు.

ప్రతిపక్షపార్టీల ఐక్య కార్యాచరణలు 5 సంవత్సరాల కొకసారి జరిగే ఎన్నికల అవగాహనవరకే పరిమితంగాకుండా ప్రజా సమస్యలపైకూడ ఐక్యకార్యాచరణ విస్తరింప జేయాలని తెలిపారు.

రోజురోజుకూ పెరుగుతున్న ప్రజా కార్యాచరణను ప్రభుత్వం భీతావహంచెంది నిర్బంధ విధానాన్ని ప్రయోగిస్తున్నదని, ఈ నిరంకుశ పద్ధతి ప్రజలను పోరాటపథంనుండి తప్పించలేదని అన్నారు.

ఈ ప్రజా పోరాటంలో చైతన్యయుతమైన సాంప్రదాయాలను నిలబెట్టవలసిందిగా ఆయన ప్రత్యేకించి విద్యార్థి లోకానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ, జనసంఘం తప్ప మిగతా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఆంధ్ర ప్రదేశ్ బంద్‌కు పిలుపిచ్చాయని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికవర్గం తన న్యాయమైన కోర్కెల కొరకు ఆందోళన చేస్తున్నదని, కార్మికవర్గం బాధపడే ఇతరవర్గాల ప్రజానీకం జరిపే పోరాటంలో మిత్రుడుగా వుంటుందని తెలిపారు.

కాంగ్రెసు, జనసంఘం, ప్రజాసోషలిస్టు పార్టీలు వ్యతిరేకంగా నిలచినప్పటికీ బొంబాయి బంద్ ఎలా బ్రహ్మాండంగా విజయవంతమయిందో ఆయన వివరించారు.

నిర్బంధ విధానానికి కార్మికవర్గం ఎప్పుడూ భయపడదని చెబుతూ, 1960 లో జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల చారిత్రాత్మకమైన సమ్మె, తమ నాయకులను, 20 వేల మంది ఉద్యోగులను అరెస్టు చేసినప్పటికీ ఎలా నడిచిందో తెలియచేశారు.

ఉద్యోగులు తమ పోరాటాలను సాగించడానికున్న న్యాయమైన హక్కును వినియోగించుకొనడానికి వీలులేకుండా మైసూరు, ఇతర రాష్ట్రప్రభుత్వాలు నిషేధ ఉత్తర్వులను జారీచేశాయని, ఈ ఉత్తర్వులు ఉద్యోగులను కార్యాచరణ నుంచి తప్పించలేవని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నూటికి నూరుపాళ్ళు ఆంధ్ర బంద్‌ను బలపరుస్తున్నదని అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ, ఏకపక్షంగా పెంచిన పన్నులతో సతమతమవుతున్న రైతాంగం ఆంధ్రప్రదేశ్ బంద్‌ను బలపరుస్తున్నదని తెలుపుతూ 1962 లో జరిగిన చారిత్రాత్మక రైతు సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రస్తావించారు.

వీరోచిత పోరాటాలు నడిపిన వీరోచిత ఆంధ్ర రైతాంగాన్ని అరెస్టులు, లాఠీచార్జీలు, పోలీసు తుపాకి గుండ్లు భయపెట్టే అంశాలు కావని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బంద్ నిర్ణయాన్ని బలపరుస్తూ మజ్లిస్ నాయకులు, శాసనసభ్యులు శ్రీ సలీవుద్దీన్‌ఒవాసి, రిపబ్లిక్‌పార్టీ అధ్యక్షులు శ్రీ బి. వి. సైగాల్, నాయకులు శ్రీ చెన్నయ్య, కమ్యూనిస్టుయూనిటీ కమిటీ నాయకులు శ్రీ యం. శ్రీనివాసరావు, హింద్ మజ్దూర్ పంచాయత్ నాయకులు శ్రీ నరసింహారెడ్డి ఈ సభలో ప్రసంగించారు.

నెల్లూరు 'బంద్'కై ట్రేడ్‌యూనియన్ల సన్నాహం

నెల్లూరు, సెప్టెంబరు 27

అక్టోబరులో జరుపతలచిన ఆంధ్రప్రదేశ్ బంద్‌ను జయప్రదం చేయుటకు తగు కార్యక్రమం నిర్ణయించుకొనుటకు మొన్న ఉదయం నెల్లూరు పర్మనెంటు ఫండు ఆఫీసులో నెల్లూరులోని వివిధ ట్రేడ్‌యూనియన్ల సంయుక్త సమావేశం జరిగింది. శ్రీయుతులు కె. రామచంద్రన్, మహమ్మద్ సాజాన్‌లు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ పి. రామకోటయ్య సెప్టెంబరు 11 న హైదరాబాద్‌లో జరిగిన ట్రేడ్‌యూనియన్ల, ప్రభుత్వోద్యోగుల, ఉపాధ్యాయ సంస్థల కన్వెన్షన్ విశేషాలను, నిర్ణయాలను వివరించారు. రాష్ట్ర వ్యాపితంగా బంద్‌ను తేదీ నిర్ణయించినప్పుడు నెల్లూరుజిల్లాలోకూడ బంద్‌ను జయప్రదం చేయుటకు అన్ని యూనియన్లు కృషిచెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి నెల్లూరుజిల్లా మోటారు లేబరుయూనియన్, నెల్లూరు హోటలు వర్కర్సు యూనియన్, నెల్లూరుజిల్లా లారీ వర్కర్సు యూనియన్, నెల్లూరు రిక్షా వర్కర్సుయూనియన్, బీడీ లేబరు యూనియన్, నెల్లూరు సిగార్‌వర్కర్సుయూనియన్ సిరమిక్ వర్కర్సుయూనియన్, గూడూరు మునిసిపల్ వర్కర్సుయూనియన్, నెల్లూరు ఐస్‌ఫ్యాక్టరీకూలీలసంఘం, సినిమావర్కర్సు యూనియన్, జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్‌ల నుండి ప్రతినిధులు వచ్చారు.

జీవితావసర వస్తువుల ధరలన్నీ రోజురోజుకూ పెరిగిపోతున్నాయనీ భూస్వాములు, పెట్టుబడిదారులకు అమ్ముడుపోయిన యీ ప్రభుత్వం ప్రజల యే ఒక్క సమస్యను పరిష్కరింపలేక పోతున్నదనీ. ఈ ప్రభుత్వాన్ని గద్దె నుండి దింపడమే పరిష్కార మార్గమనీ, అందుచేత కార్మికులను, పేద ప్రజలను, మధ్య తరగతుల వారిని, కాంగ్రెసు వ్యతిరేక శక్తులను దేశ అభ్యుదయంకొరకుకృషిచేయుటన్నిశక్తులను కూడగట్టుటకు కృషి చేయాలనీ, ముమ్ముందు జరుపబోవు బంద్‌ను జయప్రదం చేయుటకు యిప్పటినుండి ప్రజలలో ప్రచారం చేయాలనీవుద్బోధిస్తూ వివిధయూనియన్ల ప్రతినిధులు శ్రీయుతులు ఎన్. వి. కృష్ణయ్య, చిట్టేటి పంగయ్య, బి.వి. చలం, ఎం. అర్జప్ప, జి. నేతురామిరెడ్డి, బి. దేవరాజులు, ఎం. రామచంద్రయ్య, పాండు, కె. తిరిపాలు మాట్లాడారు.

తాత్కాలిక యేర్పాటు చేయుటకు ఐదు మందితో ఒక కన్వీనింగు కమిటీ యేర్పాటు చేయబడింది. (వి. వి.)

అక్టోబరు 18 నుండి గోవాలో పెద్దఎత్తున సత్యాగ్రహం

కార్యాచరణ సమితి నిర్ణయం

పాంజిమ్, సెప్టెంబరు 26

అక్టోబరు 18 నుండి ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింపచేసే సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించడానికి వివిధ పార్టీలతో గోవాలో యేర్పడిన కార్యాచరణ సమితి నిశ్చయించిందని ఈ రోజు ప్రకటించారు.

గోవా ముఖ్యమంత్రి బందోద్కర్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని, ఈ కార్యాచరణ సమితి ఆందోళన జరుపుతున్నది.

ఈ సమితి కన్వీనర్ శ్రీ రవీంద్ర కెరాకాల్ నేడొక పత్రికా ప్రకటనయిస్తూ, ప్రభుత్వ కార్యాలయాలముందు వేలమంది సత్యాగ్రహులు పికెటింగ్ జరుపుతారని తెలియచేశారు.

అహింసా విధానంతో యీ ఉద్యమం కొనసాగుతుందని ఆయన చెప్పారు. నిన్న జరిగిన కార్యాచరణ సమితి సమావేశంలో యీ నిర్ణయం జరిగిందని చెప్పారు.

గోవాలో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినదని అయినా, బందోద్కర్ మంత్రివర్గం అధికారం కొనసాగిస్తున్నందుకు ప్రజలు ఆగ్రహావేశ పరులవుతున్నారని యీ సమితి తెలిపింది.

ఐరాస వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

ధానం యివ్వడానికి నేడు వేదికపదకు వెళ్ళగానే భారతదేశం, అల్జీరియా, రెండు కాంగోలు, టోగో దేశాల ప్రతినిధులు నిరసనగా వాకౌట్ చేశారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి మాట్లాడుతుండగా సభలో ఉండవలసిన 118 మంది ప్రతినిధులకు 46 మంది మాత్రమే ఉన్నారు. కుర్చీలన్నీ కాళీగా ఉన్నాయి.

అయితే నాల్గు ఆఫ్రికా దేశాల ప్రతినిధులు మాత్రం సభలో ఉన్నారు. అందులో ప్రపంచ కోర్టుకు ఈ సమస్యపై ఫిర్యాదు చేసిన ఇథియోపియా, లైబీరియా ప్రతినిధులు మాత్రం ఉన్నారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి డి.పి. డివెల్లియర్స్ మాట్లాడుతూ నైరుతి ఆఫ్రికాలో తాము అనుసరించిన విధానాలకంటే మంచి విధానాలను ఎవరు సూచించలేక పోయారని వీరాలు పోయారు. పరిణామ పద్ధతిలో తాము ఈ సమస్యకు పరిష్కార మార్గం సాధించదలచామనీ అన్నారు. నైరుతి ఆఫ్రికాలోని ప్రజలందరినీ ఒకే రాజకీయ వ్యవస్థగా ఎంచి మెజారిటీ ఓటు ప్రకారం నిర్ణయించడం జరిగితుంటే ఆ దేశంలోనేకాక ప్రపంచమంతా అల్లకల్లోలంఅయి ఉండేదనిఅన్నారు.

అమెరికా కీలుబొమ్మ రాజ్యాల తతంగం

వియత్నామ్ సమస్యపై మనిలాలో సభ

హోనూలులు, సెప్టెంబరు 28

వియత్నామ్‌లో శాంతిని సాధించే నిమిత్తం మనిలాలో వచ్చే నెల ఒక సమావేశం జరుపుతున్నామని ఈ సమావేశానికి ఆరు రాజ్యాలను ఆహ్వానిస్తున్నామనీ ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ నిన్నరాత్రి యిక్కడ అన్నారు.

అక్టోబరు 18 వ తేదీన ప్రారంభమయ్యే ఈ సమావేశానికి దక్షిణ వియత్నామ్, అమెరికా, దక్షిణ కొరియా, థాయిలెండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లను ఆహ్వానించామని మార్కోస్ అన్నారు. ఈ సమావేశం కేవలం సైనిక పరిస్థితులనేగాక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులనుగూడా చర్చించుతుందట.

భద్రతా సంఘానికి భారతదేశ అభ్యర్థిత్వం

అనేక దక్షిణ అమెరికా దేశాల సుముఖత

ఐ. రా. స. సెప్టెంబరు 28

1967 లో భద్రతా సంఘ సభ్యత్వానికి భారతదేశ అభ్యర్థిత్వాన్ని అనేక దక్షిణ అమెరికా దేశాలు బలపరచడానికి సుముఖంగా ఉన్నాయి.

ఈ సభ్యత్వానికి సిరియా, పాకిస్తాన్ దేశాలు కూడా పోటీ చేస్తున్నాయి.

ఈ విషయమై జరిగిన '21 దక్షిణ అమెరికా దేశాల సమావేశంలో ఐ. రా. స. లో భారతదేశ శాశ్వత ప్రతినిధి శ్రీ పార్థసారథి ప్రసంగించుతూ భారతదేశ అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా నేడు విజ్ఞప్తి చేశారు.

యస్. యస్. పి. జాతీయ కమిటీ సమావేశం

ఎన్నికల మునాయిదా తయారీకై మద్రాసులో

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28

తమ పార్టీ ఎన్నికల మునాయిదాను తయారుచేయడానికి యస్.యస్.పి. జాతీయ కమిటీ, పార్లమెంటరీబోర్డు సమావేశాలు సెప్టెంబర్ 29 నుండి అక్టోబరు 1 వరకూ మద్రాసులో జరుగుతాయి.

రాష్ట్రశాఖలు సిఫార్సుచేసిన నియోజక వర్గాలలో నిలబెట్టవలసిన అభ్యర్థుల జాబితాను ఇక్కడ పూర్తిచేస్తారు.

పోర్చుగల్ పై కాంగో ఫిర్యాదు

అంగోలాలో కిరాయి సైనికుల సమీకరణపై

ఐరాస, సెప్టెంబరు 28

కాంగో ప్రాంతంపై దాడి చేసేందుకు అంగోలాలో కిరాయి సైనికులను పోర్చుగల్ సమీకరించుతున్నదని కాంగో చేసిన ఫిర్యాదుపై శుక్రవారంనాడు భద్రతా సంఘ సమావేశం జరుగనున్నది.

సెప్టెంబరు నెలలో భద్రతా సంఘానికి సోవియట్ ప్రతినిధి నికొలస్ ఫెడరెంకో అధ్యక్షత వహిస్తారు.

రు. 8.67 కోట్లు పెట్టుబడికి 22 కంపెనీలకు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25

8.67 కోట్ల రూపాయల పెట్టుబడులు సంపాయించడానికి 22 కంపెనీలకు అనుమతి లభించింది.

ఈ 22 కంపెనీలలో, 17 కంపెనీలు, 7.17 కోట్ల రూపాయల బోనస్ వాటాలను యివ్వవలసివుంది. బోనస్ వాటాలు, 4.70 లక్షల నుండి 1.68 లక్షలవరకు వుంటాయి.

క్యూబాలో బ్రిటిషు వ్యాపారం పెంపుదల కానున్నదని హవానా రేడియో నిన్న ప్రకటించింది.

మంగళగిరివంటి ప్రసిద్ధ చేనేత కేంద్రం నుండి పనివారి వలస

చేయటానికి పనిలేక, తిండిలేక అనివార్యమైన స్వగ్రామత్యాజ్యం

మంగళగిరి, సెప్టెంబరు 24

చేనేత పరిశ్రమ ప్రధాన కేంద్రాలలో గుంటూరుజిల్లాలోని మంగళగిరి ఒకటి. ఇక్కడ 4 వేలకు పైగా చేనేత మగ్గాలు వున్నవి. ఈనాడు ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు చెయ్యడానికి పనిలేక తినటానికి తిండిలేక పుట్టెడు దిగులుతో పొట్టచేత పట్టుకొని బ్రతుకు దెరువుకై పుట్టినవూరు వదిలి వలసపోతున్నారు యిప్పటికే కొన్ని వందలమంది వలసపోయారు.

గత 19 సంవత్సరాలుగా చేనేత పరిశ్రమ యెడ ప్రభుత్వం కనపర్చిన ఉదాసీన వైఖరికి పరాకాష్టయే. ఈనాడు చేనేత పరిశ్రమ ఈ దుస్థితికి దిగజారటానికి కారణం మిల్లు యజమానుల రంగుల గుత్త వ్యాపారుల దురాక్రమణాన్ని అరికట్టలేని ప్రభుత్వ అసమర్థత కారణంగానే ఈనాడు చేనేత కార్మికులు ఆకలి మరణాలకు పాల్పడుతున్నారు.

నూలు రంగులు రసాయనాల ధరలు విపరీతంగా పెరిగి పోవటంతో - చేనేత బట్ట ఖరీదు సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని మించి పోతున్నది. ఫలితంగా చేనేత కార్మికుడు, వృత్తిని వదలలేక వదిలితే మరొక వృత్తి అవలంభించ టానికి దేశంలో అవకాశం లేక నూలు రంగుల ధరలు పెరిగిన ప్రతిసారి తమ మజూరీలో కోతపెట్టుకొనటం జరుగుతున్నది. ఈనాడు ఆవిధంగా మజూరీకోత కూడా ఈ పరిశ్రమను నిలబెట్టే స్థితి దాటిపోయింది.

గత అయిదు మాసములుగా మార్కెట్లో బట్ట విదువల పూర్తిగా స్తంభించడంతో, 4 వేల మగ్గాలకు పైగా వున్న ఒక్క మంగళగిరిలోనే అరవై డబ్బయి లక్షల రూపాయిల బట్ట నిల్వలు మాస్టర్ వీవర్లవద్ద పేరుకొని వున్నవి. తమకు అవకాశమున్న మేరకు బ్యాంకు సౌకర్యాలు ఇతర పరపతి సౌకర్యాలు వినియోగించి బట్టను నిలవ చేశారు. ఇక తమ శక్తికి మించిన పరిగా పరిణమించింది. మగ్గాలు పూర్తిగా మానటంతప్ప మరొక మార్గంలేదు అంటున్నారు మాస్టర్ వీవర్లు. ఇప్పటికే చాలామంది చిన్న చిన్న మాస్టర్‌వీవర్లు, వ్యాపారాన్ని కట్టివేసి చేనేత కార్మికులను తమ దారి తాము చూచుకొనమని చెప్పారు.

1951-52 సంవత్సరాలలో వచ్చిన మాంద్యంకంటె అనేక రెట్లు వ్యాపార మాంద్యం, ఈనాడు చేనేతకుదాపురించింది. ఆనాడు తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వం రిబేటు ప్రకటించింది. ఈ చర్య మండే నిప్పులపై నీళ్ళు చల్లినట్లుగా అప్పటి మాంద్యపు పుధుతాన్ని ఆపగలిగినా, అసలు సమస్యను అంతే మిగిల్చింది.

అసలే అకతంత మాత్రంగా బ్రతుకుతున్న చేనేత పరిశ్రమకు ఇటీవలి రూపాయి విలువ తగ్గింపువల్ల నూటికి 25 నుంచి 35 వంతుల వరకు పెరిగిన ధరలవల్ల పూర్తిగా మూలపడే పరిస్థితికి చేరింది.

పరిశ్రమను నాశనం చేసిన రూపాయి విలువ తగ్గింపు

రూపాయి విలువ తగ్గింపువలన కలిగిన దుష్ఫలితాలు, మొత్తం చేనేత పరిశ్రమను చిన్నాభిన్నంచేసి దేశంలోని 28 లక్షల చేనేత కార్మికుల వారిపై ఆధారపడిన కోట్లాది చేనేత ప్రజల జీవితాలను ఆకలి నిరుద్యోగ రాక్షసికి ఎరచేస్తున్నవి.

ఇప్పటికే అనేక చేనేత కుటుంబాలు పనిలేక వారంలో మూడురోజులు, నాలుగు రోజులు తిండితో గడుపుతున్నారు. అనేక కుటుంబాలు అసలు పనులేక తమ సంసారంలో నిత్యావసరాలకు ఉపయోగించుకొనే బిందెలు, చెంబులను కూడా తెగనమ్ముకొని అర్ధాకలితో కుటుంబ భారం మోస్తున్నారు.

ఆసన్నమైయున్న ఆకలి చావులు

ఈ పరిస్థితులు మరి కొంతకాలం సాగితే చేనేత కార్మికులు ఆకలి మరణాలపాలు కావటం అధికం కాగలదు ఇప్పటికే ఆ దుస్థితి సంప్రాప్తించి వున్నది. ఈ పరిస్థితిని నిర్లక్ష్యం చేసిననాడు రాగల దుష్ఫలితాలకు బాధ్యత ప్రభుత్వమే వహించవలసి వుంటుంది. కాబట్టి ప్రభుత్వం ఈ పరిస్థితులను గమనించుటకు ఒక కమిటీవేసే కాలహరణం చెయ్యక తక్షణమే ఈ పరిశ్రమలో ఏర్పడ్డమాంద్యానికి నివారణ చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికే కోట్లకొలది రూపాయల విలువ గలబట్ట, మాస్టర్‌వీవర్లవద్ద చేనేత సొసైటీల వద్ద మూలుగుతున్నది. అందువల్ల పెట్టుబడి పెట్టటానికి ఏమీమిగలక కార్మికులకు పనులు చూపించలేక పోతున్నారు. అందువల్ల వెంటనే సొసైటీలవద్ద మాస్టర్ వీవర్లవద్ద వున్న బట్ట ఎగుమతుల మార్గం చూపించాలి. నిల్వవున్న బట్టను తక్షణమే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ద్వారా కొనాలి.

విదేశాలలో మన బట్టకున్న మార్కెట్లను గురించి ఆలోచించాలి. ముఖ్యంగా సోషలిస్టు దేశాలలో మనబట్ట ఎగుమతికున్న అవకాశాలను పరిశీలించాలి.

విదేశాలతో మనం జరిపే వ్యాపారంలో వస్తు వినిమయ పద్ధతిని ప్రవేశపెట్టి చేనేత బట్టలు చేర్చి. అధికంగా ఇతర దేశాలలో చేనేత బట్టకు మార్కెట్టు నిలపాలి.

దేశంలో ప్రభుత్వ శాఖలు వినియోగించే చేనేతబట్ట కోటాన్ని మరింత పెంచి శాఖలన్నిటిలో వినియోగింపచెయ్యాలి.

చేనేతకు శాశ్వత ఎగుమతిపై స్టేట్ ట్రేడ్

ప్రభుత్వం తక్షణమే పై చర్యలు తీసుకొని చేనేత కార్మికులలో నిరుద్యోగం, ఆకలి మరణాలు ఆపవలసి వుంటుంది

(వి.వి.)

అవనిగడ్డ ప్రదర్శన

(1వ పేజీ తరువాయి)

వున్న నిడుమోలు, 10, 12 మైళ్ళ దూరాన వున్న నడకుదురు సెంటరు, వక్కలగడ్డ, మంగళాపురం సెంటరు గ్రామముల నుంచి ఎర్రజెండాలు అలంకరించిన లారీలతో ప్రదర్శకులు మధ్యాహ్నం 2గంటలకల్లా దారి పొడవునా గ్రామాలలో "అధిక ధరలు అరికట్టాలని ప్రచారం చేసుకొంటూ అవనిగడ్డ చేరుకొన్నారు. దగ్గర ప్రాంతాలైన మోపిదేవి, నాగాయిలంక, మావరం, గణపేశ్వరం తదితర గ్రామాలనుంచి కాలినడకన బస్సులమీద చేరుకొన్నారు. షుమారు 1000 మంది, రెండు వరసలలో ఎర్రజెండాలు చేతబట్టుకొని, పైన ఎర్రని ఎండలో బారులుతీరి అవనిగడ్డ తాలూకా ఆఫీసునుండి 4 ఫర్లాంగుల దూరం పొడవున, "అధిక ధరలు అరికట్టాలి" "ధరలు నరికట్టలేని ప్రభుత్వం గద్దెదిగాలి" "బియ్యం కిలో 0-67 పైసలకు అమ్మించాలి" కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్", "వామపక్ష ఐక్యత వర్ధిల్లాలి" అని నినాదాలు దిక్కులు పిక్కటిల్లేట్లు ఇస్తూ వీధులవెంట సాగిపోతూంటే పట్టణ పౌరులంతా వీధులలోకి వచ్చి పూరేగింపును కుతూహలంతో, తిలకించారు. వ్యవసాయ కార్మిక ప్రాంతాలకు, చేనేత పారిశ్రామిక ప్రాంతాలకు పూరేగింపువెళ్ళినపుడు ప్రజలు సంతోషంతో ఆహ్వానించారు.

సాయంత్రం గం. 5 లకు తాలూకాఆఫీసు సమీపంలో 2000 మందితో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ చండ్ర రామలింగయ్య అధ్యక్షత వహించారు. డా. గద్దె వెంకటకృష్ణయ్యగారు ప్రభుత్వ వ్యవసాయ విధానాలను విమర్శిస్తూ, ఒకవైపున ఎరువులు సప్లయి చేయకుండా, అధికోత్పత్తి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. శ్రీ దేవసుందరం, వివిధ రాష్ట్రాలలో ప్రజలు తమ జీవనపరిస్థితులను మెరుగుపర్చుకొనటకు బంద్ పుద్యమాలు సాగిస్తున్నారని. మనం కూడా అక్టోబరులో తలపెట్టిన బంద్ పుద్యమంలో అందరూ పాల్గొని జయప్రదంచేసి, ప్రభుత్వ విధానాలపట్ల నిరసన వ్యక్తం చేయాలని చెప్పారు.

శ్రీ దాల భాస్కరరావు మాట్లాడుతూ 1966 లో యావద్భారతావనిలో కాంగ్రెస్ విధానాలతో విసిగిపోయిన ప్రజలు తమ శక్తివంతమయిన ప్రతిఘటనను బంద్ పుద్యమాల రూపంలో వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలుధరలుపెరిగి, నానా అవస్థలూ పడుతుంటే మంత్రులు షష్టిపూర్తి ఉత్సవాలు చేయించుకొంటున్నారని, ప్రజల కోర్కెలు కంటే కాంగ్రెసు ఎన్నికల కమిటీలో 11 వ స్థానం గెల్చుకోవటమే ఆంధ్ర మంత్రివరానికి ముఖ్యంగా వుందని విమర్శించారు, జిల్లాలో లక్షసంతకాలతో వివిధ యాత్రాకాలలో అధికధరల నిరసనదినం జరుపుకున్నారని, ఇది ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రారంభంఅయిన పోరాటాలలో మొదటి ఏక ఘట్టమేనని ప్రభుత్వం కదలి చర్యలు తీసుకోనట్లయితే శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించి, ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమం సాగించాల్సి వస్తుందన్నారు. ఇందు గ్రామాలలోవ్యవసాయకార్మిక, రైతు కమ్యూనిస్టు ఉద్యమాలను సంఘటితపర్చాలని పిలుపిచ్చారు. మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీని గూర్చి మాట్లాడుతూ, వారు ఎల్లవల్లి జులుం దారులు మిత్రులుగాను, కమ్యూనిస్టుపార్టీని శత్రువుగాను చూస్తున్నారని, యీ వైఖరి విడనాడి, ప్రజల కష్టాలు తీర్చుటకు ఐక్య ఉద్యమాలు, ఆందోళన సాగించుటకు కలిసి రావలసిందిగా విజ్ఞప్తిచేశారు.

సభాధ్యక్షులు శ్రీ రామలింగయ్య మాట్లాడుతూ కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి ఇచ్చిన పిలుపును అందుకొని తాలూకాలో వివిధ ప్రాంతాలనుండి ప్రదర్శనలో పాల్గొన్న ప్రదర్శకులను అభినందించారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న జాతీయసంపద కాంగ్రెస్ ప్రభుత్వ ఛత్రఛాయలో ఏ విధంగా కొద్దిమంది గుత్తపెట్టుబడిదారుల హస్తగతమౌతున్నదో ఉదాహరణలతో వివరించి. యీ ప్రభుత్వం పేద ప్రజలను బాగు చేయటానికి పూనుకోవటంలేదని, పద్దెనిమిది సంవత్సరాలలో ఋజువయిందని అన్నారు. ప్రజలు ఉద్యమాలద్వారా ప్రభుత్వ విధానాలు మార్చుటకు కృషి చేయుట ముఖ్యమని. అందుకు పూనుకోవలసినదిగా పిలుపు ఇచ్చారు.

సభ జయప్రదంగా ముగిసింది.

తాలూకా డిప్యూటీ తహసీల్దారు మెమొరాండం నాపేర్కొన్నప్రకారం ప్రభుత్వానికి నివేదించి నాయకులు రాందం సమస్యల సందర్భంలో నాయకులు బియ్యం సప్లయి సరుకుల ధరల నిర్ణయం గూర్చి పెద్దప్రభుత్వానికి సిఫార్సుచేస్తానని చెప్పారు.

కమ్యూనిస్టు కార్యకర్తలపై సిద్ధిపేట ఎస్. ఐ. దౌర్జన్యం

సిద్దిపేట, సెప్టెంబరు 25

సిద్దిపేట తోసుట పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ నర్సింహారెడ్డిని అక్రమంగా సెప్టెంబరు 22న అరెస్టుచేసి లాకప్‌లో పెట్టారు. ఏ.గ్రామంలో జరిగిన ఇద్దరు రైతులమధ్య తగాదా విషయంలో దెబ్బలు తిన్న రైతుచే దరఖాస్తు ఇప్పించుటకై గ్రామ మునసబుతోపాటు సబ్ ఇన్‌స్పెక్టర్ ఇంటికివెళ్ళగా దరఖాస్తు తీసుకోక, గ్రామ మునసబును, నర్సింహారెడ్డిలను అరెస్టు చేసి వెంటనే లాకప్‌లో వేశారు. తామిద్దరిపై ఏటువంటి కేసుపెట్టకుండా అధికార్లవద్దకు వెళ్ళినా నిష్ప్రయోజనమైంది.

హోంమంత్రి హాజరుఅయిపక జామీనుపై విడుదలచేయక ఇంతవరకులాకప్‌లోనే ఉంచారు వీరిని లాకప్‌లో వేసినవెంటనే సబ్ ఇన్‌స్పెక్టరు వీరి గ్రామమైన తిప్పారంపెళ్ళి అక్కడి ప్రజలలో కొందరిని పిలిపించి, వీరు ఒకరినొకరుకొట్టినట్టుసాక్ష్యం ఇవ్వాలని బలవంతంచేసి వ్రాయించుకొని వచ్చారు.

ఇంతేకాక చాల గ్రామాలలో ఈ సబ్ ఇన్‌స్పెక్టరు ప్రవర్తన ఈలాగేఉంది. పుటునూనుపల్లి గ్రామ హోటల్ యజమాని నిత్యయ్యను కూడా అనవసరంగా అక్కడి దాస్‌బంగాలోకి పిలిపించి విపరీతంగా తిట్టి వెళ్ళగొట్టారు. ఇదేగ్రామపంచాయతీసభ్యులు శ్రీ శేషయ్య (కమ్యూనిస్టు) ను పిలిపించి నోటికివచ్చినట్టు మాటలన్నారు.

అన్యాయంగా గ్రామాలలోని ప్రజలను పిలిపించి అనవసరంగానే తిట్టటం, కొట్టటం వారికి నిత్యకార్యక్రమంగా తయారయ్యింది. వీరికి గ్రామాలలోని ప్రజలను బెదిరించి భయపెట్టడం,తిట్టడంమామూలైంది. (వి.వి.)

బల్గేరియాలోని విదేశ విద్యార్థులు

సోఫియా, ప్లావ్‌డివ్, వార్నా, రేస్ట్లరులోని విద్యా, కళాశాలలో 81 దేశాలకు చెందిన 1800 మంది విద్యార్థులున్నారు. ఇందులో అత్యధిక సంఖ్యాకులు 493 మంది వైద్యశాస్త్రం చదువుతున్నారు. ఇంజనీరింగ్ విద్యను 510 మంది, వ్యవసాయ శాస్త్రాన్ని 128 మంది అభ్యసిస్తున్నారు.

గత 15 సంవత్సరాలలో 21 దేశాలకు చెందిన 603 మంది విదేశీ విద్యార్థులు బల్గేరియన్ విద్యాసంస్థలనుండి పట్టభద్రులయ్యారు. వీరు సోషలిస్టు దేశాలనుండే గాక, సిరియా, ఇరాక్, జోర్డాన్, ఇరాన్, ఇండోనేసియా, సూడాన్, ఫిన్లండ్, ఆల్జీరియా, జపాన్, గినీ, అర్జెంటైనాల నుండి కూడా వచ్చారు.

విదేశ విద్యార్థులలో ఎక్కువ మంది వ్యవసాయశాస్త్రాన్ని అభ్యసించారు. బల్గేరియన్ విశ్వవిద్యాలయాల నుండి వ్యవసాయ శాస్త్రంలో పట్టా పొందినవారి సంఖ్య 183. బల్గేరియన్ విద్యాసంస్థలు-122 ఇంజనీర్లను, 60 డాక్టర్లను ఫార్మసిస్టులను. డెంటిస్టులకు ఇంకా ఇతర ప్రవీణులకూ శిక్షణ ఇచ్చింది.

బల్గేరియన్‌ఉన్నత విద్యాసంస్థలలో ప్రవేశించే విదేశీయుల సంఖ్య ఏటేటా హెచ్చుతున్నది.

చిట్టూర్పు సహకార సొసైటీ ఎన్నికలు: మార్క్సిస్టు కమ్యూనిస్టుల అబద్ధ ప్రకటనలు

చిట్టూర్పు, సెప్టెంబరు 26

కృష్ణాజిల్లా దివితాలూకా చిట్టూర్పు గ్రామ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీవారి అబద్ధ ప్రకటనలను గురించి గ్రామసర్పంచ్, సొసైటీ అధ్యక్షుడు అయిన శ్రీ వేములపల్లి వెంకటరామమోహనరావు (పావకమిటీ) యిలా ప్రకటిస్తున్నారు.

"తేదీ 27-9-66, 22-9-66, 24-9-66 తేదీల 'జనశక్తి' పత్రికలో దివితాలూకా చిట్టూర్పు గ్రామ కోఆపరేటివ్ సొసైటీఎన్నికలనుగూర్చి దివితాలూకా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వారు వాస్తవాలకు విరుద్ధమైన ప్రకటనలు చేశారు. ఈ ప్రకటనలన్నిటిలోను శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ వల్లపల్లి రాజావర్గములు, కమ్యూనిస్టుపార్టీ ఒక్కుమ్మడిగా ఏకమై తమకు వ్యతిరేకంగా దౌర్జన్య చర్యలు సాగిస్తున్నారనే 'పల్లవి'ని వారు పాడుతున్నారు. అంతేగాక, తమమీద పై వారందరూ అభియోగాలు చేస్తున్నారని బయటివారి సానుభూతిని పొందటానికి ప్రచారం సాగిస్తున్నారు.

ఈ సహకార సంఘం, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి ప్రాప్తి అనుకూలురగువారి చేతనే అగ్రవెళ్లు చేయబడి నడుపబడుతోంది. వాస్తవానికి ఇతర రాజకీయ పక్షములవారి కెవ్వరికిని ఇంతవరకు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీవారు సంఘములో సభ్యత్వంకూడా ఇవ్వలేదు. కాని 1963, 64, 65, 66 సం॥ లకు సొసైటీకి వచ్చిన ఎరువులకోటా యూరియా బస్తా 1 కి రు 60.00, అమోనియా బస్తా 1 కి రు 90.00 లకు బాహాటంగా సొసైటీమానేజిమెంటు బ్లాకు మార్కెటు చేశారు. గ్రామస్థులే వీరివద్ద ఆ రేట్లు చెల్లించి బ్లాకులో ఎరువులు కొనుక్కోవలసి వచ్చింది. అంతేగాక గ్రామంలో రైతులకు ఎరువులు ఇవ్వక తాలూకాలోని ఇతర ప్రాంతాలకు స్టాకును తరలించి అమ్మి వేసేవారు. ఈ విధంగా 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 వేల రూపాయలు పైగా బ్లాకు మార్కెటు చేసిగడించారు గ్రామస్థులు నిలదీసి అడుగగా కొంతకాలం సొసైటీ బిల్డింగు నిధి క్రింద లెక్క వ్రాస్తామని అంటూనే. దరిమిలా, ఇది మా పార్టీ స్వంత వ్యవహారం. మీకు సంబంధం లేదు అని ఎదురు తిరిగారు. ఇక గ్రామంలో అన్ని వర్గాల ప్రజలలో విపరీతు మార్క్సిస్టుపార్టీ వెనుకనున్న వ్యవసాయ కార్మికులలో రోత కల్గించింది. ఈ పరిస్థితులలో సంఘమునకు బహిరంగంగా ఎన్నికలు జరిగితే తాముగెలవ లేమని తలచి 1965 లో ఎన్నికలు జరుపవలసిఉండగానే హైకోర్టు రిట్టు సృష్టించి, తామే తిరిగి ఎన్నికయినట్లు ప్రకటించుకున్నారు. దానిమీదగ్రామస్థులు దావాచేయగా ఎన్నికలు రద్దుచేసి ఈ సంవత్సరం ఆగస్టు 21 న డిపార్టుమెంటు స్పెషల్ ఆఫీసరు ఎన్నికను జరిపించారు. అంతకుముందే బ్లాకుమార్కెటు విషయంలో గ్రామస్థులు పిటీషను పెట్టి ఋజువుపరచినందున సొసైటీకున్న ఎరువుల లైసెన్సు రద్దుచేసి ఎరువుల కోటాను ప్రక్క గ్రామాలకువేశారు.

ఈ పరిస్థితులలో గ్రామస్థులలో పార్టీ విభేదాలు లేకుండా నాలుగు సంవత్సరాల పాటు తమకు ఎరువులు ఇవ్వకుండా బ్లాకు మార్కెటు చేసిన మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని తిరిగి అధికారంలోకి రాకుండా చూడాలనేదీక్ష సహజంగానేకల్గింది. కాని ఇతర రాజకీయ పార్టీలవారు సభ్యులు కారనే విషయం గుర్తుంచుకోవాలి. తమ నాయకత్వం అనుసరిస్తున్న అవినీతికర పద్ధతులను ద్వేషించి మార్క్సిస్టుపార్టీ వెనుక ఇప్పటివరకు వున్న వ్యవసాయ కార్మికులు రైతులు 77 మంది వారికి వ్యతిరేకంగా ఓటు చేశారు. ఇక వారిలో మిగిలినోయింది 61 మంది మాత్రమే. వాస్తవం ఇట్లావుండగా తమకు వ్యతిరేకంగా ఓటుచేసిన ఆడ పాలేరీనే ఇతర పార్టీల క్రింద జమకట్టి వర్గీకరణచేసి మరీ నమ్మింపజూస్తున్న మార్క్సిస్టుపార్టీ వారి స్థితిని జాలిగొల్పుతోంది. జిల్లాలోను, దివితాలూకాలోను తమ ముఖ్య నాయకత్వం ఉండి తమ పార్టీకి బలమైన కేంద్రంగావున్న చిట్టూర్పులో కేవలం తమ పార్టీ అపహాస్యయాలకే నిధ్యత్వమున్న సొసైటీ ఎన్నికలలో తమకు సంభవించిన ఓటమికి తాము నాలుగేళ్ళు రైతాంగం పొట్టగొట్టి బ్లాక్‌మార్కెట్ చేయటమే కారణమని అంగీకరించలేక, బయట వున్న తమ పార్టీ సైనా నమ్మించాలనే ఆదుర్దాకొద్దీ అన్ని పార్టీలు తమకు వ్యతిరేకంగా పనిచేశాయని ఒక అబద్ధం చెప్పి తప్పులో కాలేస్తున్నారు.

ఎన్నికలలో తమకుపార్టీవిశ్వాసంతో ఓటు చేస్తారని నమ్ముతున్న వ్యవసాయ కార్మికులు పేద రైతులు ఓటు చేయకపోవడానికి శ్రీ దాసరి సిద్ధయ్యను జిల్లా యువజన నాయకుడు శ్రీయుతమారి పాపారావు. వారిసోదరులు తండ్రి దౌర్జన్యానికిపూనుకొని, ఇతరులెవ్వరో ఓటర్లమీద దౌర్జన్యం చేస్తున్నట్లు చెప్పజూడటం ఒక రాజకీయ పార్టీకి ఉండవలసిన చిత్తశుద్ధిని విడనాడటమే అవుతుంది.

కాగా 19-9-66 న జరిగిన బహిరంగ సభలో శ్రీ సనకా బుచ్చికోటయ్య మాట్లాడుతుండగా అల్లరి చేసి ఆభాయిత్యానికి పూనుకొన్నట్లు 24 వ తేదీ 'జనశక్తి'లో ప్రకటించబడింది. కాని శ్రీ బుచ్చికోటయ్య ఉపన్యాసము సాఫీగానే జరిగిపోయింది. తాలూకా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వల్లపల్లి శ్రీనివాసరావు గ్రామములో జరిగిన సొసైటీ ఎన్నికల ఉదంతాన్ని తడిమి, గ్రామ సర్పంచును, ఇతర పెద్దలను పేరెత్తి దూషించటం తన ఉపన్యాసములో రాజకీయ భాషగాక, వాడు, వీడు అని బజారు పద్ధతులలో మాట్లాడుతుండే అప్పటివరకు ప్రశాంతంగా వుండి ఉపన్యాసము వింటున్న ప్రజలు మర్యాదగా రావని చెప్పారు. అంతేగాక మార్క్సిస్టు పార్టీ నాలుగు సంవత్సరాలుగా బ్లాకు మార్కెట్ చేసిన విషయం విచారణకై నిలదీసి సవాలు చేశారు.

పై, ప్రకటనలోని విషయములు యావత్తు వాస్తవమని ఋజువు చేయుటానికి బయట నుండి వచ్చిన ఏ నిష్పాక్షిక పెద్దల కమిటీ ముందయినా మేము సిద్ధం. అలాగే సొసైటీ ఎన్నిక రికార్డు పరిశీలన చేసిన విషయం, నాలుగు సం॥ బ్లాకుమార్కెటుచేసి, మార్క్సిస్టుపార్టీ 20వేల రూపాయలు గడించిన విషయమును మేము ఋజువు చేయుటానికి సిద్ధముగా ఉన్నాము. కాని, పిమ్మటపు రాజకీయ, నైతిక స్థాయి ఉన్నప్పటికి పై రెండు విషయములను విచారణకు నిలబెట్టమని శ్రీ సనకా బుచ్చికోటయ్య, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ పాపారావు గార్లను కోరుచున్నాము."

అధిక ధరలకు నిరసనగా

నూజివీడులో రైతుల, వ్యవసాయ కార్మికుల ప్రదర్శన

కిలో బియ్యం 67 పైసల చొప్పున అమ్మించాలని ఆర్. డి. ఓ. కు విజ్ఞప్తి

నూజివీడు, సెప్టెంబరు 26

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలోని 11 గ్రామాల నుండి 400 మంది పేదరైతులు, వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ ఆహారపంపక విధానానికి, ధరల పెరుగుదలకు నిరసన తెలియజేస్తూ 23 వ తేదీన నూజివీడులో ప్రదర్శనజరిపారు.

స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసుకు వెళ్ళి అన్ని బియ్యండిపోలకు బియ్యం సక్రమంగా సరఫరా చేయాలని, అన్నిచోట్ల బియ్యం కిలో 67 పైసలకే అమ్మించాలని, ధరల పెరుగుదలను అరికట్టాలనీ. వినియోగదార్ల సహకార స్టోర్సులను అన్ని గ్రామాల్లో తెరవాలనికోరుతూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

(ఈ వార్తను కొంత ఇదివరకే యిచ్చినాము. ఇప్పుడువివరంగాఇస్తున్నాం. -సం॥)

తర్వాత ఆర్. డి. ఒ. ఆఫీసు గ్రౌండులో జరిగిన సభలో జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు మాట్లాడుతూ గతవారం రోజులుగా మన పార్టీ నడిపిన ప్రజాపుద్యమం ఫలితంగా ప్రభుత్వం కళ్ళు తెరిచిందని చెప్పారు. ఈ రోజు ఆహారశాఖ ప్రతినిధి స్వతహా ప్రకటనచేస్తూ, కృష్ణాజిల్లాలో రైతులవద్దవున్న ధాన్యం ప్రొక్యూర్ చేయుటకు నిర్ణయించామని, అక్టోబరుఆఖరు వరకు సాగిస్తామని, యిలా వసూలు చేసిన ధాన్యం ప్రజలకు అందే ఏర్పాటు చేస్తామని చెప్పారు. యిది పాక్షికంగా మన పుద్యమానికి విజయమే, ప్రజలు కార్యాచరణలోకి వస్తేనే గాని యీ ప్రభుత్వం కదలదని యీ ఘటన ఋజువుచేస్తోంది. జిల్లాలో ప్రస్తుతమున్న పరిస్థితి కొనసాగితే అక్టోబరులో బియ్యం దొరకదు. కాన ప్రజలు మరింత తీవ్ర పోరాటాలకు సంసిద్ధంగా వుండాలని చెప్పారు. తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చలసాని జగన్నాధరావు మాట్లాడుతూ తాలూకాలోని బియ్యం పంపక విధానం లోపభూయిష్టంగా వున్నదని ప్రభుత్వ డిపోలలో అమ్మే బియ్యం కూడా కంట్రోలు రేటుకు దొరకటంలేదు.

ప్రభుత్వం నిర్ణయించే బియ్యంధరకూడా మిల్లర్లు ఒత్తిడిపెట్టినపుడల్లా పెంచుతూవుంది. మొదట కిలో 0.66 పైసలు నిర్ణయించిన బియ్యం తర్వాత 0.69 పైసలు వరకు పెంచారు. వాస్తవంగా 0.75 పైసలనుండి 0.80 పైసలవరకు అమ్ముతున్నారు. యీ ధరల పెరుగుదల పేదప్రజల బ్రతుకులను మరింత దుర్భరం చేస్తున్నదిగాన యీ ప్రభుత్వం మిల్లర్ల వత్తిడికి లొంగి ధరలు పెంచుతున్నపుడు. పేదప్రజలు ఉద్యమాన్ని నిర్మించి ధరలు తగ్గించుటకు పోరాడిసాధించుకోవాలి. అందువల్ల మనం జరిపిన యీ ప్రదర్శనలవల్ల ప్రభుత్వంకదలి మనకోర్కెలు నెరవేర్చకపోతే యింతకన్న తీవ్రమైన చర్యలకు మనం సిద్ధంగావుండవలసి వుంటుందని చెప్పుముగించారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సుగసాని విశ్వేశ్వరరావు ప్రదర్శకులకు అభినందనలు తెల్పారు.

ఈ ప్రదర్శనకు బోతురెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీయుతులు అక్కినేని సత్యనారాయణ, పసుపులేటి నారాయణ, సుగసాని విశ్వేశ్వరరావు, చలసాని జగన్నాధరావులు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంలో గ్రామాల్లో జరిగిన 10 బహిరంగ సభలలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి దాసరి నాగభూషణరావుగారు పాల్గొని ఉపన్యసించారు.

గోదావరి వరదబాధ నివారణకు కాంక్రీట్ గోడ నిర్మాణావశ్యకత

పోలవరంలో శాశ్వతచర్యగా యిదొక్కటే చేపట్టతగినదని శాసనసభ్యులు శ్రీ కరాటం బాబూరావు ప్రకటన

పోలవరం, సెప్టెంబరు 26

శాసన సభ్యులు శ్రీ కరాటం బాబూరావు ఇలా ప్రకటిస్తున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం ప్రజలు యీ పది సంవత్సరములలో దాదాపుగా 6 సార్లు వరదకు గురైనారు. 6-9-66 న తిరిగి గోదావరి వరదకు గురికావడం ప్రజలు బయటకు రావడానికి తగిన ఏర్పాట్లు లేక అనేక యిబ్బందులకు గురయ్యారు.

శాశ్వత వరద నివారణ చర్యగా పోలవరం గ్రామానికి నదివైపు 'కాంక్రీటు రివెటింగువాలు' కట్టించిపోలవరంగ్రామాన్ని శాశ్వతంగావరదకు గురికాకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వము విస్మరించుట సమర్ధనీయముకాదు.

వెంటనే ప్రభుత్వము యీ విషయములో తగు శ్రద్ధ తీసుకొని 'కాంక్రీటు రివెటింగు వాలు' కట్టించి పోలవరం గ్రామాన్ని శాశ్వతంగా వరదనుండి కాపాడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రధానంగా మొన్న వరదకు గురైన పేద రైతాంగానికి వ్యవసాయ కూలీలకు వారివారి యిల్లు తిరిగి కట్టుకొనుటకు తగిన ఆర్థిక సహాయం చేస్తూ, వరదలవల్ల కలరా మొదలైన అంటువ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు సత్వరం తీసుకొనవలసినదిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు."

విజయవాడ తాలూకా బియ్యం వర్తక సంఘం

విజయవాడ, సెప్టెంబరు 26

విజయవాడ తాలూకా బియ్యం వర్తక సంఘం నిన్న స్థానిక కొత్తపేటలో విజయవాడ బియ్యం వర్తక సంఘ కార్యవర్గ శ్రీ పెనుమాళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షతను సమావేశమైంది. 19 మంది కార్యనిర్వాహక సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవటమైనది. శ్రీ పొన్నం నాగభూషణం (కవులూరు) అధ్యక్షుడుగా కార్యవర్గం ఎన్నికయింది.

ఆంధ్రప్రదేశ్ నేత కాంగ్రెసు (నిడుబ్రోలు) కార్యవర్గ సమావేశం విజయవాడలో అక్టోబరు 1 వ తేదీ సాయంకాలం 3 గంటల నుండి జరుగుతుంది. కావున సభ్యులు తప్పక హాజరు కావాలని శ్రీ ప్రగడ కోటయ్య కోరుతున్నారు.

దొంగవ్యాపారుల అరెస్టులకు నిరసన తెలుపుతూ గుంటూరు వర్తకుల హర్తాళ్ అసమర్థనీయం

గుంటూరు, ధరల నిరోధక కమిటీ సమావేశంలో పలువురు వక్తల నిరసన ప్రకటన

గుంటూరు, సెప్టెంబరు 26

కమ్యూనిస్టు నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య నిన్నసాయంత్రం గుంటూరు ఇస్కస్ కార్యాలయంలో శ్రీ నిశ్శంకర వెంకటరత్నం అధ్యక్షతను జరిగిన అఖిలపక్ష ధరల నిరోధక కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ, 3½ కోట్ల ప్రజలకు ధర్మకర్తలుగా వ్యాపారస్థులను, మిల్లర్లను ప్రభుత్వంనిర్ణయించిందనీ, ఒకవైపునధరలు తగ్గాలని అన్నివర్గాల ప్రజలు తీవ్రఆందోళన జరుపుతుంటే, ధరల పెరుగుదలకు హోల్‌సేల్ వ్యాపారస్తులు కారణంగాని, తాముకాని సామాన్య వర్తకులు హర్తాళ్లు జరుపుతున్నారన్నారు. నిత్యావసరవస్తువులన్నీదొంగమార్కెట్లో అమ్ముతున్నారనీ ప్రజలు బంద్‌లాంటి ఆందోళనా కార్యక్రమాలు చేపట్టితేనే తప్ప ధరలుఅదుపులో వుండవని అన్నారు.

జనసంఘ్ ప్రతినిధి శ్రీ కె. యస్. సింగ్ మాట్లాడుతూ ఒక్క ఈ పట్టణ పరిధిలోనే అరెస్టైతే ధరలు తగ్గవనీ, ధరలు పెరుగుదలకు వ్యాపారస్తులూ కొంతవరకు ప్రభుత్వ విధానాలు. ఎంతగానో కారణమనీ అన్నారు.

పి. యస్. పి. తరఫున శ్రీ యమ్. యస్. చింతలపాటి మాట్లాడుతూ ధరలు పెరుగుదలకు ఉత్పత్తిదారులు కారణం అంటున్నారని, కాని అది సరికాదని అన్నారు. వ్యాపారస్థులు ఆందోళన చేస్తే దూరాభారం కొన్ని ప్రభుత్వం ప్రజా ఆందోళనలకు లొంగితేనే, ఫలితాలు లభిస్తాయన్నారు. లంచగొండితనం, అధిక వడ్డీలు వ్యాపారస్తుల అత్యాశ, ధరల పెరుగుదలకు కారణమన్నారు.

శ్రీ ఎం.యస్. చింతలపాటి, శ్రీ నాగం నరసింహారావు ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సముపార్జనకై జరిగిన త్యాగాలకన్నా మిన్నగా త్యాగాలుచేసి పోరాడగలిగితేనే అధికధరలను అరికట్ట సాధ్యపడ గలదన్నారు.

విధానకులపై విషయ మేమంటే అధిక ధరలకు అమ్ముతున్న ఈ వ్యాపారస్తులను జనసంఘ్ వారు సమర్థిస్తున్నారన్నారు స్వపర భేదాన్ని మరచి మనం ఎదిరించగలిగితేనే అధిక ధరలను అరికట్టుట సాధ్యమవుతుందన్నారు.

యస్. టి. వో. అసోసియేషన్ తరఫున శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ కోఆపరేటివ్ స్టోర్సులు, మార్కెట్లో హోల్‌సేల్‌గా సరుకులను అధిక ధరలకు అమ్ముతున్నారనీ, సహకార సంఘాలవలన ధరలు తగ్గవని అంటూ పట్టి భ్రమ అనీ, అధిక ధరలు, లంచగొండితనానికివ్యతిరేకంగా జరుగు ప్రతిఘటనలోనూ వ్యాపారులకే పరిమితం చేయక. అధికధరలకు మూలమైన పెద్దవ్యాపారులపై కూడ కేంద్రీకరించాలని అన్నారు. డిపార్టుమెంట్ స్టోర్సు, సూపర్ బజారులలో కొంతమేరకు సరుకు ప్రజలకు చౌకగా లభిస్తున్నవనీ. ప్రభుత్వ దాదృత ఏర్పాటు పనిలు అమ్మించుట ఆందోళన జరిపాలనీ, పలుచోట్ల సమీకరించి దొంగ వ్యాపారాన్ని అరికట్టుటకు ప్రయత్నించాలని అన్నారు. అధికధరలవ్యతిరేకంగా ఇటీవల విద్యార్థులు జరిపిన నిరసన ప్రదర్శన ఫలితంగా విద్యార్థులపై యస్. టి. జి. వో. అసోసియేషను పూర్తి సహకారం ఇస్తుంది అని అన్నారు.

శ్రీ నరింపల్లి నరసింహారావు మాట్లాడుతూ, పార్టీల పేర్లు మరచిపోయి, మనుషులుగా మాట్లాడుకొని, మనసులు నాగా ఆలోచించి, వ్యవహరిస్తే తప్ప అధిక ధరలను అరికట్టుట అసాధ్యమని అన్నారు.

జిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ

ఎం. జె. మోహన్ ప్రసంగిస్తూ అధిక ధరలు అందరి సమస్య. ఈ సమస్యపై నిర్మాణయుత ఆందోళనను కేంద్రీకరించగలిగితే కొంతవరకు అధిక ధరలను అదుపు చేయవచ్చునన్నారు. ఈ మధ్య గుంటూరు ప్రభుత్వ సి. ఐ. డి. పోలీసులు జరిపిన అరెస్టులు నిన్న దాఖలు చేయబడిన కేసులు పునఃసమీక్షించుకోవాలని కోరారు.

అటి విద్యార్థులపై విద్యాలయాధికారులు ఏవిధమైన చర్యలు తీసుకొనరాదని తీర్మానించారు. హోల్‌సేల్ వ్యాపారస్తుల అరెస్టులకు నిరసనగా గుంటూరు పట్టణ వర్తకుల హర్తాళ్ సంఘం నిరసిస్తున్నదని కూడా తెలిపారు. ప్రభుత్వం వ్యాపారస్తులపై అక్రమ వ్యాపారస్తులను చేసిన దుశ్చర్యను నిరసించాలని చాయితేవా. (వి.వి.)

అక్టోబరు 1 న పొదిలి తాలూకాలో ఆకలియాత్ర

పొదిలి, సెప్టెంబరు 26

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం శ్రీ వంకాయలపాటి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. తాలూకాలో నేడున్న తీవ్ర కాటక పరిస్థితులను గురించి చర్చించింది. ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని ఖండిస్తూ కరువు నివారణ కొరకు తీవ్ర ఆందోళన చేయాలనీ అక్టోబరు 1 న తహశీలుదారువద్దకు ఆకలియాత్ర నడపాలనీ నిర్ణయించారు.

పార్టీ నిర్మాణం, ఆఫీసు మొదలగు విషయాలపై తీర్మానం చేసింది. కార్యక్రమం కూడ తీసుకొనబడింది.

కరువు సంబంధించిన తీర్మానంలో యిలావుంది :

"పొదిలి తాలూకాలో గత సంవత్సరం వర్షాభావంవల్ల పైర్లు పోయాయి. పనులులేక పేదప్రజలు వలసపోయారు. పశువులమేతకు కష్టమైంది. పనులులేక విపరీత ధరలకు కూడా ధాన్యం దొరకక విపరీత బాధలనుభవిస్తున్నారు. ప్రభుత్వం శిస్తురెమిషన్‌యిచ్చి, తక్కావి ఋణాలు కొంతమొత్తం యిచ్చింది. కరువు పనులుగాని, గంజి కేంద్రాలుగాని యేర్పాటుచేయలేదు.

ఈ సంవత్సరం కొన్ని పైర్లు వేసినా వర్షాభావంవల్ల, తీవ్ర ఎండలవల్ల పైర్లు యెండిపోతున్నవి. చెరువుల్లో నీరు లేదు, ప్రజలకు పనులు లేవు. పశువుల మేతకు కష్టంగా వుంది. పేదప్రజలు వలసపోతున్నారు. మహమ్మదాపురం, చినమనగుండం, గాజులపల్లె, నాగంపల్లె మొదలగు గ్రామాలలో తాటి, ఈతకాయలు, పుచ్చకాయలు, తదితర ఆకులు తింటున్నారు. పేదలు వంటి పూట తిండి, దినపస్తులతో అలమటిస్తున్నా. ప్రభుత్వం బెల్లం కొట్టిన రాయిలావుంది, ఇది చాల విచారకరం.

ఈ దుర్భర పరిస్థితుల శాశ్వత నివారణకు నాగార్జున సాగర్ ఒకే దశలో సత్వర నిర్మాణంజరగాలి. బంజర్ల పంపకం బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలి, 19 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మూడే 3 గ్రామాలకు విద్యుచ్ఛక్తి మంజూరైనా, వాటికి సహితం తీగెలు లేవని కరెంటు యివ్వటంలేదు. వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి వ్యాప్తి యిలావుంది. గ్రామాలన్నిటికి విద్యుచ్ఛక్తి ప్రత్యేకంగా చేయాలి.

తక్షణం జీవబాధ తగ్గటానికి కరువు నివారణ పనులు, గంజి కేంద్రాలు, జీవనభృతి, తక్కావి ఋణాలు, చౌక ధరలకు రాగి, సజ్జ, బియ్యం,ప్రభుత్వ డిపోల ద్వారా సప్లయి చేయాలి.

ఈ కోర్కెల సాధనకు తీవ్ర ఆందోళన చేయాలనీ 1-10-66 తేదీన ఆకలియాత్ర జరిపాలనీ, తహశీల్‌దారు కలెక్టర్‌కు సంతకాల సేకరణతో కూడిన మహజరును సమర్పించాలనీ ముఖ్యమంత్రికి టెలిగ్రాములు పంపించాలనే కార్యక్రమం తీసుకోబడింది.

విజయవాడలో జూదరులకు శిక్షలు

విజయవాడ, సెప్టెంబరు 25

విజయవాడ సెకండ్‌క్లాస్ బెంచి కోర్టు మేజిస్ట్రేటు శ్రీ ఉప్పునేని వెంకటరామయ్య ఈనెల 20 వ తేదీన ఏడుగురు వ్యభిచారిణులకు 12 వారాలు జైలుశిక్ష విధించారు.

24 మంది రౌడీలలో 13 గురికి 4 వారాలు 16 మంది జూదరులలో 5 గురికి 1 నుంచి 4 వారాలవరకు జైలు శిక్ష, మిగతావారికి జరిమానాలు విధించారు.

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారని 75 మందికి జరిమానాలు విధించారు.

ఈ జరిమానాల ద్వారా రు 1033 లు వసూలు అయింది.

ఈ దాడులను పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి.వి. సింగిరాజు పర్యవేక్షణక్రింద సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు అబ్దుల్ రషీద్, పి. శేషగిరిరావు నిర్వహించారు.

(వి.వి.)

ఎనిమిది సంవత్సరాల్లో సినిమాహాళ్ళ సంఖ్య రెట్టింపు

మాస్కో, సెప్టెంబరు 20

'యునెస్కో' అందజేసిన వార్త ప్రకారం గత ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రపంచంలోని సినిమా హాళ్ళ సంఖ్య రెట్టింపు అయింది. సినిమాలు చూస్తున్నవారి సంఖ్య రెండువేల కోట్లకు పెరిగింది. అనగా ప్రపంచంలోని ప్రతివ్యక్తి నెలకు ఒకటి రెండు సార్లయినా సినిమా చూస్తున్నాడన్నమాట. ఇందులో సోవియట్ దేశానిదే ప్రథమస్థానం. (టాస్)

ఉట్నూర్ తహశీల్ కచేరీముందు సత్యాగ్రహం

రైతు సంఘ కార్యకర్తల సభ తీర్మానం

బెల్లంపల్లి, సెప్టెంబరు 23

గోండు రైతులపై ఫారెస్టుశాఖ అధికారులు జరుపుతున్న దౌర్జన్యం, జులుముల విషయంలో ప్రభుత్వం తగుచర్యలను తీసుకొనని యెడల ఉట్నూరు తాలూకా తహశీల్ కచేరీముందు సత్యాగ్రహం చేయటానికి సంసిద్ధం కావాలని ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్, ఉట్నూరు తాలూకాల రైతు సంఘ కార్యకర్తల సభలో తీర్మానించారు.

సమావేశం సెప్టెంబరు 19న బెల్లంపల్లిలో జరిగింది. శ్రీ శిదాం బాబూరావు అధ్యక్షత వహించారు.

జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. నర్సయ్య యీ రెండు తాలూకాలలో, గోండువారిని, వెనుకబడిన తెగలను ఫారెస్టు అధికారులు పెడుతున్న నానా యిబ్బందులను తెలిపారు.

తర్వాత ఢిల్లీ మహాప్రదర్శన గురించి వివరంగా తెలిపారు.

గత ఆరుమాసాల రైతుసంఘ కార్యకలాపాలను, నిర్మాణ సమస్యలను గురించి సభలోచర్చించారు. తర్వాత శ్రీ కుడిమేత భీమారావు, శ్రీ శిదాం బాబూరావు, శ్రీ కుర్సింగ గోపాలరావులు మాట్లాడారు.

ఫారెస్టుశాఖవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ సంవత్సరాల తరబడి సాగుచేయుచున్న తదితర భూములు పోరంబోకు, కాలీక్‌కాతా, మాటీపట్టా-పట్టాభూముల నుండి వెళ్ళగొట్టే ప్రయత్నాలపై ప్రభుత్వం విచారణకు పూనుకొని గోండువారి హక్కులను కాపాడవలయునని తీర్మానించారు. భూమి తగాదాలలో గోండువారిపై జులుంచేసే అధికార్లపైన తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదిలాబాద్‌జిల్లా కలెక్టర్ వద్దకు 25 మందితో ఈ విషయంలో రాయబారం వెళ్ళటానికి నిర్ణయించారు. ప్రభుత్వం ఈసమస్యల గురించి తగిన చర్యలు తీసుకొనని యెడల ఉట్నూర్ తహశీల్ కచేరీ ముందు సత్యాగ్రహం చేయుటానికి సంసిద్ధం కావాలని తీర్మానించ బడింది.

కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘ తీర్మానాలు

విజయవాడ, సెప్టెంబరు, 26

1-7-66 తేదీ నుంచి 31-10-66 వరకు ప్రభుత్వం సేకరించే ప్రతి లీటరు పాలకు ఐదు పైసలు చొప్పున ధర పెంచినందులకు కృష్ణజిల్లా పాల ఉత్పత్తిదార్ల సంఘము ప్రభుత్వమునకు ఇటీవల కృతజ్ఞత తెలిపింది.

పశుగ్రాసం, దానాల ధర విపరీతముగా పెరుగుటచే పాల ఉత్పత్తికుంటుపడ గలదని ప్రభుత్వమునకు విన్నవించుచు అవి చౌకగా లభ్యమగునట్లుగాని, పాల ఉత్పత్తికి అగు ఖర్చుకు తగినంతగా పాల ధర పెంచిగాని పాల ఉత్పత్తికి సహాయ పడవలసినదని ప్రభుత్వమును కోరాము.

దేశంలో అసాధారణ పరిస్థితులపట్ల యీ పాలపథకమును ప్రభుత్వం లాభ నష్టములతో నిమిత్తం లేకుండా ప్రజలకు ఉపయోగపడు రీతిని అమలుజరుపుట సాధ్యమగుటలేదనుచు యీ పాలపథకము అభివృద్ధి ప్రణాళికలో చేర్చుట అవసరమని సూచించారు. పాల ఉత్పత్తిదారులూ శాసన సభ్యులుగాగల చట్టబద్ధమైన ఒక కమిటీని నియమించి దానికి ఈపథకం ఒప్పజెప్పుట యుక్తమనికూడా సూచించారు.

పాల ఉత్పత్తిదారులకు బెల్లపు మడ్డి తగినంతగా అందజేయాలనీ, గత సంవత్సరము నిర్ణయించిన సెప్టెంబరునుంచి జనవరివరకుగల పాలధర అసలు వరచి దానికి నూతనముగా యిప్పుడు పెంచిన ప్రతి లీటరుకు ఐదు పైసలు కలిపి పాల ఉత్పత్తిదారులకు యివ్వవలసినదిగా కోరారు.

ఆంధ్ర ఆయుర్వేద, హోమియోపతిబోర్డుల ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 26

ఆంధ్రఆయుర్వేదబోర్డువారు,హోమియోపతిబోర్డువారు ప్రస్తుతము అమలులోయున్న దరఖాస్తు ఫారములను అనగా (1) అర్హతలులేని ప్రాక్టీషనర్ల దరఖాస్తు (2) ఇతర రాష్ట్రములనుంచి ట్రాన్స్‌ఫర్‌గా (మార్పుదలమీద) యిప్పుడు రిజిష్ట్రేసు కోరువారివద్దనుంచి తీసుకొనబడు దరఖాస్తు ఫారములను సవరించినారు. కనుక యికమీదట పై చెప్పబడినవి. 97 బి. ఐ. ఇ. ఫారములు కొత్త నమూనాలోనే అంగీకరింపబడును. మార్పు చేయబడిన ఫారములను రిజిష్ట్రారుకు పది పైసల తపాలాబిళ్ళగల స్వంత చిరునామా కవరు పంపి తెప్పించుకోవచ్చును.

బాగా తియ్యంగా వుండే కాఫీ అంత మంచిది కాదా?

కాఫీలో చెక్కెర ఎక్కువగా వేస్తే దాని ప్రభావం మానవ శరీరంమీద పడుతుందని కోపెన్‌హేగన్ విజ్ఞాన శాస్త్ర వేత్తలు కనిపెట్టారు. తియ్యని కాఫీవల్ల నిద్రాలేమి వ్యాధి ఏర్పడి హృదయముమీద భారం ఎక్కువ పడుతుంది. పాలు పుండటం వల్ల మాత్రం ఒక సుగుణం వుంటుంది. అదెమిటంటే పాలవల్ల కెఫెయిను మిశ్రమాల ప్రభావం తగ్గుతుంది. పాలులేని కాఫీవల్ల ప్రమాదం యెక్కువ వుంటుంది.

(టాస్)

రేడియో

గురువారం సెప్టెంబరు 29
శక 1888 ★ ఆశ్వయుజ 6

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు: 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు ధరలు 7-00 తె. వా: 7-15 జవహర్‌వాణి; 7-45 ఎస్. రమణి వేణువు; 8-00 అం. వా: 8-15 హిం. వా: 8-30 చల్లపల్లి కృష్ణమూర్తి: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలలకు; 12-05 కె. ఎల్. సైగల్, బేగం అఖ్తర్ 12-30 కార్మికులకు; హై. రి. 1-00 చల్లపల్లి కృష్ణమూర్తి; 1-30 అం.వా: 1-40 హిం. వా; 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి, బాలవిహార్ (హై. రి.): 6-00 అం. వా: 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్యప్రకటనలు; 6-30 పంట సీమలు; 7-00 తె. వా: 7-15 దీక్ష, హై. రి. 7-30 చతురంగం: రూపకం: 7-35 రాగం, తానం పల్లవి హై. రి 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢి. రి.): 8-40 చిత్ర తరంగణి-ఫిల్మ్‌సంగీతం: 9-00 అం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. వలె: 10-00 చల్లపల్లి కృష్ణమూర్తి; 10-15 సుబ్బన్నసంగీత్; 10-30 అం. వా; 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా: 7-10 విజయవాడవలె; 7-45 సుగమసంగీత్; 8-05 అం.వా: 8-15 హిం. వా: 8-30 విజయవాడ వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలలకు వి. రి. 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు; 1-00 స్త్రీలకు (ఉర్దూ): 1-30 అం.వా; 1-40 చిత్రపట్ సే; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; లలితసంగీత్: బాలమురళీకృష్ణ, వైదేహి; 2-10 ఉ. వా; 2-20 జె. ఎమ్. డొమింగో వయొలిన్; ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 గ్రామలక్ష్మి; 5-50 బాలవిహార్; 6-00 అం. వా; 6-05 ప్రాం.వా - ఉర్దూ; 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు. 6-30 వ్యావసాయిక విషయాలు; 7-00 తె.వా; 7-15 దీక్ష; 7-30 చతురంగం వి.రి. 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 రేడియో న్యూస్‌రీల్ ఢి. రి; 8-40 లలిత సంగీతం; 9-00 అం. వా; 9-15 ఉ. వా: 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం; 10-15 టి. జి. పద్మనాభన్: 10-30 అం వా; 10-35 హిం. వా; 10-40 వాతావరణ సూచన - జన గణ మన ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము
(సా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు)

విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
ఉదయం: 6-00 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై)
8-00 హై. ఎ. వలె: 9-00 ప్రసారసమాప్తి.
42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
11-45 హై. ఎ. వలె; 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 1-00 టి. జి. పద్మనాభన్: 1-30 హై ఎ. వలె, 2-10 టి. జి. పద్మనాభన్; 2-20 హై. ఎ. వలె; 2-30 ప్రసార సమాప్తి

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె: 7-00 తె.వా; 7-15 హై. ఎ. వలె; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై.ఎ. వలె; 10-40 వాతావరణసూచన - జన గణమన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళగానం: 7-00 తె. వా: (193.5 మీటర్లపైగూడా) 7-15 సంగీత మంజరి; 7-30 మ. ఎ. వలె, 8-00 అం. వా. 8-15 సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ తెయిదిగళ్; 1-00 పాశ్చాత్యసంగీతం: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా; 2-00 మహిళామండలి. స్త్రీల కార్యక్రమం: 2-30 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.98 మీ.పైగూడా; సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం వా; 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; 6-20 స్థానిక ప్రకటనలు - వాణిజ్యవార్తలు- కార్యక్రమవివరణ; 6-40 కె ఆర్. సరస్వతి; 7-00 తె. వా. (193.5 మీటర్లపైగూడా); 7-15 వాద్య సంగీత్ వయొలిన్ యుగళం; 7-30 యూనివర్సిటీ ఎ. ఐ ఆర్. 8-00 యు. ఎస్. ప్రసంగం; 8-45 వాద్యసంగీతం. వేణువు, క్లారినెట్; 9-00 అం. వా: 9-15 వార్తలు: 9-20 విరామ సంగీతం: 9-30 9-30 మ. ఎ. వలె; 10-30 అం. వా. 10-35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

రిజర్వుబ్యాంకా? ప్రైవేటుశక్తుల ధనాన్ని దాచిపెట్టే బ్యాంకా?

మాజీ అర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి మొదలు భారతదేశ విదేశీ మారకద్రవ్య సంక్షోభాన్ని గురించి తెలిసిన క్రిందివారివరకు ప్రతిసంవత్సరం మన ఎగుమతి ఆదాయాలనుండి 100 కోట్లకు తక్కువకాకుండా విదేశాల్లో రహస్యంగా దాచిపెట్టబడుతోందని విశ్వసిస్తారు.

ఎగుమతి దిగుమతి సుంకాల శాఖతోసహా కేంద్రప్రభు[illegible] ముఖ కార్యాచరణ విభా[illegible] లభించే సమాచారాన్ని[illegible]దేశాల్లో విదేశీ మారకాన్ని దాచిపెట్టడంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కీలకమైన దుష్టపాత్రను నిర్వహిస్తోంది.

మోసగాళ్ళచేతిలో ఆటబొమ్మ రిజర్వుబ్యాంకు

ఎగుమతిఆదాయాల్ని రాబట్టడంలోరిజర్వు బ్యాంకు పూర్తిగా పట్టీపట్టనట్లు వ్యవహరించడం మాత్రమేకాక, విదేశీమారక ద్రవ్యంలో జరుగుతున్న మోసాల్లో అది ఆటబొమ్మలా వినియోగపడుతోంది. ఎగుమతి కార్యక్రమంలో రిజర్వుబ్యాంకురంగంలోకి ఎక్కడ వస్తుంది? ఎగుమతిదారు తన సరుకులను ఎగుమతినిమిత్తం పంపుచేసిన తర్వాత, ట్రిప్లికేట్‌లో జి. ఆర్. ఫారాన్ని పూర్తి చెయ్యవలసి వుంటుంది.

షిప్‌మెంటు అవటంతో ఎగుమతిదారు ఒక ఫారాన్ని తనవద్ద అట్టేపుంచుకుంటాడు. మిగతా రెండు ఫారాలలోను ఒకటి ఎగుమతి, దిగుమతి సుంకాల శాఖవద్ద, రెండవది తన బ్యాంకివద్ద వుంటుంది. ఆ బ్యాంకుద్వారానే విదేశీ మారకద్రవ్యం ఆదాయాలు రిజర్వు బ్యాంకుకి సంక్రమిస్తాయి.

అప్పుడు కస్టమ్సుశాఖ వద్దవున్న జి. ఆర్. ఫారం కాపీ రిజర్వు బ్యాంకుకు పంపబడుతుంది. నిర్దిష్ట గడువులోగా అంటే ఎగుమతి చేసిన తేదీ లగాయతు ఆరు మాసాల్లో రిజర్వు బ్యాంకు ఆ విదేశమారక ద్రవ్య ఆదాయాన్ని వసూలు చెయ్యాలి.

విదేశాల్లో చమన్‌లాల్ నిధులు

ఇటీవల పార్లమెంటు బడ్జెటుసమావేశంలో పెద్ద అలజడిని సృష్టించిన బొంబాయికి చెందిన చమన్‌లాల్ సోదరుల కేసును తీసుకుందాం. చమన్‌లాల్ ఎగుమతిదారు; అతని ఎగుమతులకు సంబంధించిన జి. ఆర్. ఫారాలు ఏళ్ళతరబడిగా రిజర్వుబ్యాంకు వద్దనే వుంటాయి.

కాని ఆ జి. ఆర్. ఫారాలకు అనుగుణంగా విదేశీ మారకాన్ని రిజర్వు బ్యాంకి వసూలు చెయ్యలేదు. చివరకి ప్రభుత్వ కార్యాచరణ విభాగ డైరెక్టరేటు ఆ మోసగాణ్ణి పట్టివేసింది; అతగాడు విదేశాలలో దాచిపెట్టిన విదేశీ మారక ద్రవ్యం రు. 72 లక్షల మొత్తాన్ని బయటకు లాగింది.

పెద్ద మొత్తం జరిమానా చెల్లించవలసిందిగా చమన్‌లాల్‌పై శిక్షవిధించింది: అయితే అతడు వాయిదా పద్ధతిపైన ఆ జరిమానా చెల్లించ వచ్చునని భావించబడుతోంది.

మొదటి వాయిదా 10 లక్షలు చెల్లించి వేశాడు. జూన్‌నెలాఖరికి చెల్లించవలసిన రెండవ వాయిదా చెల్లించనేలేదు

ఎగుమతిలో పెదమోసం

వాయిదా చెల్లించకపోతే రిజర్వుబాంకు ఏం చేస్తుంది? వాయిదా సమయాన్ని పొడిగిస్తుంది! మీరు నమ్మకపోవచ్చు కాని అక్షరాల అది నిజం.

యాదృచ్ఛికంగా అమీన్‌చంద్ ప్యారేలాల్‌తో చమన్‌లాల్‌కి ఘనిష్ఠ సంబంధాలు ఏర్పడ్డాయి. పై యిద్దరూ, మరొకరూ బరన్ సైడ్ అనే బ్రిటిష్ కంపెనీకి యిన్‌చార్జీలుగా వున్నారు. వారికి చెందిన అత్యధిక భాగం ఎగుమతి దిగుమతి లైసెన్సులు బరన్‌సైడ్ కంపెనీద్వారానే లభిస్తాయి.

కాని ఆ కంపెనీపై చర్య తీసుకోడానికి రిజర్వు బ్యాంకు వీసమెత్తుకూడా కృషి చెయ్యదు.

మనూభాయ్ చెప్పే ఎగుమతి అభివృద్ధి ప్రభుత్వం నిర్వహించే పెద్దమోసం.

విదేశీమారకద్రవ్యం హరించివేయడానికి దిగుమతి లైసెన్సులకు యిచ్చే ప్రోత్సాహంతోపాటు నిజమైన, మోసపు ఎగుమతులు ఒకే ఒక పెద్దవనరు అనే అభిప్రాయాన్ని మాజీ ఆర్థిక మంత్రి కృష్ణమాచారికి (మంత్రిపదంలో ఆ విషయాన్ని ఆయన అనేకసార్లు చర్చించారు కూడ) ఎప్పుడూ వుండేది. ప. ఎ. సి. ఆ మోసానికి (బయటపెట్టబడిన మోసం.) సంబంధించిన డబ్బు సుమారు రు. [illegible] కోట్లు వుంటుందని అంచనావేసింది.

ఆగ్నేయాసియాలో చెట్టియార్ల కోట్లాదిధనం

ఎగుమతి ఆదాయాల్ని వసూలు చెయ్యడంలో రిజర్వుబ్యాంకు యీ సందర్భంలో కూడా జాగ్రత్త ప్రదర్శించలేదు; ఎగుమతిదార్లు తమ బాధ్యతలను నిర్వహించాలని ఎవరినీ రిజర్వుబ్యాంకు హెచ్చరించనేలేదు

దక్షిణ భారతంలోని కుమారపాలయం నుండి 31 మంది చెట్టియార్లు ఆగ్నేయాసియా దేశాలకు సంవత్సరాల తరబడిగా ఎగుమతులు చేస్తున్నారు: కాని వారు చెల్లించ వలసిన సుమారు రు. 10 కోట్ల విదేశీ మారకాన్ని చెల్లించనే లేదు!

పదికోట్ల దేశీ మారకం ద్రవ్యం అంటే మనం మూడు లక్షల టన్నుల నత్రజని ఎరువును ఉత్పత్తి చెయ్యగల ఎరువుల ఫ్యాక్టరీని మనం నిర్మించు కోవచ్చు

వారి యీ చెట్టియార్ల విషయంలో రిజర్వు [illegible] చీమకుట్టినట్టుకూడా బాధపడలేదు. [illegible] కృష్ణమాచారి చెట్టియార్లను చెప్పు [illegible] వారు వెంటనే వలలోచిక్కుకున్నారు.

జాఫ్రీ, వాకర్, టర్నర్, రోవర్లు

టర్నర్‌మారిసన్‌కి చెందిన మరొకకేసులో హరిదాస్ ముంద్రాకూడా కలిసివున్నాడు. 1964 లో కలకత్తా ఎగుమతి, దిగుమతి సుంకాల శాఖ టర్నర్ మారిసన్ కంపెనీల పైన దాడిచేసింది; ఆ దాడితో సుమారు ఒక లారీడు డాక్యుమెంట్లు స్వాధీనపరచుకున్నారు.

ఆ డాక్యుమెంట్లలో టర్నర్ మారిసన్ కంపెనీ చైర్మన్ జాఫ్రీ, తన లండన్ ప్రతినిధి వాకర్‌కి రాసిన ఒక లేఖకూడావుంది. అది ఆగస్టు 1961 లో రాయబడింది. ఆ లేఖలో ఈ క్రింది భావం వచ్చేటట్లు వ్రాయబడింది

ఏషియాటిక్ స్టీం నావిగేషన్ మేనేజింగు ఏజన్సీని ఎత్తివేసిన పిమ్మట సంవత్సరానికి 12 వేల పౌన్లు వేతనంగా యివ్వాలని జాఫ్రీ టర్నర్ అడిగారు; టర్నర్ మారిసన్ కంపెనీ డైరెక్టర్లు భారత దేశంనుండి 8 వేల పౌన్లు, పాకిస్తాన్‌నుండి 4 వేల పౌన్లు పంపడానికి నిర్ణయించారు.

తమ నిర్ణయంలో రిజర్వు బ్యాంకు కోత పెడుతుందని, పాకిస్తాన్ అధికార్లు అడ్డంకులు కలిగిస్తారనీ భావిస్తూనే 12 వేల పౌన్ల కోసం వారు రిజర్వు బ్యాంకికి దరఖాస్తు చేశారు. రిజర్వు బ్యాంకి అనుమతించేసరికి వారు ఆశ్చర్యపోయారు.

తాము 4 వేల పౌన్లు వేతనం అదనంగా యిస్తున్నామనీ, కొంతకాలంపాటు అలా అదనంగా వేతనం యిస్తూనే వుంటామనీ, వాకర్‌కి గుర్తు చేసి, భారత దేశములో "అంబాసెడర్ వంటి టిన్‌కార్లు" మినహా మంచి కార్లు లభించటంలేదని, అందుచేత భారతదేశంలో తమ వాడకానికి మూడు రోవర్ కార్లు పంపవలసిందిగా జాఫ్రీ అడిగారు.

మోసగాళ్ళపట్ల అభిమానం

పై లేఖ స్వాధీనం చేసుకోవడంతో, అనధికార పూర్వకంగా కార్లు దిగుమతి చేసుకున్నందుకు వారిపై విచారణ జరిపి, చివరకు రు. 50,000 జరిమానా విధించారు.

కాని రిజర్వుబ్యాంకివారు అడిగిన మొత్తాన్ని శాంక్షను చేసి,వారిపట్ల అభిమానం ప్రదర్శించడంగమనించ వలసిన అంశం. ఆ కేసు విచారణ జరిపిన రిజర్వుబ్యాంకు అధికార్లకు, కంపెనీకి. మధ్య సంబంధాలు ఉన్నాయా అనీ ఆలోచించటం అసాధ్యం.

రిజర్వుబ్యాంకు తనకి తెలిసిన తర్వాతనైనా వాకర్ వేతనాన్ని 12 వేల పౌన్లనుండి 8 వేల పౌనులకు తగ్గించడానికి ఏమైనా చేసిందా అనే విషయం తెలుసుకోడం ఆసక్తిదాయకంగా వుంటుంది.

మరొక విషయం చూద్దాం మనదేశంలోని రెండు పెద్దకంపెనీలు విదేశీమారకం విలువ తగ్గించివేయబడుతుందనే విషయాన్ని ముందుగానే తెలుసుకొని 51 కోట్ల రూపాయలు దాచివేసిన విషయం పత్రికలలోనే వచ్చింది. కేంద్ర ప్రభుత్వంలోని కొన్ని ఏజన్సీలు పూర్తి విచారణ జరపవలసిందిగా సూచించాయి. కాని రిజర్వు బ్యాంకు ఆ సూచనలన్నిటిని ఏమాత్రం లెక్కచెయ్యకుండా త్రోసివేసింది.

ధర్మతేజ చేసిన కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యపు మోసంకూడా రిజర్వుబ్యాంకు ఆధిపత్యంలోనే కాదా?

ధర్మతేజ చెల్లించవలసిన ప్రతి విదేశీ మారకద్రవ్యపు అప్పును రిజర్వుబ్యాంకే చెల్లించింది. జయంతి ఆఫీసుకు సంబంధించిన ఏ అప్పునుగురించి న్యూయార్కు, లండన్, తదితర ప్రాంతాల నుంచి ఏ ఒక్క ప్రశ్నారాలేదు

గుత్తవ్యాపార రక్షకుడు

రిజర్వు బ్యాంకు చివరి పెట్టినమరొకతీవ్రమైన కేసును కూడా ఉదహరిస్తాను. గత [illegible]లో తాము చేసిన సప్లైకి ప్రతిఫలంగా తమకు ముట్టచెప్పబడిన విదేశీ మారకాన్ని తమకు యివ్వవలసిందిగా కోరుతూ [illegible]లోని ఒక న్యాయవాదుల సంఘం దరఖాస్తు పెట్టింది.

ఆ మొత్తాన్ని యివ్వవలసిందిగా అనేకసార్లు విజ్ఞప్తులు పంపుకున్నా ఫలించలేదు రిజర్వు బ్యాంకు ఆ మొత్తాన్ని ఎప్పుడు శాంక్షన్‌చేసింది? జనవరి 8న రూపాయివిలువ తగ్గించడానికి రెండు రోజులుముందర ఫలితంగా ప్రతి రు. 100 లకు మనం రు 57 చొప్పున నష్టపోయాం.

రిజర్వుబ్యాంకు ప్రభుత్వ సంస్థయినా, ప్రైవేటురంగానికి చెందిన పెట్టుబడిదార్లు డైరెక్టర్లుగావుండి వారి ఐ. సి. యస్ అనుయాయులతో దాన్ని నిర్వహిస్తున్నారు. వారితో అధికసంఖ్యాకులు పదవీ విరమణ చేసినతర్వాత, స్వతంత్రపార్టీ టిక్కెట్లకోసం దరఖాస్తు చెయ్యడం మనం చూస్తూనే వున్నాం.

రిజర్వుబ్యాంకు డైరెక్టర్ల పేర్ల జాబితా చూస్తే మీరు నవ్వుతారు. ముకీట్, త్రిగుణసేన్లు మినహా మిగతా వారంతా పెట్టుబడిదారులు, లేక ప్రైవేటు పరిశ్రమ తప్పనిసరిగా మంచిదే అన్న యుడీసీస్లాక్ తత్వశాస్త్రానికి ముడిపడ్డ ఆర్థికశాస్త్రవేత్తలే.

స్వేచ్ఛా వ్యాపారవాదులతోపాటు వంతపలుకుతూ, రిజర్వుబ్యాంకుగవర్నరు, ఐ. సి. యస్. నిరంకుశాధికారి చకుర్తు ప్రణాళికనైజూపై [illegible] దాడిచెయ్యటం ఏమాత్రం ఆశ్చర్యకరంకాదు.

రిజర్వు బ్యాంకిని క్రిందినుండి పైవరకు పునర్వ్యవస్థీకరిస్తేగాని మన విదేశీ మారక సంక్షోభం తొలగిపోదు. (బ్లిట్జ్‌నుండి)

ఆగ్నేయ రైల్వే శీతాకాలపు టైమ్‌టేబిల్ అంశాలు

కలకత్తా, సెప్టెంబరు 20

అక్టోబరు 2 నుండి అమలులోనికి వచ్చే ఆగ్నేయ రైల్వే టైమ్‌టేబిల్‌లో హౌరా - మద్రాసు ఎక్స్‌ప్రెస్ బళ్ళ (89 అప్ 90 డౌన్) ప్రయాణ కాలంలో హౌరా,వాల్తేరుల మధ్య ఎగువ బండికి 200 నిముషాలు, దిగువబండికి 170 నిముషాలు తగ్గించబడుతుంది. అదే విధంగా టాటానగరం-వాల్తేరు బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రయాణకాలం మొదట దిశలో 62 నిముషాలు, దిగు దిశలో 80 నిముషాలు తగ్గుతుంది.

[illegible] ప్రకారం. హౌరా - హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ బండి హౌరానుండి బయలుదేరే సమయం రాత్రి 9 గం. 10 ని. లకు మార్చబడుతుంది. ఆ బండి ఉదయం 6 గం. 50 ని. లకు హైదరాబాదు చేరుతుంది. హైదరాబాదునుండి హౌరా వెళ్ళేబండి రాజమండ్రినుండి సాయంత్రం 8 గంటలకు బయలుదేరి, ఉదయం 4 గం. 55 ని. లకు హౌరా చేరుతుంది.

టాటానగరం - వాల్తేరు బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ వాల్తేరుకు సుమారు అరగంట ముందుగా అనగా ఉదయం 11-30 గంటలకు చేరుతుంది. ఈబండి వాల్తేరునుండి సుమారు గంట ఆలస్యంగా అంటే సాయంత్రం 5-25 గంటలకు బయలుదేరుతుంది.

ప్రస్తుతం హౌరా-మద్రాసు మెయిలు బళ్ళమీద హౌరా - కటకం - మద్రాసుల మధ్య నడిచే I మరియు II వ తరగతి కంపోజిట్ కోచి యిటుపైన 87/90 హౌరా - మద్రాసు ఎక్స్‌ప్రెస్ బళ్లకు తగిలించబడుతుంది. దీనికి బదులు మెయిలు బళ్లకు మరొక III వ తరగతి పెట్టె తగిలించ బడి, III వ తరగతిలో ప్రయాణీకుల స్థలం హెచ్చు చేయ బడుతుంది.

జెనీవా ఒడంబడిక తర్వాతవియత్నాంపట్ల అమెరికన్ విధానం

1954 జూలై 21 వ తేదీన, అంటే పన్నెండేళ్ళ క్రితం జెనీవాలో జరిగిన ఆయిదు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు పాల్గొన్న సమావేశంలో, ఇండో-చైనాలో యుద్ధ విరమణ గురించి ఒడంబడికపై సంతకాలు జరిగాయి. అందువల్లనే యీ సమావేశానికి యుద్ధానంతర చరిత్రలో ఒక ప్రత్యేకత వున్నది. నేటి వియత్నామ్ ఘటనలనుబట్టి చూసినట్లయితే ఆ నాడు జెనీవా ఒడంబడికపై ప్రపంచ ప్రజలు పెట్టుకున్న ఆశలు [illegible] అనవలసి వుంది: ఈ ఒడంబడిక, యుద్ధవిరమణ జరగాలనీ, ఇండో-చైనాలో ఆయుధాలు పరిమితము చేయబడాలనీ మాత్రమే కాకుండా, వియత్నామ్‌లోని యిరు ప్రాంతాలలోనూ ఒడంబడిక జరిగిన తరువాత రెండేళ్లలో ఎన్నికలు ఏ విధంగా జరగాలోకూడా నిర్దేశించింది.

'వియత్నామ్ యుద్ధాన్ని అంతమొందించడానికి యిప్పటికీ జెనీవా ఒడంబడిక మంచి ప్రాతిపదిక' అని భావించ వచ్చునుగనీ, 1954 లోనే జెనీవా ఒడంబడికను భగ్నం చేయడానికి అమెరికా మూడు ప్రమాదాలను కల్పించిందన్న విషయాన్ని మరచి పోరాదు.

మొదటిది, అమెరికా యీ ఒడంబడికపై సంతకం చేయలేదు. దానిని గౌరవిస్తామని 1954 జూలై 21న ఒక ప్రభుత్వ ప్రకటనలో వాగ్దానం మాత్రమే చేసింది. ఆ విధంగా శాంతి ఒడంబడికకు కొంత దూరంగానే వుంది.

రెండవది వియత్నామ్‌లో ఎన్నికలు ఇండియా, పోలెండ్, కెనడా దేశాలతోకూడిన అంతర్జాతీయ అజమాయిషీ సంఘం పర్యవేక్షణలో (అంటే అమెరికన్ ఏలుబడి క్రింద కాకుండా) జరగాలని జెనీవా ఒడంబడిక నిర్దేశిస్తే, అమెరికన్ ప్రభుత్వం ఆ ఎన్నికలు ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో (అనాడు సమితిలో అమెరికా ప్రాబల్యం ఎక్కువగా వుండేది) జరగాలని పైన పేర్కొన్న ప్రకటనలో అమెరికన్‌ప్రభుత్వం పట్టుబట్టింది.

మనీలా సమావేశం

మూడవది; ఎనిమిది వారాల తరువాత అమెరికా మనీలాలో ఒక సమావేశం జరిపింది. ఈ సమావేశంలో ఆగ్నేయ ఆసియా కూటమి ఏర్పడి, 1954 సెప్టెంబరు 8న మనీలా ఒడంబడిక జరిగింది. ఈ ఒడంబడిక ననుసరించి వియత్నాం, కాంబోడియా, లావోస్ ప్రాంతాలు [illegible] ప్రాంతాలలో చేర్చబడ్డాయి, ఈ దేశాలు సైనికంగా తటస్థ దేశాలుగా వుండాలని జెనీవా ఒడంబడిక పెట్టిన షరతుకిది విరుద్ధం,

క్రమంగా అమెరికా తన యీ మూడు [illegible] బాగా ఉపయోగించుకున్నది.

గడచిన పన్నెండేళ్ళలో అమెరికా దక్షిణ వియత్నామ్‌ను ఆర్థికంగా, రాజకీయంగా, సైనికంగా తన అధీనంలోకి తీసుకుంది. వియత్నామ్ ప్రజలు యీ అమెరికన్ పెత్తనాన్ని ప్రతిఘటించడం ప్రారంభించగానే అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది.

రాజకీయ విభజనరేఖగా మార్చబడిన సైనిక విభజన రేఖ

వియత్నామ్‌లో ఎన్నికలు జరగాలని జెనీవా సమావేశం నిర్దేశించిన తరువాత రెండేళ్ళు ఉత్తర వియత్నామ్ మాత్రం ఎన్నికలకు సిద్ధంగా వున్నప్పటికి, అమెరికా సైగాన్‌లోని డీమ్ ముఠాద్వారా ఎన్నికలను భగ్నం చేయడానికి ప్రయత్నించింది, తత్ఫలితంగా వియత్నామ్‌లోని 17 వ అక్షాంశ రేఖను (ఇది తాత్కాలికమైన సైనిక విభజన రేఖ రాజకీయమైన సరిహద్దు రేఖ కాదని జెనీవా ఒడంబడిక స్పష్టం చేసినప్పటికి) సరిహద్దు రేఖగా మార్చివేయబడింది. ఈ రేఖకు దక్షిణప్రాంతం. ఉత్తర వియత్నామ్‌పై యుద్ధాన్ని సాగించడానికొక అమెరికన్ సైనిక స్థావరంగా మార్చివేయబడింది.

ఈ నాడు అమెరికా నాయకత్వాన నిర్మించబడిన మనీలా ఒడంబడికలో పేర్కొనబడినట్లుగా బెదిరింపులు ప్రారంభించింది. అమెరికాతోపాటు సియాటో సభ్యులైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు వియత్నామ్‌మీద సాగే యుద్ధంలో పాల్గొన్నాయి: ఫిలిప్పైన్స్ తన విమాన స్థావరాల్ని వియత్నామ్ మీద, లావోస్ తూర్పు ప్రాంతంమీద దాడి చేయడానికై అమెరికాకు అందుబాటులో ఉంచుతానని వాగ్దానం చేసింది.

జాన్ నెర్బ్

జూలైలో, అమెరికాహనోయ్ హైఫాంగ్‌లపై బాంబులు వేసిన తరువాత అమెరికన్ విదేశాంగమంత్రి, వియత్నామ్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సంప్రతింపులకు సిద్ధమైనట్లయితే తాను అవసరమైతే మర్నాడే జెనీవాకు వెళ్ళడానికి సిద్ధమేనని ప్రకటించారు. అయితే 1954 జెనీవా ఒడంబడికగూర్చి ఆయన ఒక్కమాటకూడా చెప్పలేదు. ఇది మరువవల్లకాదు. ఎందుకంటే ఏ కొత్త సమావేశమైనా 1954 జెనీవా సమావేశంతో రాజకీయంగానూ, సారాంశంలోనూ సంబంధం కలిగివుంటుంది. అలాంటప్పుడు విదేశ జోక్యం పనికిరాదనే సూత్రానికి అగ్రస్థానం యివ్వబడుతుంది.

ఇది వియత్నామ్‌లో సైనికంగా జోక్యం కలిగించుకుంటూ, యుద్ధాన్ని సాగిస్తున్న అమెరికన్ విధానానికి పూర్తిగా విరుద్ధం.

అంటే, 1954 జెనీవాలో జరిగిన సంప్రదింపులు అనాటి ఇండో-చైనా స్వాతంత్ర్య హక్కులపైనా, వలస యుద్ధాలను నిరాకరించటంపైనా ఆధారపడితే, యీనాడు అమెరికా, కొత్తగా జరగబోయే జెనీవా సమావేశం సైనిక జోక్యానికీ, ఆగ్నేయాసియాలో పెత్తనానికి అమెరికాకు హక్కు వున్నదని గుర్తించేటట్టు చేయవచ్చునని భావిస్తుంది. 1954 జెనీవా సమావేశం 1955 లో నాలుగు అగ్రరాజ్యాల ప్రభుత్వాధిపతుల జెనీవా సమావేశం జరగడానికి దోహదం చేసింది. ఈనాడు వియత్నామ్‌లో అమెరికా అనుసరిస్తున్న విధానం రాజ్యాలమధ్య అఖాతాన్ని పెద్దది చేస్తుంది.హనోయ్‌పై బాంబులు వేసే వరకూ వెళ్ళిన అమెరికన్ దర్పం వల్ల సామ్యవాద దేశాలు, తాము వియత్నామ్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌కు సహాయాన్ని ఎక్కువ చేస్తామని, అవసరమైతే వాలంటీర్లను పంపుతామని హెచ్చరించాయి.

ఇటీవల హనోయ్ ప్రభుత్వమూ, దక్షిణ వియత్నామ్ జాతీయ విముక్తి సంఘమూ చేసిన ప్రతి పాదనలను సామ్యవాద దేశాలు బలపరచటం. నిజానికి జెనీవా ఒడంబడికను బలపరచడమే అవుతుంది. అంటే వియత్నామ్ నుండి విదేశీ సేనల ఉపసంహరణ, విదేశీ స్థావరాల రద్దు - సీటో [illegible] అన్నమాట. దక్షిణ వియత్నామ్ ప్రతినిధిగా జాతీయ విముక్తి సంఘమును గుర్తించటం జెనీవా ఒడంబడికల వంటి ప్రాతాలపై ఆధార పడినదే. ఎందుకంటే జెనీవా ఒడంబడికలు వియత్నామ్ ప్రజా సైన్యాన్ని సంప్రదింపులు జరపటానికి అర్హమైన పక్షంగా గుర్తించాయి ఈ రెండు పక్షాలను గుర్తిస్తే వియత్నామ్ సమస్యను పరిష్కరించ డానికి వీలవుతుంది. కాని నేటి అమెరికన్ ప్రభుత్వం ఆటువంటి శాంతి ప్రతిపాదనలను దూరంగా వుంచుతున్నది.

క్రీడాకారులైన లక్షలాది సోవియట్ యువతీ యువకులు

మాస్కో, సెప్టెంబరు 25

ప్రపంచ క్రీడారంగంలో నేడు సోవియట్ క్రీడాకారులు ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నారు. ఒక్క 1965వ సంవత్సరంలోనే, సోవియట్ యూనియన్‌లోనూ ఇతర దేశాలలోనూ మొత్తం 1000 అంతర్జాతీయ క్రీడా పోటీలు జరిగాయి. వాటిఅన్నిటిలోనూ వేలకొలది సోవియట్ క్రీడాకారులు పాల్గొన్నారు క్రిందటి సంవత్సరం జరిగిన ఒలింపిక్ ఆటలలో 22 ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలలోనూ సోవియట్ ప్రతినిధులు 21 చాంపియన్ షిప్పులను గెల్చుకున్నారు. సోవియట్ హాకీ ఆటగాళ్ళు, మల్లయోధుల ప్రదర్శనలు చాలా విజయవంతం అయాయి. యూరపియన్ ఇండోర్ ఛాంపియన్ షిప్పు పోటీలలోనూ, బ్రిటను లో జరిగిన పోటీలలోనూ సోవియట్ క్రీడాకారులు విజయాలు పొందారు. ఈత పోటీలలోకూడా వారు చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించారు గత నాలుగు నెలలలోనూ సోవియట్ క్రీడాకారులు అనేక జాతీయ, యూరపియన్, ప్రపంచ రికార్డులను నెలకొల్పారు ప్రపంచ ఫుట్‌బాల్ కప్‌పోటీలలో నాల్గవ స్థానాన్ని సంపాదించారు.

సోవియట్ క్రీడాకారుల సంఖ్యను పెంచడానికి గత ఏడేళ్ళలో చాలా కృషి జరిగింది. ఈనాడు వారి సంఖ్య 5 కోట్లు వుంది. అదే కాలంలో 3 కోట్ల 20 లక్షల మంది యువతీయువకులు వివిధ క్రీడలలో రేటింగ్సుగా యోగ్యతా పత్రాలను పొందారు వారిలో 5 లక్షల 8 వేలమంది ప్రథమశ్రేణి రేటింగ్సుగా యోగ్యతా పత్రాలను పొందారు.

క్రిందటి సంవత్సరం 6 వేలమంది క్రీడా ప్రవీణులు తర్ఫీదు చేయబడ్డారు. సోవియట్ క్రీడా ప్రమాణాలు ఎంత అభివృద్ధి చెందాయో తెలుసుకోడానికి ఒక్క విషయం చెబితే చాలు నేడు సోవియట్ దేశంలో నెలకొల్పబడే జాతీయ రికార్డుల్లోనూ మూడింట ఒక వంతు ప్రపంచ రికార్డులు అయివున్నాయి. పది, పన్నెండేళ్ళ క్రితం ప్రతి పది జాతీయ రికార్డులలోనూ ఒక్కటి మాత్రమే ప్రపంచ రికార్డుగా వుండేది.

సోవియట్ క్రీడాకారులకు నేడు 90 దేశాల క్రీడాకారులతో స్నేహ సంబంధాలున్నాయి. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల క్రీడాకారులతో సంబంధాలు ఎక్కువ గట్టిగా వున్నాయి.

సోవియట్ యూనియన్‌లో అన్ని వయస్సులవారూ శరీర వ్యాయామంలోనూ క్రీడలలోనూ పాల్గొనే అవకాశాలున్నాయి. దేశంలో నేడు మొత్తం 25 వేల స్టేడియంలు, 20 వేల వ్యాయామ శాలలు, 150 ఈత కొలనులు వున్నాయి.

సోవియట్ యూనియన్‌లోని క్రీడా సంఘాలు ఒక పంచవర్ష ప్రణాళికను రూపొందించుకున్నాయి. దాని ప్రకారం వచ్చే అయిదేళ్ళలోనూ 15000 కొత్త స్టేడియములు, క్రీడా రంగస్థలాలు, 13000 వ్యాయామ శాలలు నిర్మించబడతాయి వాటిలో మాస్కోలో నిర్మింపబడే వాటిలో 40,000 మంది ప్రేక్షకులు, లెనిన్‌గ్రాడ్‌లో నిర్మింపబడేవాటిలో 25,000 మంది ప్రేక్షకులు కూర్చోడానికి ఏర్పాట్లు వుంటాయి. అనిగాక తాష్కెంట్‌లో ఒలింపిక్ క్రీడ తర్ఫీదుకు ఒక క్రీడారంగము, బహుశాయినీ కిస్లొవోద్స్కులలో పర్వత స్కేటింగు కేంద్రాలూ, కొలోమ్నా, స్వెర్‌డ్లోవ్‌స్కులలో స్పీడ్ స్కేటింగు కేంద్రాలూ, మాస్కోలో పడవలు నడిపే శిక్షణాకేంద్రమూ కూడ నెలకొల్పబడతాయి.

వీటన్నిటి మూలంగానూ 1970 నాటికి 6 కోట 50 లక్షల మంది క్రీడా సంస్థలలోకి, శరీర వ్యాయామ కార్యక్రమాలలోకి తీసుకోవాలనే నిర్ణయం అనుసరించబడుతుంది. 4 కోట్ల మంది క్రీడా స్పెటింగులు తయారవుతారు.

వచ్చే సంవత్సరం సోవియట్ యూనియన్ తన 50 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంలో 4 వ సోవియట్ క్రీడోత్సవాలు జరుపబడతాయి. ఈ చారిత్రక ఉత్సవాలను సముచిత రీతిని జరపడానికి కావలసిన సౌకర్యాలన్నీ వున్నాయి.

చెడుగుడుపోటీల్లో పాల్గొనేవారి అర్హత

నూజివీడు, సెప్టెంబరు 26

కృష్ణాజిల్లా నూజివీడుస్పోర్టింగ్‌క్లబ్ తరఫున శ్రీ పి. బాలకృష్ణ యిలా వ్రాస్తున్నారు.

ఈ నెల తొమ్మిదవ తేదీన క్రీడారంగములో ప్రకటింపబడిన ఆలిండియా జూనియర్స్, సీనియర్స్ చెడుగుడు టోర్నమెంట్స్ ప్రకటనకు జూనియర్సుకు ఎత్తు, తూకము, వయస్సు ఎంత వుండవలెనని పలువురు అనుమానము వెళ్ళబుచ్చుచు రోజూఅనేకములైన లేఖలు మా కార్యాలయమునకు వ్రాయుచున్నారు. అందరికీ సమాధానము యివ్వటం సాధ్యమయ్యేదికాదు కనుక పత్రికా ముఖమున యీ క్రింది ప్రకటన చేస్తున్నాను.

"జూనియర్సుకు వయస్సు పరిమితిలేదు. ఎత్తు, తూకము నిబంధన లేదు. నేషనల్ కబడీ షిప్సులో ఆయా రాష్ట్రాలకు ప్రాతినిధ్యము వహించినవారు సీనియర్స్. జూనియర్ రౌండ్సులో సీనియర్స్ పాల్గొనుటకు వీలులేదు. ఏ ఒక్క సీనియర్ పాల్గొన్నప్పటికీ ఆ టీమ్ సీనియర్ టీముగా పరిగణించబడును. జూనియర్ రౌండ్సులో పాల్గొన్నవారు సీనియర్ రౌండ్సులో పాల్గొనవచ్చును.

జూనియర్ రౌండ్సు అక్టోబరు 15 నుండి ప్రారంభము అగును. సీనియర్ టీమ్సు 19 సాయంత్రములోపల రావలెను వారికి 20 న సెలక్షన్ మ్యాచీలు కలవు. 21 నుండి సీనియర్స్ లీగ్ అప్ మ్యాచీలుజరుపబడును. అక్టోబరు 25 సాయంత్రము ఫైనల్సు ఆడించబడును"

ఆనాటి [illegible] ముఖ్య అతిథులు సినీనటులైన రాజబాబు, హరినాథ్‌లు. సీనియర్సులో [illegible] విజయవాడ వారిచే రు. 250/ లు విలువగల వెండి కప్పులు, యిద్దరు రాజావారి ఎవర్‌రోలింగ్ ట్రాఫీ, ద్వితీయులు దామెర కోటేశ్వరయ్య, మానికొండ వారిచే రు. 190/- లు విలువగల వెండి కప్పులు, జూనియర్సులో విజేతలకు పి. మన్మథరావు ప్రజెర్స్‌చే రు. 125/ లు విలువగల వెండి కప్పులు బహూకరించబడును.



లేఖలు

నేటి ధరవరల దృష్ట్యా పెంచక తప్పని హాస్టల్ విద్యార్థుల భోజనం గ్రాంటు

మహాశయా,

భద్రాచలం కోయ హాస్టలులో ప్రస్తుతము 31 మంది విద్యార్థులు చేరియున్నారు. వీరికి పాత జి. ఓ. ప్రకారము ఒకొక్కరికి నెలకు 15రూపాయల చొప్పున యిస్తున్నారు. ఈ కరువు రోజులలో యిది ఎటూ చాలక చాల ఇబ్బందులుపడుచున్నారు. మార్కెట్టులో ధరలు చుక్కలంటుచున్నవి. బియ్యం కిలో 92 పై. మిర్చి వీసె రూ. 10 లు. మంచినూనె వీసె రు. 8 లు అలాగే పప్పు ధాన్యాలు, కూరలు రేట్లుకూడ విపరీతముగా పెరిగినవి. ఈ పై రేట్లలో విద్యార్థులను నెల 1కి 15 రూపాయలతో బ్రతికించాలంటే చాలకష్టము. పాత జి. ఓ. ఇప్పటికి 10 సం. క్రిందటిది యిప్పటికి అదే జి. ఓ. అమలు జరుపుట అన్యాయము. ఏజన్సీలోని ప్రభుత్వ హాస్టల్సులో యివే అమలు జరుపుచున్నారు మరియు క్రొత్తగా పెట్టిన గొందివిపేట బూర్గంపాడు జిల్లా పరిషత్తు హాస్టలులో విద్యార్థి ఒకరికి నెలకు 25-00లు యిచ్చుచున్నారు. బ్రతకలేక దిక్కులేని నిరుపేదలు తమ జీవితాలను సాగించుచు చదువలేక హాస్టల్లో చేరుచున్నారు.

ఈ స్థితిలో తిండికి కూరలకు ఎటూ చాలక అవస్థలు పడి చదవాలంటే ఎలా సాధ్యమవుతుందో అర్థముకాదు.ప్రభుత్వానికి రేట్ల విషయం తెలియదా? లేక తెలిసి ఈ విధముగాచేస్తున్నారాఅనిఅనుమానించ వలసి వస్తున్నది. విద్యార్థులయందు యింత నిర్లక్ష్య భావం ఎందుకో తెలియకున్నది. కావున ప్రభుత్వము నే తెలుపుచున్న పై సమాచారమును సానుభూతితో పరిశీలించి భద్రాచలం ఏజన్సీలోని ప్రభుత్వ హాస్టల్సు వెంకటాపురం, దుమ్ముగూడెం, భద్రాచలం, కూనవరం గ్రామాలలోని హాస్టలు విద్యార్థులందరికి రేటు పెంచాలని నెల 1కి రూ.25-00లు వుండాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఏలూరి శ్రీనివాసరావు,
కార్యదర్శి పట్టణ యువజన సంఘం
భద్రాచలం.

యేరువారి పల్లెకు బియ్యం ఇబ్బంది

మహాశయా!

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా యేరువారి పల్లెలో కార్మికులు పేదరైతులు తినుటకు తిండిగింజలు దొరకక చాలా బాధపడుచున్నారు. యిట్టి సందర్భమున యేరువారి పల్లెకు ప్రభుత్వంవారు చౌకడిపోనుఇచ్చారు, ఆ డిపో మేనేజరు పద్మనాభుని సుబ్బయ్య డిపోకు 3 మూడు టన్నుల బియ్యము సరఫరా చేశారు. వాటిలో సగము బియ్యము మనుషులు, తినిన ఆరోగ్యము చెడిపోవును. ఎనికిరాని బియ్యము తేది 17-9-66 తారీకున కిలో 1కి 0-93 పైసలు చొప్పున అమ్మినారు తేది 19-9-66 తారీకున కిలో 1కి 0-86 పైసలు చొప్పున అమ్మినారు, మిగతా సగము మంచి బియ్యము రాత్రి 11-30 గంటల ప్రాంతమున కిలో 1కి 0-95 పైసలు చొప్పున బ్లాకులో అమ్మినారు. ప్రభుత్వమువారు యేరువారిపల్లె డిపోలోని బియ్యమును సక్రమమైనధరకు సక్రమముగా అమ్మునట్లు చర్యతీసుకోవలయునని కోరుచున్నాను.

ఇట్లు,
కెల్లంపల్లి మస్తాన్ సాహెబ్,
గ్రామ యువజనసంఘ కార్యదర్శి
యేరువారిపల్లె.

వెనకబడిన తరగతులవారు స్కాలర్‌షిప్‌లు దాఖలు చేసే గడువు పొడిగించాలి

మహాశయా,

స్కాలర్‌షిప్పు ఫారాలు సరిగా సప్లయి లేనందున, ఫారాలు మార్పు చేయటంవల్ల విద్యార్థులు యిబ్బందులకు లోనవుచున్న విషయం తెలియజేసి, సోషల్ వెల్‌ఫేర్ డైరెక్టరుని గడువు పెంచవలసినదిగా కోరియున్నాను.

కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పులు, షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు తెగలు దాఖలు చేసుకొనే దరఖాస్తుల గడువు పెంచడానికి డైరెక్టరు ఆమోదించలేదు

కాని వెనుకబడిన కులాలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, క్రైస్తవులు దాఖలు చేసుకునే స్టేట్ సోషల్ వెల్‌ఫేర్ స్కాలర్ షిప్పు ఫారం నెంబరు 2 దాఖలు చేయడానికి గడువు పొడిగించడానికి ఆమోదించుచూ. 1966 అక్టోబరు 15వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు సోషల్ వెల్‌ఫేర్ డైరెక్టరు నుండి ఉత్తర్వులు వచ్చినవి ఈ విషయం పై తరగతుల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు గమనించ ప్రార్థన.

ఇట్లు,
మైనేని లక్ష్మణస్వామి, ఎం.ఎల్.ఏ.
కంకిపాడు.

భూకంపాలను ముందుగా తెలియజేసేయంత్ర పరికరం

తాష్కెంట్, సెప్టెంబరు 19

తాష్కెంట్‌భూకంపాల ప్రసరణయొక్క నమూనాను ఉజ్బెక్ భూకంపన శాస్త్రజ్ఞులు తయారు చేశారు. ఈ యంత్ర పరికరంలో విద్యుచ్ఛక్తిని ప్రసరింపజేస్తే భూకంపాలు యెప్పుడు వస్తాయో తెలియజేయబడుతుంది. యంత్రపరికరం యెలా పని చేస్తుందో యిప్పుడు పరిశీలింపబడుతున్నది. విజ్ఞానశాస్త్రవేత్తలు యీ యంత్ర పరికరంపైన పెద్ద ఆశలు పెట్టుకున్నారు. (టాస్)

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, సెప్టెంబరు 27

విజయవాడ రీజినల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు 26 వ తేదీ నాడు అందజేసిన వుత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం			
		75 కి.	100 కి.
నంబర్లు :	విజయవాడ రు.	35-25	47-00
,,	కాకినాడ	35-25	47-00
,,	చిత్తూరు	35-25	47-00
అక్కుళ్ళు:	విజయవాడ	29-25	39-00
,,	తాడేపల్లిగూడెం	29-25	39-00
,,	కాకినాడ	29-25	39-00
,,	ఆముదాల వలస	—	—
సన్న కృష్ణకాటుకలు :			
	తాడేపల్లిగూడెం	32-25	43-00
సన్నాలు :	ఆముదాలవలస	—	—
మొలకొలుకులు ·	నెల్లూరు	35-25	47-00
మిల్లు బియ్యం			100 కి
నంబర్లు :	విజయవాడ		76-02
,,	కాకినాడ		76-02
అక్కుళ్ళు :	విజయవాడ		63-45
,,	తాడేపల్లి గూడెం		63-45
,,	కాకినాడ		63-45
,,	ఆముదాల వలస		—
సన్న కృష్ణకాటుకలు :			
,,	తాడేపల్లి గూడెం :		69-73
నంబర్లు :	చిత్తూరు		76-02
సన్నాలు :	ఆముదాలవలస		—
మొలకొలుకులు :	నెల్లూరు		76-03
వేరుశనగ			
కాయలు	విజయవాడ		130-43
,,	నంద్యాల		182-50
,,	ఆదోని		150-00
,,	విజయనగరం		260-00
పప్పు	విజయవాడ		200-00
,,	నంద్యాల		245-80
,,	ఆదోని		[illegible]
,,	విజయనగరం		228-66
నూనె	విజయవాడ		410-50
,,	నంద్యాల		470-00
,,	ఆదోని		405-00
,,	విజయనగరం		433-33
అపరాలు			
			పాతవి కొత్తవి
కందులు :	విజయవాడ		78-00
,,	గుంటూరు		82-00
,,	ఆముదాలవలస		100-00
మినుములు :	విజయవాడ		115-00
,,	గుంటూరు		115-00
,,	ఆముదాలవలస		104-00
,,	విశాఖపట్నం		110-00
పెసలు	విజయవాడ		101-00
,,	గుంటూరు		100-00
,,	ఆముదాలవలస		93-00
,,	విశాఖపట్నం		103-00
శనగలు :	విజయవాడ		140-00
జొన్నలు			
అనంతపురం	తెల్లవి		61-21
నంద్యాల	పచ్చవి		50-11
బెల్లం			
హిందూపురం :	మొదటిరకం		116-00
,,	మూడవరకం		97-00
చిత్తూరు	మొదటి రకం		94-00
	మూడవరకం		70-00
అనకాపల్లి	మొదటిరకం		90-20
	మూడవరకం		83-60
జీడిపప్పు			
వేటపాలెం	అమెరికన్ రకం		1251-54
,,	దేశవాళీ		1072-72
,,	బద్దలు		845-45
,,	ముక్కలు		831-82
మిర్చి			
జి. 2. ఒకటవ రకం	గుంటూరు		590-00
జి. రెండు రకం	,,		580-00
జి. వడి రకం 2. వర్క			500-00
నెయ్యి			
		పల్నాడు	దేశవాళీ
గుంటూరులో		760-00	770-00
కొబ్బరికాయలు			
(వెయ్యింటికి ధరలు)		కొత్తవి :	పాతవి
విజయవాడ :		340-00	375-00
రాజమండ్రి		320-00	375-00
పాలకొల్లు ·		290-00	340-00
పసుపు			
దుగ్గిరాలలో ·	కొమ్ములు		103-25
,,	[illegible]		116-50
,,	దుంపలు		108-00
కడపలో :	కొమ్ములు		110-0[illegible]
,,	దుంపలు		95-[illegible]

కలకత్తాలో 500 మంది ఉపాధ్యాయుల నిర్బంధం

శాసనసభ రాజ్ భవన్ ముందు సత్యాగ్రహం చేసినందుకు : ఆందోళనలో నూతనఘట్టం

కలకత్తా, సెప్టెంబరు 26

అఖిల భారత సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు, బెంగాల్ శాసనసభ మండలి సభ్యుడు అయిన శ్రీ సత్య ప్రియ రాయ్ నాయకత్వాన, 5 వందల మందికి పైగా ఉపాధ్యాయులు ఈరోజు రాష్ట్ర శాసనసభా భవనం ప్రాంతంలో సత్యాగ్రహం చేసి అరెస్టయ్యారు.

అరెస్టయిన వారిలో నలభై మగ్గురు మహిళలు గూడా వున్నారు.

వారు శాసనసభా భవనం ప్రాంతంలో అమల్లోవున్న 144 వ సెక్షన్ నిబంధనలను ఉల్లంఘించి, స్వచ్ఛందంగా అరెస్టయినారు.

రాజ్ భవన్ ప్రాంతంలో గూడా రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘానికి చెందిన మరో 34 మంది యిదేవిధంగా అరెస్టయినారు.

ఈ వుపాధ్యాయులంతరూ సెప్టెంబరు 10వ తేదీనుండి పాఠశాలలకు హాజరు కావడం లేదు. 13 వ తేదీనుండి రాజ్ భవన్ ప్రాంతంలో బైఠాయింపు జరుపుతున్నారు.

ఈరోజు సుమారు 8 వేల మంది ఉపాధ్యాయులు తమ కోర్కెలు పొందుపరచిన ఒక పెద్దమహజరుతో గవర్నర్ భవనం ముందుకు వూరేగింపుగా వచ్చారు.

వేతనాల పెంపువల, పని పరిస్థితుల మెరుగుదలకోసం యింతకాలంగా తాము శాంతియుతంగా జరుపుతూ వచ్చిన ఆందోళనను ప్రభుత్వం పెడచెవినిపెట్టినందున, విధిలేక తాము కార్యాచరణకు దిగవలసి వచ్చింది అని అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శిని శ్రీమతి అనిలాదేవి నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ప్రభుత్వం మా న్యాయమైన కనీస కోర్కెలు సైతం తీర్చడానికి ధనాభావం సాకు చూపుతున్నది అని ఆమె యీ ప్రకటనలో చెప్పారు.

సెప్టెంబరు ఘర్షణలో పాకిస్తాన్ జలాంతర్గామి నష్టం

న్యూఢిల్లీ సెప్టెంబరు 26

గత సెప్టెంబరులో జరిగిన భారత్-పాక్ సంఘర్షణ సందర్భంలో పాకిస్తాన్ కు చెందిన ఒక జలాంతర్గామికి బాగానష్టం జరిగింది.

భారత నౌకాదళానికి చెందిన టార్పిడో జరిపిన కాల్పుల ఫలితంగా దీనియింజన్ దెబ్బతిన్నది. దీనిని అమెరికా పాకిస్తాన్ కు యిచ్చింది.

దెబ్బతిన్న తర్వాత సబ్ మెరైన్ ను, చోదకుడు అతి కష్టంమీద కరాచీ రేవుకు చేర్చారు. యిప్పుడు దానిని మరమ్మతుకోసం విదేశాలకు పంపించారు.

అంచనాలకు, యథార్థ ఉత్పత్తికి పొంతనలేని స్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

దేశంలోని ఆహార ఉత్పత్తుల గురించి, కేంద్ర ఆహారశాఖ తయారుచేసే అంచనాలకు యదార్థంగా జరిగే ఉత్పత్తికి పొంతన వుండటం లేదని అంతర్జాతీయ ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

ఒక్కొక్కసారి అంచనాలకు యథార్థ ఉత్పత్తికి మధ్యతేడా 30 శాతం వరకు వుంటున్నదని, ఇంత తేడా మరే దేశంలోనూ రావటం లేదని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ ఆహారసంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. ఆర్. సేన్ ప్రస్తుతం ఢిల్లీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు.

ఉత్పత్తి అంచనాలు సరిగా తయారుచేయటానికి అవసరమయిన చర్యలు తీసుకోవాలని ఆయన భారత ప్రభుత్వానికి సూచించారు.

ఆంధ్రలో ఉత్పత్తిని అధికం చేయటానికి మంచి అవకాశాలు

ఎక్కువ దిగుబడినిచ్చే మేలురకం విత్తనాల వాడకంద్వారా ఈ ఖరీఫ్ సీజన్లో ఆంధ్రప్రదేశ్ లో 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అదనంగా పండించటానికి అవకాశం వున్నదని నేడు ఆహారమంత్రిత్వశాఖ పరిశోధకబృందం తెలిపింది.

ఎక్కువ రాబడినిచ్చే వంగడాల వాడకం వల్ల మంచి ఫలితం వుంటున్నదని ఈ బృందంనాయకుడు శ్రీ [illegible] రాయుడు అన్నారు.

విత్తనాలతోపాటు ఎరువులు వగైరా ఇతర అవసరాల విషయంలో రాష్ట్రాలు స్వయం సమృద్ధిని సాధించాలని ఆయన చెప్పారు.

హైదరాబాద్, సెప్టెంబరు 26

అధికాహారోత్పత్తికి ఇతోధిక ఆర్థిక సాయం యివ్వాలని కోరటానికి ఒక ప్రతినిధి వర్గం సెప్టెంబర్ లో ఢిల్లీ వెళుతుందని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. తిమ్మారెడ్డి ఈరోజు ప్రకటించారు.

ప్రతినిధివర్గం రాష్ట్రపతిని, ప్రధానిని, ఆహారమంత్రిని ఇరిగేషన్ మంత్రిని కలుసుకుంటుందన్నారు.

వియత్నాం సమస్యపట్ల ఆందోళన

నెవిన్ - సాటో సంయుక్త ప్రకటన

టోక్యో, సెప్టెంబరు 26

బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్, జపాన్ ప్రధాని ఇసాకొసాటో నేడిక్కడ విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో వియత్నాం పరిస్థితిపట్ల తమ ఆందోళన వ్యక్తంచేశారు.

ఆ సంఘర్షణతో సంబంధమున్నవారంతా ఆ సమస్యకు న్యాయమైన పరిష్కారం సాధించేటందుకూ, సుస్థిర శాంతి సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయగలరనే ఆశాభావాన్ని వారు తమ ప్రకటనలో వ్యక్తం చేశారు.

జనరల్ నెవిన్ జపాన్ లో ఒక వారం రోజులు గడిపారు. ఆయన ఈరోజే ఇక్కడ నుండి విమానంలో బాంకాక్ కు బయలు దేరారు, నాలుగురోజులపాటు ఆయన థాయ్ లాండ్ లో పర్యటించి, తరువాత స్వదేశం తిరిగి వెళ్తారు.

రు. 35 లక్షలు చేసే దొంగ బంగారం ప్రభుత్వ స్వాధీనం

న్యూఢిల్లీ సెప్టెంబరు 26

రాజస్థాన్ కు చెందిన మగన్ లాల్ గుదావత్ యింటిపై దాడిచేసి గత సంవత్సరం జూలై-ఆగస్టు మాసాల్లో పట్టుకున్న రు. 35 లక్షల విలువగల దొంగ బంగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని ఢిల్లీ ఎక్సైజ్ కలెక్టరు శ్రీ ఆర్. ప్రసాద్ పత్రికల వారికి చెప్పారు.

బంగారం కంట్రోల్ ఉత్తర్వుల్ని ఉల్లంఘించినందుకు గుదావత్ కు 25 లక్షల రూపాయిల పెనాల్టీ కూడా ప్రభుత్వం విధించింది.

చోటీ సాద్రి పట్టణంలోని అయిదంతస్తుల నివాసభవనంపై సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగులు దాడిచేసి గత జూలై - ఆగస్టునెలల్లో 70లక్షల రూపాయల విలువగల బంగారం, వజ్రాలు, వెండి, పట్టుకున్న సంగతి విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఈ భవనాన్ని మొత్తం 23 రోజులు సోదా చేయగా గోడల్లో, భూమి క్రింద ఏర్పాటుచేసిన బీరువాల్లోనూ ఈ బంగారం పట్టుబడింది.

ఎక్సైజ్ ఉద్యోగులు దాడి అయిపోయి వెళ్ళిన తర్వాత ఇదే యింటిలో దాచిన మరి కొంత బంగారాన్ని, వెండిని గుదావత్ కుమారుడైన గుణవంత్ లాల్ తీసుకు వెళ్ళారు.

గుణవంత్ లాల్ ఈ యింటిలో దాచిన 177 కిలోల బంగారంలో 57 కిలోల బంగారం మాత్రమే పోలీసులకు చిక్కింది.

ఎన్నికల సంఘానికి పోటీ తథ్యమని శ్రీ సంజీవయ్య

గెలుపు తమదేనని రఘురామయ్య ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 26

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం 11 వ స్థానం భర్తీ విషయంలో రాష్ట్రకాంగ్రెస్ లోని ఇరువర్గాల మధ్య రాజీ అసంభవమని, కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ పత్రికలవారితో అన్నారు.

రాజీకోసం ఎర్నాకుళంలో చేసిన ప్రయత్నం విఫలమయిందని ఆయన అన్నారు.

సంజీవరెడ్డి, రఘురామయ్య తాను రాజీకి సంసిద్ధమని, కామరాజ్ సూచించిన అభ్యర్థి నియామకానికి అంగీకరిస్తామని పదే పదే చెబుతూనేవున్నా, రాజీ కుదరలేదని అన్నారు.

ఎర్నాకుళం నుండి ఈ రోజు మధ్యాహ్నం శ్రీ సంజీవయ్య హైదరాబాద్ వచ్చారు.

ఎన్నికలసంఘం 11వ స్థానానికి ఎన్నిక జరిగే రోజయిన 29వ తేదీ వరకు హైదరాబాద్ లోనే వుంటానని ఆయన అన్నారు.

సంజీవయ్యతోపాటు పత్రికాగోష్ఠికి హాజరయిన కె. రఘురామయ్య మాట్లాడుతూ తమ వెనుక 180 మంది పి. సి. సి. సభ్యులున్నారనీ, తాము గెలవడం ఖాయంఅన్నారు.

విట్లీ కౌన్సిల్ పథకం

అక్టోబరు 26 న ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

కేంద్ర వుద్యోగులకూ, ప్రభుత్వానికి మధ్య ఉత్పన్నమయ్యే సమస్యలగురించి సంప్రతింపుల కోసమూ, నిర్బంధ మధ్యవర్తిత్వం కోసమూ వుద్దేశించిన విట్లీకౌన్సిల్ పథకం అక్టోబర్ 26 వ తేదీనుండి అమల్లోకి వస్తున్నది

అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్, రక్షణశాఖ ఉద్యోగుల ఫెడరేషన్ రెండు మినహా, కేంద్ర ఉద్యోగుల సంఘాలన్నీ యీ కొత్త యంత్రాంగం యేర్పాటుకు సమ్మతించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలవారు చెబుతున్నారు.

అక్టోబర్ 26 వ తేదీన ఈ పథకానికి కేంద్ర హోం మంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

కేంద్ర, రాష్ట్ర, ప్రాంతీయ వివిధ స్థాయిలలో యేర్పాటయ్యే యీ కౌన్సిళ్లలో ఆయా ప్రభుత్వ శాఖల ప్రతినిధులూ, వుద్యోగుల ప్రతినిధులూ వుంటారు.

ఈ కౌన్సిళ్ళు చేసే నిర్ణయాలకు ప్రభుత్వం బద్ధురాలవుతుంది. అభిప్రాయభేదం యేర్పడినప్పుడు ఆయా సమస్యలను నిర్బంధ మధ్యవర్తి తీర్పుకు నివేదిస్తారు. మధ్యవర్తి తీర్పు వచ్చేలోగా పనివారు సమ్మె చేయడానికి వీలుండదు.

సోవియట్ నుండి భారత సర్వసేనాని స్వదేశ ప్రయాణం

మాస్కో, సెప్టెంబరు 26

సోవియట్ యూనియన్ లో పర్యటించి, భారత సర్వసేనాని, పి. పి. కుమారమంగళం నేడు స్వదేశానికి బయలుదేరారు.

దేశాన్ని ఏకాకినిచేసే సాంస్కృతిక విప్లవం

చైనా "సాంస్కృతికవిప్లవం"పై ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 26

సాంస్కృతిక విప్లవం పేరిట చైనాలో సాగుతున్న ఉద్యమం వల్ల, ఆ దేశం మరింత ఏకాకి అవుతుందనీ, జాతీయాభివృద్ధికి తీవ్రమైన దెబ్బతగులుతుందని, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ఈ రోజు స్పష్టం చేసింది

'శ్రామిక సాంస్కృతిక మహా విప్లవం' పేరిట చైనాలో జరుగుతున్న దానికి నిజమైన సోషలిస్టు సాంస్కృతిక విప్లవానికి ఎటువంటి పొంతనలేదని ప్రావ్దా పేర్కొన్నది.

రౌడీలు మేధావుల్ని వట్టుక గేలిచేయటం, గ్రంథాలను తగలబెట్టటం, చైనా ప్రజల ఆత్మికవిలువల్ని నాశనం చేయటం - సాంస్కృతిక విప్లవం ఎలా అవుతుంది ? అని ఆ పత్రిక ప్రశ్నించింది.

అంతర్జాతీయ ప్రాముఖ్యతగల రచయితల గ్రంథాలను, గేయాలను నాశనంచేస్తూ, ప్రాచీన సాంస్కృతిక స్వరూపాలను ధ్వంసం చేస్తున్న రెడ్ గార్డుల చర్యలను ప్రావ్దా ఖండించింది.

"పురాతన సంస్కృతిని తిరస్కరించటం సాంస్కృతిక విప్లవం కానేరదు. వస్తున్న వ్యవస్థతో పరిశీలించి, ఉపయోగపడేవాటిని వినియోగించుకోవటం" నిజమైన విప్లవం అవుతుందని ప్రావ్దా పేర్కొన్నది.

చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిపై రెడ్ గార్డుల ధ్వజం

బెల్గ్రేడ్, సెప్టెంబరు 26

రెడ్ గార్డులు చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి టెంగ్-సియావో - పింగ్ పై పరోక్షంగా విమర్శలు ప్రారంభించారు.

ఈ సమాచారాన్ని తన పెకింగ్ విలేకరి పంపిన వార్త ఆధారంగా యుగోస్లావియా వార్తా సంస్థ 'టాన్ జుగ్' నేడు వెల్లడించింది.

టీన్ స్టిన్ ల పత్రికలో అభివృద్ధి నిరోధక పెట్టుబడిదారీ వర్గాలు స్వైరవిహారం జేస్తున్నవని టెంగ్ సియావోపింగ్ కు 20 మాసాల క్రితమే హెచ్చరిక చేయడం జరిగింది అని రెడ్ గార్డులు యిటీవల ఆ నగరంలో కరపత్రాలు పంచినట్లు టాన్ జుగ్ విలేకరి తెలియ చేశారు.

"టెంగ్ సియావోపింగ్ ఆ హెచ్చరికను లక్ష్యపెట్టలేదనీ ఆ దుష్టశక్తులే యీ నాటికీ సాంస్కృతిక విప్లవ పురోగతికి అడ్డంకులుగా వున్నవని రెడ్ గార్డులు విమర్శ చేస్తున్నారు.

రెడ్ గార్డుల యీ ప్రకటనను పార్టీప్రధాన కార్యదర్శిపై పరోక్ష విమర్శగానే యిక్కడి పరిశీలకులు పరిగణిస్తున్నారు ఈ సాంస్కృతిక విప్లవం పరిధిలో చైనా రాజకీయ కళారంగాలన్నింటిపైనా, కేంద్ర కమిటీలోని ఒక వుపసంఘమూ సైనిక వ్యవహారాలను చూచే కమిషనూ అజమాయిషీ చేస్తున్నవి. ఈ సైనిక కమిషన్ కు రక్షణశాఖమంత్రి మార్షల్ లిన్ పియావో అధ్యక్షుడు.

వియత్నాం బూటకపు రాజ్యాంగసభ సమావేశం

సైగాన్, సెప్టెంబరు 27

అమెరికా సైనికుల రక్షణక్రింద సెప్టెంబరు 11 వ తేదీన జరిగిన ఎన్నికలలో ఎన్నికైన దక్షిణ వియత్నాం బూటకపు రాజ్యాంగ నిర్ణయసభ తొలిసమావేశం నేడు జరిగింది.

సభలో జనరల్ గుయెన్ థియు, ప్రధాని కావోకీలు ప్రసంగించారు. సభలో 117 మంది సభ్యులున్నారు.

ఐక్యపోరాటంద్వారా ప్రభుత్వాన్ని గద్దె దించటం అవసరం

అఖిలపక్ష సదస్సు సందర్భంలో హైద్రాబాద్ లో జరిగిన సభలో వివిధపక్షాల నాయకుల ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 26

కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి నిరోధక ప్రజావ్యతిరేక విధానాల్ని ఓడించి, సాధారణ ప్రజల జీవితాన్ని మెరుగుపరచేటందుకు, ప్రజలు ఐక్యపోరాటాలద్వారా ప్రభుత్వాన్ని ఓడించాలి అని నేడిక్కడ ముగిసిన అఖిలపక్ష సదస్సు సందర్భంలో యేర్పాటైన బహిరంగసభలో ప్రసంగించినపలువురువక్తలుచెప్పారు.

సభకు ఇండిపెండెంటు శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ పంచాయత్ ల నాయకత్వాన కార్మికులు ఊరేగింపులతో సభాస్థలికి వచ్చారు.

ఈ సభలో ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సీలం రాజశేఖర రెడ్డి ప్రసంగిస్తూ, భూస్వాములను, గుత్త పెట్టుబడి దారులను స్వేచ్ఛగా వదలివేసి, సామాన్య ప్రజానీకంపై బరువులను పెంచుతూ అభివృద్ధి నిరోధక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య ప్రజా ఉద్యమాన్ని నడపడానికి వివిధప్రతిపక్షపార్టీలు, ప్రజా సంఘాలు ఒకే వేదికలో ప్రవేశించినందు వలన రాష్ట్ర వ్యాపితంగా వున్న కష్టజీవులకు

(మిగతా 2 వ పేజీలో)

సదస్సులో నాయకుల ప్రసంగాలు

నిన్న జరిగినసదస్సులో మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల దుర్భర పరిస్థితులను గురించి ప్రభుత్వానికి నిరసన వినిపింప జేయడానికి వివిధ ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఒక వేదికపైకి రావడం యిది ప్రథమపర్యాయమని తెలిపారు.

కొన్ని తక్షణ జాతీయ కోర్కెలను సత్వరమే గుర్తించాలని, ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించిన కోర్కెలను గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేయడానికి మొదటిసారిగా వివిధ రాజకీయ పార్టీలు సమావేశ మయ్యాయని అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశం ప్రస్తుతం రాజకీయ, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని శ్రీ నాగిరెడ్డి తెలిపారు.

కుటుంబ నియంత్రణ పథకానికి చతుర్థ పంచవర్ష ప్రణాళికలో రు. 250 కోట్లు మొత్తాన్ని కేటాయించడాన్నిబట్టి చూస్తే ప్రభుత్వ దివాళాకోరు విధానాలు బోధపడుతున్నాయని ఆయన అన్నారు.

దేశంలోని వనరులు హరించుకుపోతున్నా యనే పురాతన ఆర్థిక శాస్త్రవేత్తలయిన దాదాభాయి నౌరోజీ, ఆర్. సి. దత్తుల వాదనను అనుసరించడమే నేటి పరిస్థితికి కారణమని ఆయన చెప్పారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ సోమయ్య మాట్లాడుతూ, ధరలను స్థిరీకరించకుండా కరువు భత్యాన్ని పెంచినంత మాత్రాన ప్రజల దుర్భర పరిస్థితులు పరిష్కారం కాబోవని ఉద్ఘాటించారు.

గుంటూరులో భోజన ధరలను తగ్గించటానికి విద్యార్థులు ఉద్యమాన్ని సాగించేంత వరకు కాంగ్రెసు ప్రభుత్వానికి న్యాయమైన అనేక విజ్ఞప్తులు చేసినా వినిపించుకోలేదని, హోటలు యజమానులు ధరలను తగ్గించడానికి ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు.

సక్రమమైన విజ్ఞప్తులు ఎన్ని చేసినా ప్రభుత్వం వినిపించుకొనే స్థితిలోలేదని, ప్రజా వత్తిడికి మాత్రమే ప్రభుత్వం లొంగుతుందని అనుభవం బోధిస్తున్నదని ఆయన తెలిపారు.

శ్రీ [illegible] ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, ఆంధ్రబంద్ ను విజయవంతం చేయటానికి సకల ప్రయత్నాలు చేయాలని తెలుపుతూ, ఈ తీర్మానాన్ని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా కోరారు.

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగం

నేడు భారత దేశమున్న అంధకార పరిస్థితిలో ఆశాజనకమైన విషయం, ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యత రావటమని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సీలం రాజశేఖరరెడ్డి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రజా పోరాటాల ఆయుధాగారంలో 'బంద్' ఒక నూతన ఆయుధమని, గత రెండు సంవత్సరాల కాలంలో బంద్ కార్యక్రమం విజృంభించిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బంద్ అవసరాన్ని నొక్కి చెప్పాల్సిన అవసరం లేదని, రాజకీయ చైతన్యం వున్న అనేక రాష్ట్రాలలో యిప్పటికే బంద్ లు సఫలమాయని, బెంగాల్, బొంబాయి, బీహారు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, అస్సాం బంద్ లను గురించి వివరించారు.

ఫ్యాక్టరీలలోని కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యంగా సెప్టెంబరు చివరి వారంలో ఒక రోజు నిరసన సమ్మె చేయడానికి సిద్ధపడుతున్నారని ఆయన అన్నారు.

తమ దుర్భర పరిస్థితులకు వ్యతిరేకంగా తమ కోర్కెలకొరకు ఆందోళనను, పోరాటాన్ని సాగించడానికి ప్రజలు సంసిద్ధంగా వున్నారని, అందువలన ప్రజా వాంఛను క్రమమైన పద్ధతిలో రూపొందించడానికి అనువైన వాతావరణ మున్నదని ఆయన పేర్కొన్నారు.

బంద్ ను విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా కృషి చేయాలని అన్నారు.

బంద్ ఉద్యమం ఆంధ్రప్రజల రాజకీయ పోరాట పార్టీగా రూపొందాలని, బంద్ ఉద్యమం అన్ని రాష్ట్రాలకు విస్తరించేటట్లయితే సమీప భవిష్యత్తులో భారత్ బంద్ జరిగే అవకాశం వస్తుందని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ బంద్ లోని ప్రముఖ లక్షణం యేమిటంటే, ప్రజల దుర్భర పరిస్థితులకు దారితీసిన ప్రభుత్వ వైఫల్యాలను తెల్పడం మాత్రమేగాక, ప్రజల జీవన పరిస్థితులు మెరుగవడానికి ప్రత్యామ్నాయ విధానాలను చూపుతున్నదని, ప్రత్యామ్నాయ కార్యక్రమం లేకుండా ప్రభుత్వాన్ని విమర్శించడం మాత్రమే ప్రతిపక్షపార్టీల పని అని తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెసు ప్రచారములకు యిది సమాధానమని తెలిపారు.

శ్రీ దేవులపల్లి ప్రసంగం

మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ రాజకీయ ఎత్తుగడలద్వారా ప్రజలను అణచడంలో ప్రభుత్వం విఫలమయినప్పటికీ అధివాదిక నిర్బంధ విధానాన్ని ప్రభుత్వం ప్రయోగిస్తున్నదని విమర్శించారు.

వేలాది ప్రజలను ప్రభుత్వం అధిక సంఖ్యలో అరెస్టుచేసినప్పటికీ ప్రజాపోరాటాలను ఆపలేక పోయిందని పైగా బంద్ ఉద్యమాలు విజయవంత మయ్యాయని అన్నారు.

ఆంధ్ర మిగులు రాష్ట్రమని, కనుక తమకు ఆహార సమస్య లేదని మనం దీర్ఘకాలికంగా ఒక భావంతో వున్నామని, అయితే ఆహార పరిస్థితి తీవ్రంగా పరిణమించిన రాయలసీమ జిల్లాలతోపాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో గత రెండు సంవత్సరాలలోనూ తీవ్ర కొరత పరిస్థితులు యేర్పడి రాష్ట్రంలో వాస్తవ పరిస్థితిని చూపించిందని తెలిపారు.

మన అవసరాలకు తగినంతగా ఆంధ్రలో ఆహార ఉత్పత్తిలేదని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల ప్రసంగం

ప్రజాసంఘాలతోపాటు అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక వేదికపైకి రావడం ప్రజల హృదయాలను ఆనందపరవశం జేస్తుందని శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తమ ప్రసంగంలో తెలిపారు.

ఇది ప్రజా హృదయాలలో ఆశాజ్యోతిని వెలిగిస్తుందని కూడ చెప్పారు.

నిరంకుశ విధానాలను ఎదుర్కొనడానికి ప్రజా ఉద్యమ బలహీనత కారణంగానే జాతీయత లోపించిందని శ్రీ వావిలాల తెలిపారు.

ప్రజలు అధికాధికంగా ప్రోత్సాహకర పాత్రను అవలంబిస్తున్నారనే విషయం ఇటీవల బంద్ ఉద్యమాలవలన ఒక పాఠాన్ని గ్రహించాయని, ఈ పరిణామం చాల అభినందనీయమైనదని కమ్యూనిస్టు యూనిటీ పార్టీనాయకులు శ్రీ కడియాల గోపాలరావు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ బంద్ ను విజయవంతం చేయడానికి ప్రతిపక్షపార్టీలన్నీ తమ శక్తినంతటిని వినియోగించాలని, కాంగ్రెసు ప్రభుత్వ స్థానంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపన సాధ్యమవుతుందనే విశ్వాసాన్ని ప్రజలలో ఈ బంద్ ద్వారా కలిగించాలని శ్రీ బద్రి విశాల్ పిట్టీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ బంద్ నిర్ణయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పూర్తిగా బలపరుస్తున్నదని, ప్రజలను సమీకరించడానికి ప్రజలలో బంద్ చైతన్యాన్ని కలిగించడానికి జిల్లా సదస్సులను యేర్పాటు చేసి, జిల్లా కార్యాచరణ సంఘాలను రూపొందించి, బంద్ ఉద్యమ లక్ష్యాలను వివరించడానికి పెద్ద యెత్తున ప్రదర్శనలను, బహిరంగసభలను యేర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సుధాకరరెడ్డి ప్రసంగిస్తూ ఇతర రాష్ట్రాలలో సోదర విద్యార్థులు బంద్ ఉద్యమాలను విజయవంతం చేయడానికి తోడ్పడినట్లుగానే ఆంధ్రబంద్ ను విజయవంతం చేయడానికి విద్యార్థి లోకం అగ్రగాన వుంటుందని అన్నారు.

ఇటీవల అధికధరలకు వ్యతిరేకంగా 'బందూ'ల, కర్నూలులో జరిగిన విద్యార్థి వుద్యమాలవలన విద్యార్థులు మరింత రాజకీయ చైతన్యవంతు లవుతున్నారనే విషయాన్ని సూచిస్తున్నదని పేర్కొన్నారు.

విద్యార్థి ఫెడరేషన్ తరఫున శ్రీ ఎ. జానయ్య ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ బంద్ ను విజయవంతం చేయడానికి విద్యార్థులు చేయవలసినదంతా చేస్తారని చెప్పారు.

సమావేశ అధ్యక్షవర్గం తరఫున శ్రీ టి. నాగిరెడ్డి ప్రసంగిస్తూ, ప్రతినిధులు సూచించిన సవరణలు అన్నింటినీ తీర్మాన రచనా కమిటీకి అప్పగించడం జరిగిందని, వాటిలో తగినవాటిని తీర్మానంలో ఆ కమిటీ చేర్చగలదని చెబుతూ, తీర్మానాన్ని ఓటింగుకు పెట్టగా హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

భారీ ఉక్కురేకుల ఫ్యాక్టరీకి శంకుస్థాపన

హైదరాబాద్, సెప్టెంబరు 26

భారీ ఉక్కురేకుల ఫ్యాక్టరీకి నవంబరులో విశాఖపట్నంవద్ద తాను పునాది రాయి వేస్తానని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు పత్రికలవారికి చెప్పారు.

రు.18 కోట్ల వ్యయంతో, చెకోస్లావేకియా సహకారంతో నిర్మితమయ్యే ఈ ఫ్యాక్టరీ రెండేండ్లలో ఉత్పత్తి ప్రారంభించుతుంది. 23 వేల టన్నుల ఉత్పత్తి శక్తి గల్గిందిగా ఈ ఫ్యాక్టరీ ఉంటుంది.

రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి మాజీ అధ్యక్షులు శ్రీ బసిరెడ్డిని ఈఫ్యాక్టరీ అధిపతిగా నియమించుతారు.

పాక్ ఆహ్వానానికి నాజర్ తిరస్కృతి?

కైరో, సెప్టెంబరు 26

తటస్థ రాజ్యత్రయ శిఖరాగ్రసభకు హాజరయ్యేందుకు భారత సందర్శన సందర్భంలోనే తమ దేశం కూడా రావలసిందిగా పాకిస్తాన్ పంపిన ఆహ్వానాన్ని ఈజిప్టు అధ్యక్షుడు నాజర్ తిరస్కరించినట్లు నేడిక్కడ తెలిసింది.

నాజర్ ను హత్యచేయటానికి కుట్రపన్ని పరోక్షంలో యావజ్జీవశిక్షకు గురయిన షేక్ సయ్యద్ కు ఆశ్రయ మిచ్చినందుకు ఈజిప్టు విదేశాంగశాఖ పాకిస్తాన్ కు నిరసన తెలిపింది.

ఐరాస సర్వసభ్య సమావేశం

ఆసియా - ఆఫ్రికా ప్రతినిధులు వాకౌట్

నైరుతి ఆఫ్రికా సమస్యపై దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగం బహిష్కరణ

ఐరాస, న్యూయార్క్, సెప్టెంబరు 27

నైరుతి ఆఫ్రికా సమస్యపై దక్షిణాఫ్రికా వైఖరికి నిరసనగా నేడు ఐరాస సర్వ సమావేశంనుండి భారతదేశం అల్జీరియా, రెండుకాంగోలూ టోగా దేశాల ప్రతినిధులు వాకౌట్ చేసి దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగాన్ని బహిష్కరించాయి

నైరుతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికా అజమాయిషీని అంతంచేసి, ఆ దేశ ప్రజలు స్వపరిపాలన నెలకొల్పుకొనేవరకు ఐరాస యే అక్కడ పరిపాలనను నిర్వహించాలని భారత దేశ ప్రతినిధి అంతకుముందు ప్రసంగిస్తూ ప్రతిపాదించారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నైరుతి ఆఫ్రికా సమస్యపై మాట్లాడుతూ దక్షిణాఫ్రికాపై ఇథియోపియా, లైబీరియాలు తీసుకొని వచ్చిన కేసులను ప్రపంచ కోర్టు కొట్టివేసిన అనంతరం ఇంతకుమించి వేరే మార్గంలేదని అన్నారు.

ప్రపంచకోర్టు తీర్పు అనుమానాస్పదమైన, వివాదాస్పదమైన సాంకేతిక కారణాల మీద ఆధారపడి ఉందనీ, కడకు దక్షిణాఫ్రికా కూడా ఈ సాంకేతిక కారణాలను తనతుది నివేదికలో పేర్కొనలేదని శ్రీ స్వరణ్ సింగ్ విమర్శించారు.

ఈకోర్టు విచారణ తతంగాన్నిబట్టి ఐరాస తాను చెప్పిన ప్రణాళికను, ఆదేశాలను నిర్వచించిన బాధ్యతలను ఇక తాను నిర్వహించడం తప్ప వేరే గత్యంతరం లేదని గుణపాఠాన్ని నేర్చుకోక తప్పదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఐ. రా. స. ఇచ్చిన ఆదేశాలను వెంటనే దక్షిణాఫ్రికా, నైరుతి ఆఫ్రికాలో అమలు జరపలేదనీ అందుచేత ఇక దక్షిణాఫ్రికా అజమాయిషీని రద్దుచేసి ఐరాస యే అక్కడ తన బాధ్యతలను నిర్వహించాలని అన్నారు.

నైరుతి ఆఫ్రికా సమస్య పూర్తిగా రాజకీయ సమస్య, వలస విముక్తి సమస్యయనీ అందుచే దానిని ఆదృష్టితోనే పరిష్కరించవలసి ఉంటుందనీ అన్నారు. నానాజాతి సమితి వారసత్వం వహించుచున్న ఐ. రా. స. తన బాధ్యతలను విస్మరించడానికి వీలులేదని అన్నారు. దక్షిణాఫ్రికా తెల్లజాతి నిరంకుశత్వాన్నుండి నైరుతి ఆఫ్రికా ప్రజలను రక్షించడమే తమ ప్రధాన ధ్యేయమనీ, ఇది జరగపోతే ఆఫ్రికాలో అతి దారుణమైన జాతి కలహాలు తలెత్తి ప్రపంచ శాంతి భగ్నం కాగలదని అన్నారు.

ఆసియా - ఆఫ్రికా దేశాల ప్రతినిధుల వాకౌట్

నైరుతి ఆఫ్రికాపై శుక్రవారంనుండి సాగిన చర్చను దక్షిణాఫ్రికా ప్రతినిధి సమా

(మిగతా 2 వ పేజీలో)

నందా కవ్వింపు

(1వ పేజీ తరువాయి)

బెంగాల్ లో రవాణా సాధనాలకు అగ్గి తగిలినవారిని 'ప్రజలు' వెంటబడితరిమారు. ప్రజలే చొరవ తీసుకోవాలి. ప్రభుత్వం యింటింటికీ ఒక పోలీసును కావలా పెట్టలేదు అని ఆయన తెలిపారు.

భావ ప్రకటనా స్వాతంత్ర్యం ప్రతిఒక్కరికీ వుంది. అయితే అది సాధారణ ప్రజా జీవితానికి అగ్గి తగలరాదు. అలాంటివి జరిగినప్పుడు పౌరుల స్వేచ్ఛను కాపాడేందుకు ప్రభుత్వం జోక్యం కల్పించుకోక తప్పదు. ఎలాంటి సందర్భంలో యేకాలంలో, జోక్యంచేసుకోవాలో ప్రభుత్వంతన విచక్షణను వుపయోగించుతుంది.

పౌరుల్ని '[illegible]' నిర్బంధించుకోవడం, అగ్గితగలడం [illegible] వ్యతిరేకం, శిక్షార్హమైన నేరం. అని ఆయన అన్నారు.

నివారణా చర్యలు

ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వానికున్న అధికారాలు సరిపోతాయని భావిస్తున్నారా అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించారు.

ఇప్పుడున్న అధికారాల్ని బీహార్ లోను, యితరచోట్లా సక్రమంగానే వినియోగించుకోగలిగాం, ఈ అధికారాలు చాలనే యిప్పటికి ప్రభుత్వ అభిప్రాయం. వాటిని మేము పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల్ని కాపాడే [illegible] గట్టిగా వినియోగిస్తాం' అని ఆయన సమాధానం చెప్పారు.

శ్రీ పట్టాభిరామన్ మద్రాసు చేరిక

మద్రాసు, సెప్టెంబరు 27

నిన్న లండన్ లో కన్నుమూసిన సి. పి. రామస్వామి అయ్యర్ కుమారుడు, కేంద్ర న్యాయశాఖసహాయ మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ తమ తండ్రి అంత్యక్రియలకోసం నేడు మద్రాసు వచ్చారు.

కేరళ రబ్బరుతోటల కార్మికుల సమ్మె విజయం

దిన వేతనం పెంచడానికి ప్రభుత్వ అంగీకారం

ఎర్నాకుళం, సెప్టెంబరు 27

రబ్బరు తోటలలో పనిజేసే పురుష కార్మికుల దిన వేతనాన్ని రు 2-25 ల నుంచి రు 2-50 లకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న ఫలితంగా 85 రోజులుగా కేరళలో సాగుతున్న రబ్బరు తోటల కార్మికుల సమ్మెను విరమించుతూ ఐక్య కార్యాచరణ సమితి నేడు ప్రకటించింది.

గత ఆదివారంనాడు ఐక్య కార్యాచరణ సమితి ఈ నిర్ణయాన్ని ఒక అత్యవసర సమావేశంలో తీసుకున్నది.

పెరిగిన వేతనాన్ని 1966 ఏప్రిల్ 1 నుండి అమలు జరపడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ముండకాయంలోని జీవన వ్యయ సూచి ననుసరించి 185 పాయింట్లపై రు.1.1 పాయింటుకు కరువు భత్యాన్ని చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

గత జూలై 4వ తేదీ నుంచే అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హింద్ మజ్దూరు సభలకు చెందిన 26వేలమంది రబ్బరుతోటల కార్మికులు అధిక వేతనాలను, పని పరిస్థితులను మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తూ 85 రోజులుగా సమ్మెచేసిన విషయం పాఠకులకు విదితమే.

పెంచిన వేతనాలు, కరువు భత్యం కార్మికులకు సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ, కేంద్ర కార్మిక మంత్రి చేసిన ప్రకటనలో వేతన నిర్ణయ సంఘ సిఫార్సులకన్నా కార్మికుల వేతనం కొంచెం మెరుగుగా వున్నందువలన సమ్మెవిరమణకు పిలుపిచ్చామని కార్యాచరణ సమితి తన తీర్మానంలో తెలిపింది.

అక్టోబరు 10 లోపుగా త్రైపాక్షిక సమావేశాన్ని జరపాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆ తీర్మానంలో కోరారు.

60 గంటలపాటు సజీవ సమాధి

జపాన్ బాలిక ఉదంతం

టోక్యో సెప్టెంబరు 27

ఆదివారం నాడు జపాన్ లో సంభవించిన పెను తుఫానులో ఫూజియామా పర్వత ప్రాంతంలో కొండ చరియలు విరిగి పడగా కూలిన ఒక భవనం శిథిలాల్లో 60 గంటల పాటు చిక్కుపడిపుండి వుండిపోయిన పండొమ్మిదేండ్ల ఒక బాలికను సజీవంగా యీరోజు బయటకుతీశారు.

తుఫాన్ లో చిక్కుకుని మృతి చెందిన వ్యక్తుల సంఖ్య నేటికి 214 మందికి పెరిగింది. మరో 101 మంది జాడ తెలియ రావడంలేదని అధికారులు ప్రకటించారు.

దేశం మొత్తంమీద 56 పట్టణాలు, చిన్న పెద్ద గ్రామాలు యీ తుఫాన్ కు గురైనవనీ, గత ఆరేండ్లలో జపాన్ లో యింత పెద్ద తుఫాను సంభవించి వుండలేదని ప్రభుత్వం ప్రకటించింది. ఈ తాకిడిలో మొత్తం 90 వేల మంది నిరాశ్రయులైనారు.

జాన్సన్ సంగనాచి కబుర్లు

మాస్కో, సెప్టెంబరు 27

బల ప్రయోగానికి ఆస్కారం లేకుండా, నిరస్త్రీకరణ కోసం కృషి చేయడమూ, ప్రపంచమంతటా చట్టబద్ధ వ్యవస్థను స్థాపించడమూ అమెరికా, సోవియట్ యూనియన్ ఉభయుల లక్ష్యం అని జాన్సన్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

"అగ్రరాజ్యాలుగా వివిధ అంతర్జాతీయ బాధ్యతల నిర్వహణలో మీ మా దేశాలమధ్య అప్పుడప్పుడు ఘర్షణ తప్పక పోవచ్చు. అయితే యుద్ధనిర్ముక్త ప్రపంచసాధనఅనేది మన ఉభయులపైనా వున్న ఉమ్మడి బాధ్యత" అని ఆయన చెప్పారు.

అమెరికా ప్రభుత్వం రష్యన్ భాషలో ప్రచురిస్తున్న 'అమెరికా' అనే పత్రిక వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ దేశ ప్రజలనుద్దేశించి జాన్సన్ యీసందేశ మిచ్చారు.

ఫిలిప్పైన్స్ అధ్యక్షుని ఆర్భాటం

హోనోలులూ, సెప్టెంబర్ 27

వియత్నాం యుద్ధంలో పాల్గొంటున్న ఆరు ఉపగ్రహ రాజ్యాలు కలిసి అక్టోబర్ లో మనిలాలో వియత్నాం సమస్యపై అంతర్జాతీయ సమావేశం అంటూ తతంగం జరపడానికి నిశ్చయించినట్లు కన్పిస్తున్నది.

ఈ సభలో పాల్గొనవలసిందిగా తాను అమెరికా, దక్షిణవియత్నాం, దక్షిణ కొరియా, థాయ్ లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలకు అప్పుడే ఆహ్వానాలు కూడా పంపానని, ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ నేడు న్యూయార్కు నుండి స్వదేశానికి బయలుదేర బోతూ ఒక ప్రకటన చేశారు.

ఒక్క అమెరికా మినహా మిగతా రాజ్యాలన్నీ ఫిలిప్పైన్స్ అధ్యక్షుని సూచనను సమర్థించాయనీ, మనిలా సమావేశంలో పాల్గొనటానికి తమ సంసిద్ధతను తెలియజేశాయని, 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక ఈ రోజు రాసింది.

దక్షిణ కొరియా, థాయ్ లాండ్ ప్రధానులు, తాము సమిష్టిగా యీ సభ జరిపించ బూనుకున్నామని కూడా ఫెర్డినాండ్ వెల్లడించారు.

ఢాకా జైల్లో అవామీలీగ్ నాయకునిపై విచారణ

కలకత్తా, సెప్టెంబరు 27

తూర్పు పాకిస్తాన్ లోని 'ఢాకా సెంట్రల్ జైలులో' పాకిస్తాన్ అవామీలీగ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ పై యీనెల 10 వ తేదీ నుండి విచారణ ప్రారంభమైనట్లు తెలుస్తున్నది.

ఈయన ప్రభుత్వ వ్యతిరేక చర్యల్లో పాల్గొన్నాడని ప్రభుత్వం అభియోగం తెచ్చింది.

జైలు ఆవరణలోనే ఒక ప్రత్యేక న్యాయమూర్తి సమక్షంలో యీ విచారణ తతంగం కొనసాగుతున్నది.

ఈ వ్యవహారంపై తూర్పు పాకిస్తాన్ లో భారీ సంచలనం వ్యక్తమౌతున్నది.

క్రీడారంగం

బెంగుళూరులో రంజీట్రోఫీ క్రికెట్ పోటీలు

ఆంధ్ర జట్టు ఎన్నిక: 15 సభ్యులతో

విజయవాడ, సెప్టెంబరు 27

బెంగుళూరులో, అక్టోబరు ఒకటి నుండి ప్రారంభం అయ్యే రంజీట్రోఫీ పోటీలో మైసూర్‌రాష్ట్ర క్రికెట్ అసోషియేషన్ జట్టుతో పోటీచేసే, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జట్టులో ఈ క్రిందివారు పాల్గొంటారు: ఈ జట్టుకు నాయకునిగా, శ్రీ బి. ఆర్. పటేల్ ఎన్నికయ్యారు. ఈ జట్టు రేపు బెంగుళూరు వెడుతుంది.

జట్టులో సభ్యులు: శ్రీ పటేల్ (కేప్టెన్) శ్రీ యం. శ్యామ్, శ్రీ వైస్ కెప్టెన్, గుప్తా వెంకటరావు, హుస్సేన్, రామప్రసాద్, గ్లుచ్‌వాలా, సత్యదేవ్, లక్ష్మణ్, రమణ, ప్రభాకరమూర్తి మునిషిద్దిక్, రాజు, శివప్ప, కాయనాద్‌రెడ్డి.

16 వ ఇంటర్‌సర్వీస్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, సెప్టెంబర్ 27

అక్టోబరు 4 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు 1966 సం॥ 16 వ ఇంటర్ సర్వీస్ వాలీవాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు సికింద్రాబాద్‌లో జరుగుతాయి.

ఈ క్రింది జట్లు పోటీలో పాల్గొంటాయి. సదరన్ కమాండ్, ఈస్టర్న్ కమాండ్, వెస్టర్న్ కమాండ్, సెంట్రల్ కమాండ్, వైమానిక, నావికాదళ జట్లు.

హైస్కూలు విద్యా విధానంపై అభిప్రాయ భేదాలు

ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ రావు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

చతుర్థ ప్రణాళిక ముసాయిదా మధ్య, పాఠశాలల విద్యామౌలిక స్వరూపంపై విద్యా సంఘ నివేదిక మధ్య తీవ్రమైన భేదాభిప్రాయాలు వున్నాయని ప్రణాళికా సంఘ సభ్యుడు డా॥రావు నేడిక్కడన్నారు.

శ్రీ రావు ప్రణాళికా సంఘం,విద్యా ఉప సంఘంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

మొత్తం 12 సంవత్సరాల పాఠశాలవిద్య వుండాలనీ, అందులో ఏడు సంవత్సరాలు, ప్రాథమికవిద్య, మూడు సంవత్సరాలు లోయర్ సెకండరీవిద్య, రెండు సంవత్సరాలు హైయ్యర్ సెకండరీవిద్య వుండాలని విద్యా సంఘం సిఫార్సు చేసింది.

హైస్కూలు విద్యకు రెండుసంవత్సరాలు కలపడానికి బదులు కాలేజీ విద్యను రెండు సంవత్సరాలుగా చేసి ప్రీ యూనివర్సిటీ కోర్సును రెండు సంవత్సరాలు చేయడం మంచిదని శ్రీ రావు అన్నారు.

మధ్య ప్రదేశ్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

చర్చించడానికి రాష్ట్ర విధానసభ ఆమోదం

భోపాల్, సెప్టెంబరు 26

మధ్యప్రదేశ్ మంత్రివర్గంపై జనసంఘ్ ప్రజాసోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, హిందూ మహాసభ, రామరాజ్ పరిషత్ పక్షాలనాయకులు సంయుక్తంగా తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి రాష్ట్ర విధానసభ ఆమోదించింది.

దీనిపై చర్చ సెప్టెంబరు 29, 21 తేదీలలో జరుగుతుంది. ఈ రెండు రోజులతో సమావేశం ముగుస్తుంది.

ఎమెన్ రిపబ్లిక్ దినోత్సవం

అబ్దుల్ సలాబ్ ప్రసంగం

కైరో, సెప్టెంబరు 26

అభివృద్ధినిరోధక, సామ్రాజ్యవాద శక్తుల కుటిలనుంచి ఎమెన్‌ను కాపాడటానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ అండదండలు ఎంతో అవసరమని ఎమెన్ అధ్యక్షుడు అబ్దుల్ సలాబ్ గతరాత్రిఎమెన్ విప్లవవార్షికోత్సవంలో మాట్లాడుతూ వర్ణించినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

బ్రిటిష్ బంధాలనుంచి విముక్తి కావటానికి, స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్న దక్షిణ అరేబియా [illegible] వాసులకు ఎమెన్ అన్నివిధాల సహాయం చేయాలని ఆయన ఉద్ఘోషించారు.

6 గురితో ఏర్పడిన పశ్చిమ పాకిస్తాన్ మంత్రివర్గం నిన్న ఇస్లామాబాద్‌లో ప్రమాణ స్వీకారం చేసినదని పాకిస్తాన్ రేడియో గతరాత్రి ప్రకటించింది.

ట్రేడ్ యూనియన్లలో పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం

రాజమండ్రి, సెప్టెంబరు 25

తూర్పుగోదావరిజిల్లాలో వివిధ ట్రేడ్ యూనియన్లలో పని చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం నేటి ఉదయం పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో కార్మిక నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతను జరిగింది.

కార్మిక నాయకులు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. వి. భద్రం ఆంధ్రప్రదేశ్ బంద్ నిమిత్తం కార్యకర్తలు నిర్వహించవలసిన కర్తవ్యాలు, తదితర విషయాలపై ప్రసంగించారు.

శ్రీయుతులు పున్నాని అర్జున, ఎ. వి. రమణయ్య, ముళ్ళపూడి సూర్యనారాయణ, జంపా చంద్రరావు, కానూరి వీర్రాజు, సి. సత్యనారాయణ, రెడ్డి అప్పలస్వామి, చింతపల్లి కృష్ణమూర్తి, గొర్లింక ముత్యంరాజు గారలు వివిధ సూచనలుచేస్తూ ప్రసంగించారు.

పై సమావేశానికి రాజమండ్రి పట్టణంలోని జట్లు, బండ్లు, అల్యూమినియం, హాస్పిటల్, ప్రెస్,ఫిట్లు, పేపరుమిల్లు, సిగర్, టీస్టాల్ యజమానులు, లాంచి వర్కర్ల యూనియన్లు, అమలాపురం, కాకినాడ, ధవళేశ్వరం, సామర్లకోటలలోని వివిధ కార్మిక సంఘాలనుండి పెద్దసంఖ్యలో ప్రతినిధులు హాజరైనారు.

తూర్పుగోదావరిజిల్లా పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం

రాజమండ్రి, సెప్టెంబరు 25

తూర్పు గోదావరిజిల్లా మారేడుమిల్లి పంచాయతీసమితి సర్వసభ్య సమావేశం ఈనెల 22 వ తేదీన సమితి ప్రెసిడెంటు శ్రీ ముర్లసన్యాసిరెడ్డి అధ్యక్షతను జరిగింది.

సమితి కో ఆప్టెడ్ మెంబరు శ్రీ పోడిపిరెడ్డి అచ్యుతదేశాయిని ఫైనాన్స్‌కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

"మారేడు మిల్లి పంచాయతీ సమితిలో 130 గ్రామాలు, 500 చ॥ మైళ్ళ వైశాల్యం కలిగినఏజన్సీప్రాంతం. దీనిలో సుమారు లక్ష యకరాలు పైబడిన బంజరు భూములున్నందున ఈభూమి మొత్తాన్ని గిరిజనులచే సాగులోనికి తెప్పించడానికి ప్రస్తుతం ఉన్న ఒక వ్యవసాయ విస్తరణాధికారి సరిపోడని, రెండవ విస్తరణాధికారిని నాల్గవ ప్రణాళికలో నియమించాలని కోరుతూ తీర్మానించారు.

తక్కువ నాణ్యం బొగ్గు ద్వారా ద్రవ ఇంధనాల తయారు

10 లక్షలతో త్వరతో ఫ్యాక్టరీ నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26

నాణ్యం తక్కువగల బొగ్గును ద్రవ ఇంధనంగా మార్పుచేయడానికి వీలుగా, త్వరలో ప్రయోగిక ప్రాతిపదికపై ఒక ఫ్యాక్టరీని నిర్మించనున్నారు.

జియాల్‌గరా వద్దనున్న ఇంధనపరిశోధన కేంద్ర సంస్థవద్ద ప్రయోగశాలలో జరిపిన ప్రయోగాల మేరకు నాణ్యం తక్కువగల బొగ్గును, జెట్‌విమానాలకు ఉపయోగించే ఇంధనం, మంచిరకం కిరోసిన్,డీసెల్ ఇంధనపు ఆయిల్‌తోసహా టర్బయిన్ విమానాలకు ఉపయోగించే ఇంధనాన్ని తయారు చేయవచ్చునని వెల్లడయింది.

ఈ ప్రయోగ ఫ్యాక్టరీకి 10 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా. రోజుకు 100గ్యాలన్ల ద్రవఇంధనాన్ని ఉత్పత్తి చేయగలదు. అయితే ఇంధనంతోపాటు, ప్లాస్టిక్ పరిశ్రమకు, ఫెనాల్, కార్బో - కెమికల్ పరిశ్రమకు, హైడ్రో కార్బన్ గ్యాసులు, సల్ఫ్యూరిక్ ఆసిడ్ పరిశ్రమలకు, హైడ్రోజన్ సల్ఫేట్, తదితరాలు ఉత్పత్తి చేస్తారు.

నిడదవోలు రిక్షా కార్మిక యజమానుల తగాదా పరిష్కారం

నిడదవోలు, సెప్టెంబరు 27

పశ్చిమ గోదావరిజిల్లా నిడదవోలులో రిక్షా కార్మికులకు - యజమానులకు మధ్య వచ్చిన తగాదా పరిష్కారమయింది. రిక్షా లాకౌట్ అంతమయింది.

తగాదా పరిష్కరించుకొనుటకు పట్టణ పెద్దల మధ్యవర్తి తీర్పును ఒప్పుకొనుటకు ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ నెల 22 వ తేదీ అర్ధరాత్రి వరకు జరిగిన చర్చల ఫలితముగా తగువు పరిష్కారమునకు తమ తీర్పును ప్రకటించారు. ఆ తీర్పును ఇరు పక్షాలు అమలు జరుపుతామని ఇరుసంఘాలు పెద్దలకు చెప్పినారు. దానితో ఈ నెల 10 వ తేదీ నుండి సాగుతున్న రిక్షా లాకౌటు 23 వ తేదీతో అంతమయింది. మరల రిక్షాలు డ్రయివర్లు త్రొక్కుచున్నారు. తగువు పరిష్కారము చేసిన పెద్దలకు, లాకౌటు కాలంలో డ్రైవర్లకు తమ రిక్షాలను యిచ్చిన యజమానులకు, డ్రైవర్లకు, కార్మికులకు. ఇతర ప్రముఖులకు రిక్షా వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ టి. వి. రత్నం కృతజ్ఞతలు తెలిపారు.

'శ్రీ కామరాజు కృతకృత్యులు కాలేక పోయినారు'

ఎన్నికల కమిటీ పోటీపై సంజీవరెడ్డి వ్యాఖ్య

మద్రాసు, సెప్టెంబరు 26

రాష్ట్రవ్యవహారాలు తెలిసిన శ్రీకామరాజ్, జోక్యంవల్ల ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీ పోటీ నివారింపబడుతుందని తానుఅనుకొన్నాననీ, అయితే ఇందులో కామరాజ్‌కృతకృత్యుడయినట్లు కనపడటంలేదనీ, బహుశా, ఆయన సూచించిన అభ్యర్థి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆమోద యోగ్యం కాకుండా పోయివుండ వచ్చునని శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ అన్నారు.

ఏ పరిస్థితులలోనూ తాను అక్టోబరు 9 లోపల ఒరిస్సా వెళ్ళననీ కేంద్ర రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ చెప్పారు.

ఒరిస్సా కాంగ్రెసు ముఠా రాజకీయాలను చక్కదిద్దటానికి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, శ్రీ సంజీవరెడ్డిని నియమించిన విషయం పాఠకులకు విదితమే.

ఆయన యిలా అన్నారు:

నేను అక్కడికి వెడితే ఉపయోగము వుండాలి. ఒరిస్సాలో ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గ అనుచరుల మధ్య నా పర్యటన మంచి సంబంధాలు కలిగించగలదని నేను విశ్వసిస్తే, అక్కడకు వెళ్ళడంలో అర్థం వుంటుంది. నా పర్యటన ఉపయోగపడుతుంది అని నా మటుకు నేను హామీ యిస్తున్నాను",

న్యూఢిల్లీలో అక్టోబరు 9 న జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నాటికి పరిస్థితి స్పష్టంగా వుండగలదని భావిస్తున్నానని అన్నారు.

అప్పటికి కామరాజ్ ఢిల్లీలో వుంటారనీ, వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ బిజూ పట్నాయక్ అక్కడకు వస్తారనీ, యీ సమస్యపై యింకా చర్చలు జరగగలవని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిటీలోని 11 వ స్థానానికి పోటీ జరుగుతున్నందుకు తనకు విచారంగా వుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఉత్తరవియత్నాంలో అమెరికా విధ్వంసకాండ

పెట్రోల్ బోటు ముంపు; రైల్వే వేగన్లపైన, లారీలపైన బాంబు దాడులు

సైగాన్, సెప్టెంబరు 26

అమెరికా జెట్‌విమానాలు హైఫాంగ్‌కు 50 మైళ్ళ తూర్పుగా టోంకింగ్ అఖాతంలో నిన్న ఒక వియత్నామ్ పెట్రోల్‌బోటుపై రాకెట్లను, మిసిలీలను, బాంబులను కురిపించి ధ్వంసంచేశాయి.

డాన్‌హోవా రైల్వేయార్డుపై అమెరికా నౌకా బలానికి చెందిన విమానాలు తిరిగి దాడులు జరిపి,ఏడు రైల్వే వేగన్లను నాశనం చేశాయి.

అమెరికా విమానయానానికి చెందిన అనేక విమానాలు ఉత్తర వియత్నామ్ లారీలపై దాడులు చేసినట్లుకూడా అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

వియత్కాంగ్ ఎదురుదెబ్బ

వియత్కాంగ్ గెరిల్లాలు సైగాన్‌కు నైరుతి దిశగా 21 మైళ్ళ దూరంలో ఒక అమెరికా హెలికాప్టర్‌ను కూల్చివేశారు,అందులోని ఇద్దరు పైలెట్లు గాయపడ్డారు. మరో అమెరికా యుద్ధ విమానాన్ని కూడా కూల్చివేశారు.

కేంద్ర దక్షిణ వియత్నామ్‌లోని దుర్గమ పర్వత ప్రాంతాలలో దక్షిణ కొరియా సైన్యాలు 150 మంది వియత్కాంగ్ గెరిల్లాలను చంపివేసినవంటూ అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆసియా అభివృద్ధి బ్యాంకుకు బ్రిటన్ వాటా

ఐరాస (న్యూయార్క్), సెప్టెంబరు 26

ఆసియా అభివృద్ధి బ్యాంకు ఒప్పందాన్ని బ్రిటన్ లాంఛనప్రాయంగా ఆమోదించి తన వంతు మొదటివిడత చెల్లింపుగా 3 కోట్ల డాలర్లను చెల్లించింది.

బాంబుదాడి విరమణ గురించి యోచించే వార్త యథార్థంకాదట

అమెరికా అధ్యక్ష కార్యాలయం ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 26

ఉత్తర వియత్నామ్‌పై బాంబుదాడిని నిలిపి వేయడానికి అధ్యక్షుడు జాన్సన్ యోచిస్తున్నట్లు వెలువడిన వార్తలు యథార్థం కావంటూ అమెరికా అధ్యక్ష కార్యాలయం వారు నేడు ప్రకటించారు.

ఐరాస సర్వసభ్య సమావేశంలో జాన్సన్ ప్రసంగించనున్నట్లు వెలువడిన వార్త కూడా యదార్థంకాదని ఈ ప్రకటనలో తెలిపారు.

ఐరాసలో అమెరికా ప్రతినిధి గోల్డుబర్గు అతి స్పష్టంగా గతవారం ఈ విషయాలన్నీ చెప్పారనీ, యుద్ధం విస్తరణ యత్నాలను ఉత్తర వియత్నామ్ విరమించుకుంటున్నట్లు ప్రకటిస్తేతప్ప బాంబుదాడిని ఆపుజేసే సమస్య లేదని ఆయన చెప్పాడనీ తెలియజేశారు.

'యుద్ధం ఆగిపోతే ఆగిపోవచ్చు'

బర్‌బాంక్ కాలిఫోర్నియా, సెప్టెంబరు 26

అమెరికా, ఉపాధ్యక్షుడు హంఫ్రీ దేవిన్ నిన్నరాత్రి యిక్కడ మాట్లాడుతూ వియత్నామ్ యుద్ధం ఎంతకాలం సాగుతుందో చెప్పడం సాధ్యంకాదనీ అది ఆకస్మికంగా ఆగిపోతే ఆగిపోవచ్చుననీ అన్నారు.

కమ్యూనిస్టు శిబిరంలో విభేదాల ఫలితంగా గ్రీస్‌లో అంతర్యుద్ధం ఉన్నట్లుండి ఆకస్మికంగా ఆగిపోయిందనీ,ఇప్పుడు మళ్ళీ ఆదేవిధంగా జరిగితే జరగవచ్చుననీఅన్నారు. అయితే మరికొంతకాలంతాము పోరాటం సాగించడానికి సంసిద్ధంగా ఉన్నామని అన్నారు.

కలెక్టర్ పరిమిట్లు లెక్క చేయని ఆహార కార్పొరేషన్

అధికారుల నిర్లక్ష్య వైఖరి

అనంతపురం, సెప్టెంబరు 26

ఆగస్టు మాసానికి జిల్లా కలెక్టర్ యిచ్చిన పరిమిట్లను గౌరవించకుండా, తిమ్మనచెర్ల కేంద్రం ఆహార కార్పొరేషన్ అధికారులు అనేక విధాల ప్రజలకు యిబ్బందులు కల్పిస్తున్న విషయాన్ని,రాష్ట్రముఖ్యమంత్రిపర్యటన సందర్భంగా, హిందూపురంలో యేర్పాటు చేయబడిన అనధికార సమావేశంలో, తీవ్రంగా విమర్శించారు.

బియ్యాన్ని యివ్వవలసిన దానికంటె యెక్కువగా, యీ జిల్లా తీసుకొన్నదని చెబుతూ, ఆగస్టు మాసానికి యివ్వవలసిన 3500 టన్నుల కోటాబియ్యాన్ని టోకువ్యాపారులకు యివ్వవలసిందిగా తాను యిచ్చిన పరిమిట్లను లెక్కచేయలేదని, జిల్లాకలెక్టర్, శ్రీ బ్రహ్మానందరెడ్డికి చెప్పారు.

జిల్లా కలెక్టర్ల సమావేశంలో, అన్ని జిల్లాలకు యివ్వవలసిన బియ్యం కోటాలను ఆగస్టుమాసం లోపల యివ్వాలనీ, ఆగస్టు మాసం కోటా సెప్టెంబర్ 10 లోపల విడుదల చేయాలని నిశ్చయించారు.

వినిమయ సహకార స్టోరులకు కలెక్టర్ యిచ్చిన పరిమిట్లు భారత కార్పొరేషన్ లెక్కచేయనందువల్ల టోకు వ్యాపారస్థుల వద్ద ప్రజల అవసరాలకు బియ్యం లేకపోయినందువల్ల, యీ జిల్లాలో ఆకలి చావులు యేర్పడే ప్రమాద మున్నదని, యీ ప్రమాదాన్ని వెంటనే నివారించాలని, శాసనమండలి సభ్యుడు, అనంతపురం వినిమయ సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. చితంబరరెడ్డిముఖ్యమంత్రికిఒక మెమొరాండం సమర్పిస్తూ విజ్ఞప్తి చేశారు. బియ్యం వెంటనే విడుదల చేయకపోతే, చౌకడిపోలు మూసివేయవలసి వుంటుందని చెప్పారు.

కలెక్టర్‌సమావేశం చేసిన నిర్ణయం తనకు తెలియదని, ఆహార కార్పొరేషన్‌జిల్లా మేనేజర్ శ్రీ రంగారెడ్డి చెప్పారు. ఆహారకార్పొరేషన్‌లో అవినీతిని గురించి యెప్పటికప్పుడు తెలియపరచవలసిందిగా, అవినీతి నిరోధక అధికారులకు రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ భగవాన్‌దాస్ విజ్ఞప్తి చేశారు.

బియ్యం సరఫరాలో యెలాంటి ఆటంకం వుండగూడదని, కోటాలకు మించి తీసుకొంటే సివిల్ సప్లయిస్ కమిషనర్ తర్వాత క్రమబద్ధం చేస్తారని ఆహార కార్పొరేషన్ ముఖ్యమంత్రి తెలియపరచారు.

టాటాకంపెనీ కార్మికులకు కోటి 86 లక్షలు రూ. బోనస్

జంషెడ్‌పూర్, సెప్టెంబరు 26

టాటా, ఐరన్ స్టీల్ కంపెనీ కార్మికులకు 1966 వ సంవత్సరానికి, 1 కోటి, 86లక్షల రూపాయలు సాంవత్సరికబోనస్ లభిస్తుందని టాటా, కార్మిక సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపాల్ చెప్పారు.

సెప్టెంబర్ 24 న జరిగిన కార్మికుల సమావేశంలో శ్రీగోపాల్ ఈవిషయంచెప్పారు. ప్రతి కార్మికునికి 60 రోజుల వేతనం బోనస్‌గా ఇస్తారని అన్నారు. సెప్టెంబర్ 30 న బోనస్ చెల్లిస్తారు.

ఐ.రా.స. సమావేశంలో సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

ఐక్యరాజ్య సమితి 21 వ సర్వసభ్య సమావేశంలో సోవియట్ యూనియన్ ఈ దిగువ తీర్మానాలను ప్రవేశపెట్టింది.

ఇతరదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకూడదన్న ఐక్యరాజ్య సమితి ప్రకటన ఎంతవరకు అమలు జరిగిందన్న విషయమై ఈ దిగువ తీర్మానం ప్రవేశ పెట్టబడింది.

"ప్రపంచంలో కొన్ని భాగాలలో కొన్ని రాజ్యాలవారు ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో అదే పనిగా జోక్యం కలిగించుకుంటున్నందున, తత్ఫలితంగా అంతర్జాతీయ ఉద్రిక్తత ఎక్కువ అవుతున్నందున ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం తీవ్రమైన ఆందోళన చెందుతోంది.

ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడమనేది అంగీకరింపరాని విషయమనీ, అన్ని దేశాల స్వాతంత్ర్యం, సర్వంసహాధికారం కాపాడబడాలని ఐక్యరాజ్య సమితి 20 వ సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానాన్ని ధృవపరుస్తూ ఈ దిగువ పనులను చేయడం తన కర్తవ్యమని ఈ సర్వసభ్య సమావేశం భావిస్తోంది.

"ఇతర దేశాల, ప్రజల, ఆంతరంగిక వ్యవహారాలలో కలుగజేసుకుంటున్న జోక్యం ఏ రూపంలో వున్నసరే- దానిని వెంటనే అంతమొందించాలని గట్టిగా కోరడం."

"ఐక్యరాజ్య సమితి ప్రణాళికను, ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోరాదన్న ప్రకటనను ఖచ్చితంగా అమలుజరపాలని అన్ని రాజ్యాలను కోరడం "ప్రపంచ శాంతికి భంగం వాటిల్లడానికి ప్రధాన కారణమైన ఇతర దేశాల వ్యవహారాలలోకలుగజేసుకునే అన్నిరకాలజోక్యాన్ని ఖండించడం."

ఐక్యరాజ్యసమితి ప్రణాళికను, ఇతర దేశాల ప్రజల ఆంతరంగిక వ్యవహారాలలో సాయుధజోక్యం కలుగజేసుకోడమనేది అంగీకరింపబడరాదనే ప్రకటనను ధిక్కరించిన రాజ్యాలను హెచ్చరిస్తూ ఆ చర్యలవల్ల సంభవించే పరిణామాలన్నిటికీ, తమ దేశపు ప్రజలతో సహా ప్రపంచప్రజలందరికీ బాధ్యత వహించవలసివుంటుందని చెప్పడం"

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోని విదేశీ సైనికస్థావరాలన్నిటినీ తొలగించడంపై సోవియట్ యూనియన్ ఈ దిగువ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది,

"ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని స్వతంత్రరాజ్యాల భూభాగాలపై నెలకొల్పబడిన విదేశీ సైనిక స్థావరాలు ఇతరదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో ప్రత్యక్ష సైనికజోక్యానికి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకోసం ప్రజలు సాగించే పోరాటాలను అణచడానికి ప్రపంచశాంతికి భంగం కలిగించే ప్రమాదకరమైన చర్యలకూ వినియోగింపబడుతున్నందుకు ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశం ఆందోళన చెందుతోంది.

"పరాధీన దేశాల భూభాగాలపై సైనిక స్థావరాలుండటమనేది, వలస దేశాల ప్రజలకు స్వాతంత్ర్యం యివ్వబడాలని, వలస రాజ్యాధిపతులు తమ వలస ప్రాంతాలలో నెలకొల్పిన సైనిక స్థావరాలను ఎత్తివేయాలని, కొత్త సైనిక స్థావరాలను నెలకొల్పరాదనికోరుతూ. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానానికీ, ప్రకటనకూ విరుద్ధమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐరాస సర్వసభ్య సమావేశం ఈ దిగువ విజ్ఞప్తులను చేస్తున్నది.

1. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని స్వతంత్రదేశాల భూభాగాల మీదగాని, పరాధీనదేశాల భూభాగాలమీదగాని, సైనిక స్థావరాలను నెలకొల్పిన రాజ్యాలు వాటిని తక్షణమే ఎత్తివేయాలి. భవిష్యత్తులో కొత్తవాటిని నిర్మించకూడదు,

2. "ఈ తీర్మానం ఎంతవరకు అమలు జరుపబడిందీ, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పర్యవేక్షించి, ఆ ఫలితాలను 22 వ సర్వసభ్యసమావేశానికి నివేదించాలి."

అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టాలనే ఒడంబడిక అమలు జరగకుండా కొన్ని రాజ్యాలు చేస్తున్న చర్యలను ఖండిస్తూ సోవియట్ యూనియన్ ఈ దిగువ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

1965 నవంబరు 23 వ తేదీన ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని జ్ఞప్తికితెస్తూ, అణ్వాయుధ వ్యాప్తి అనేది అన్ని దేశాల భద్రతకు ప్రమాదం కలిగిస్తుందని, సంపూర్ణ సార్వజనీన నిరాయుధీకరణను సాధించే పనికి భంగం కలిగిస్తుందనీ ఈ సమావేశం గట్టిగా నమ్ముతోంది.

ప్రస్తుతం, అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టే విషయమై ఒక ఒప్పందం కుదుర్చుకోడానికి సంప్రదింపులు కొనసాగుతున్న సంగతిని దృష్టిలో పెట్టుకుని, ఆ సంప్రదింపులు విజయవంతం అయ్యేటందుకు అనుకూలమైన పరిస్థితులను కల్పించడం అవసరమని భావిస్తూ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం అన్ని రాజ్యాలకు ఈ దిగువ విజ్ఞప్తిని చేస్తోంది.

1. అణ్వాయుధ వ్యాప్తిని అరికట్టే విషయమై ఒడంబడిక కుదిరేటందుకు భంగం కలిగించే పనులేవీ ఆ ఒడంబడిక కుదిరే వరకూ చేయకుండా వుండాలి.

2. అణ్వాయుధ వ్యాప్తిని అరికట్టే ఒడంబడిక కుదరడానికి అవసరమైన చర్యలన్నిటినీ సత్వరమే తీసుకోవాలి.

జబల్‌పూర్‌లో కర్ఫ్యూ విధింపు

జబల్‌పూర్, సెప్టెంబరు 27

జబల్‌పూర్‌లో నిన్న 43 గంటలపాటు, కర్ఫ్యూ విధించారు. 144 సెక్షన్ క్రింద విధించిన నిషేధాజ్ఞ తర్వాత కూడా కొన్ని ఘటనలు జరిగిన దృష్ట్యా తాము కర్ఫ్యూ విధించవలసి వచ్చిందని జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. యస్. నాయుడు చెప్పారు.

సోవియట్‌తో దౌత్య సంబంధాలకు కాంగో నిర్ణయం

పోర్చుగల్‌తో సంబంధాలు తెంచుకోనడానికి నిశ్చయం

కిన్‌షషా, సెప్టెంబరు 26

పోర్చుగల్‌తో దౌత్యసంబంధాలు తెంచుకోవాలని. దేశంలోవున్న అన్ని విదేశీ దౌత్య కార్యాలయాలను మూసివేయాలని, రాజధాని నగరం నుండి దౌత్యప్రతినిధులను బయటకు పోకుండా నిషేధించాలని కాంగో పార్లమెంటు ప్రభుత్వానికి పిలుపు నిచ్చింది.

పార్లమెంటు ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ కొన్ని సంఘటనల ఫలితంగా దురభిప్రాయాల ఫలితంగా, యేదేశాలతో కాంగో సంబంధాలు తెంచుకున్నదో, వాటిలో కొన్ని దేశాలతో దౌత్య వ్యవహారాల సంబంధాలు పునరుద్ధరించడానికి అవకాశాలను పరిశీలించవలసిందిగా ప్రభుత్వానికి తెలియచేసింది. కాంగో సంబంధాలు తెంచివేసు కొన్న దేశాలలో, సోవియట్ యూనియన్ కొన్ని తూర్పు యూరోపా దేశాలు, ఐక్య అరబ్ రిపబ్లిక్ వున్నాయి. కాంగో ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ 1960 లో కాంగో పై దేశాలతో సంబంధాలు తెంచివేసుకొన్నది.

జనరల్ మొబుటో, అధిపత్యాన వున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా, వున్న శత్రువులకు, కొన్ని విదేశాలు, సహాయం చేస్తున్న ఫలితంగా, ఈ చర్యలు అవసరమని యీ తీర్మానంలో తెలియచేయ బడింది.

పోర్చుగీస్ ప్రాంతమైన అంగోలా వద్ద కాంగో మాజీ ప్రధాని మోయిస్ షోంబే కిరాయి సైనికులువున్నారని, కాంగో ప్రభుత్వం ప్రకటించిన వెంటనే యిక్కడవున్న పోర్చుగల్ రాయబార కార్యాలయంపై రెండు రోజులక్రితం ప్రదర్శకులు దాడిచేశారు.

ఈ విషయంతో సహా పోర్చుగల్‌మీద, తన ఫిర్యాదులను చర్చించాలని కాంగో, ఐరాస, భద్రతాసంఘానికి తెలిపింది.

స్పెయిన్ భూభాగంనుండి, విచ్ఛిన్నకర చర్యలు చేయడానికి షోంబేకు యింకా అవకాశం కల్పిస్తే కాంగో, స్పెయిన్‌తో-దౌత్య సంబంధాలు తెంచుకుంటుందని కాంగో హెచ్చరించింది.

శ్రీకాకుళంలో రాష్ట్ర స్వతంత్రపార్టీ మహాసభ

హైదరాబాద్, సెప్టెంబరు 26

శ్రీకాకుళంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వతంత్రపార్టీ నాల్గవ వార్షిక మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న అక్టోబరు ఒకటవ తేదీ ఉదయం స్వతంత్రపార్టీ పతాకాన్ని మహాసభ ప్రాంగణంలో ఆవిష్కరిస్తారు. అదేరోజున విషయ నిర్ణాయక సమావేశం జరుగుతుంది.

మహాసభ అక్టోబరు 2 న ప్రారంభమవుతుంది. శ్రీ మసాని ప్రారంభోపన్యాసం చేస్తారు. కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు నివేదిక సమర్పిస్తారు. అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి రంగా, శ్రీ దండేకర్‌లు ప్రసంగిస్తారు.

ఉపగ్రహ ప్రయోగానికి జపాన్ విఫల యత్నం

టోకియో, సెప్టెంబరు 26

జపాన్ నేడు "లంబ్డా" రాకెట్ ప్రయోగం ద్వారా ఒక ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశ పెట్టడానికి విఫలయత్నం చేసింది.

ఈ రాకెట్ నాల్గవ దశలో కక్ష్యలో ప్రవేశించ లేకపోవడంతో ఈ యత్నం విఫలమైంది. అయినప్పటికీ ఇదొక సాంకేతిక విజయంగానే తాము భావిస్తున్నట్లు జపాన్ శాస్త్రజ్ఞులు అన్నారు. ఉపగ్రహ ప్రయోగానికి డిసెంబరులో తిరిగి తాము మరొక ప్రయత్నం చేస్తామని వారు తెలియజేశారు.

గుజరాత్ రాష్ట్రంలో సగటున రోజుకి 3 గురు వ్యక్తులు ఆత్మహత్య చేసు కుంటున్నారు.

అక్టోబరు 1

జీతాల నిరాకరణకు తంతి తపాలా ఉద్యోగుల నిర్ణయం

విజయవాడ, సెప్టెంబర్ 27

విజయవాడ పట్టణ తంతి తపాల ఉద్యోగుల సంఘాలసమన్వయ కమిటీ 26 వ తేదీన సమావేశమై, జాతీయ తంతి తపాల ఉద్యోగుల సమాఖ్య ఆదేశించిన ప్రకారం అక్టోబరు 1 న వేతనాలను నిరాకరించాలని తీర్మానించింది. జాతీయ సమాఖ్య కోరినట్లుగా కరువుభత్యాల విషయంలో సరి అయిన సూత్రాలను నిర్ధారించుటకు తగినవాతావరణమును కల్పించునట్లు గజేంద్రగాడ్కర్ అధ్యక్షతన ఏర్పడిన సంఘానికి అధికారమివ్వాలని కోరారు. నవంబరు మాసం మధ్య తలపెట్టిన "ఒక రోజు దేశవ్యాపిత సమ్మెకు" తంతి తపాలా ఉద్యోగులు ఇప్పటినుండి తయారుకావాలని సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది.

ఆంధ్ర ప్రదేశ్
పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు.

పనిపేరు:-చిత్తూరుజిల్లా. తిరుపతివద్ద శ్రీ వేంకటేశ్వర అగ్రికల్చరు కాలేజి ఫారము లాండ్సుకు నీటిని సప్లయి చేయుటకు రిజర్వాయరు నిర్మించుట.

సూపరింటెండింగ్ యింజనీరుగారి ఆఫీసులో 15-10-66 తేదీన పై పనికి 3. టు, ఫారములో సీల్డు టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రు. 20.40పై.

టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది 4-10-66

టెండరు ధరావతు రుసుము రు. 5,000/-

సి. హెచ్. జగన్మోహనరావు,
సూపరింటెండింగ్ యింజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు,గజ్జి,మొటిమలు, పుండ్లు,చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
స్టాకిస్టులు: మాంగిలాల్ హస్తిమల్, విజయవాడ


నిషా + ఖుషీ = రీటా
నేను పుట్టింది ఇండియాలో! నాదుస్తులు అమెరికావి! నా బంగారు జుట్టువిగ్గు...... ముత్యాలహారాలు జపాన్ నుంచి తెప్పించాను! నాపేరు రీటా_ ఆటా,పాటా,నా వృత్తి! - జిందగీమే ప్యార్ కర్‌నా సీఖ్‌లే! బ్రతక _ దల్చుకున్నవాళ్లు బావడం నేర్చుకోండి! మీ జీవితాలను ఎలా ఆనందమయం చేసుకోవాలో నేర్పుతాను!! రండి!! నన్ను......
ఫ్లాట్‌నెంబర్ పత్తర్ చిత్రంలో కలుసుకోండి!
శ్రీవెంకటరమణాపిక్చర్స్

మశూచి
రాకుండా మిమ్ములను మీ కుటుంబాన్ని
కాపాడుకోండి





అందుకు టీకాలు
వేయించుకోనండి
(ప్రతి మూడేండ్ల కొకసారి)
మళ్ళీ టీకాలు వేయించుకోనండి
మీకు సమీపంలోవున్న ఆరోగ్యశాఖాధికారిని కలుసుకోండి
జాతీయ మశూచి నిర్మూలనా కార్యక్రమం
భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ నియంత్రణ మంత్రిత్వ శాఖ
DA-66/362

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకుడు ఏటుకూరు బలరామమూర్తి.